జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 08 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 184 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:29 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## జపాన్‌లో రాజకీయ కలకలం..

**ప్రధాని పదవికి షిగెరు ఇషిబా రాజీనామా**

జపాన్ రాజకీయాల్లో పెద్ద ట్విస్ట్.. ప్రధాని పదవికి షిగేరు ఇషిబా రాజీనామా చేశారు. పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశ్యంతోనే ఇషిబా ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ఈ విషయం ఇప్పుడు

మిగతా1 2లో..

## ఫసల్ బీమా యోజన మరింతగా విస్తరణ

**పాడి, ఆక్వా రంగాలకూ వర్తింపు**

**కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షమ శాఖ నిర్ణయం**

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్ బీవై)ను కేంద్ర ప్రభుత్వం మరింతగా విస్తరించనుంది. ఇప్పటి వరకు ప్రకృతి

మిగతా 2లో..

# బీఆర్ఎస్‌లో చిచ్చుపెడుతున్నదెవరు?

## అంతర్గత సంక్షోభానికి కారణం ఎవరు?

- కవితను పావుగా వాడుకుంటున్నారా..!?
- కవితను నడిపిస్తుంది రేవంత్ రెడ్డి!!
- తీవ్రంగా ఆరోపిస్తున్న గులాబీ నేతలు




**బీఆర్ఎస్ నేతలు, పార్టీని వీడిన కవిత వర్గం మధ్య ఇప్పుడు మాటల యుద్ధం సాగుతోంది. ఈ రెండు వర్గాలు ఈ అంతర్గత సంక్షోభానికి కారణం ఆ ఒక్కరేనంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే ఆ ఒక్కరు ఎవరో తెలుసా? బీఆర్ఎస్ అంతర్గత సంక్షోభం వెనుక ఉన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆరోపణలు చేస్తున్నారు. కేసీఆర్ కుటుంబాన్ని, పార్టీని చీల్చడానికి హరీశ్ రావు-రేవంత్ రెడ్డి కలిసి కుట్రలు పన్నుతున్నారని కల్వకుంట్ల కవిత ఆరోపిస్తుంటే, రేవంత్ వ్యూహంలో భాగంగానే కవిత వ్యవహరిస్తోందని గులాబీ నేతలు ప్రత్యారోపణ చేస్తున్నారు. రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నా, ఇద్దరూ లక్ష్యం చేసుకుంది మాత్రం సీఎం రేవంత్ రెడ్డినే కావడం విశేషం.భారత రాష్ట్ర సమితిలో అంతర్గత సంక్షోభం రావడానికి సీఎం రేవంత్ రెడ్డినే కారణమని గులాబీ నేతలు ఆరోపిస్తున్నారు. కల్వకుంట్ల కవితను పావుగా వాడుకుని బీఆర్ఎస్‌లో చిచ్చుపెడుతున్నారని చెబుతున్నారు.**

ఆమె తన పదవికి రాజీనామా చేసి మీడియా సమావేశంలో మాట్లాడిన తర్వాత బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. రేవంత్ కనుసన్నల్లోనే నడుస్తూ కవిత పార్టీ ముఖ్య నేతలైన హరీశ్ రావు, సంతోష్‌లపై విమర్శలు చేశారని ఆ పార్టీ నేతలు నిరంజన్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి వంటి కీలక నేతలు ఆరోపిస్తున్నారు. పార్టీని అంతర్గతంగా బలహీనపరిచి, కాంగ్రెస్ బలపడేలా వ్యూహం పన్నారని, అందులో భాగమే కవిత చేస్తున్న ఆరోపణలని చెబుతున్నారు. ఇదంతా సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ పన్నాగంలో భాగమేనని గులాబీ నేతలు చెబుతున్నారు. కవిత తన రాజకీయ జీవితాన్ని పటిష్టం చేసుకోవడానికి రేవంత్ సాయం చేస్తున్నారని, ఇది ఓ రహస్య రాజకీయ ఆపరేషన్‌గా బీఆర్ఎస్ నేతలు తమ అంతర్గత సంభాషణల్లో చర్చిస్తున్నారు. అందులో భాగంగానే బీఆర్ఎస్‌లో కీలక నేత అయిన

మిగతా 2లో..



# సక్సెస్ చేద్దాం

## 15న జరిగే బీసీ డిక్లరేషన్ కు భారీ బహిరంగ సభ

- లక్ష మంది బీసీల సభను విజయవంతం చేయాలి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాం
- ఆ హామీ మేరకు 3 బిల్లులు తీసుకొచ్చాం
- అసెంబ్లీలో ఆమోదింపజేసి కేంద్రానికి పంపించాం
- రిజర్వేషన్లు అమలు జరుగకుండా బీజేపీ అడ్డుపుల్ల
- మతం, దేవుడి పేరుతోనే బీజేపీ రాజకీయాలు
- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ ప్రత్యేక ఫోకస్
- అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్
- లక్ష మందికి పైగా జనసమీకరణకు ప్రణాళిక
- స్థానిక సమరమే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు
- హాజరుకానున్న రాహుల్, ఖర్గే, సిద్ధరామయ్య



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 7. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆదివారం శుభం ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కింది స్థాయి కార్యకర్తలు కష్టపడితేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం, కార్యకర్తలు లేకుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది కాదు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు మేం ఎంతో మాకు అంత నిదానంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు బీసీలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో మిగతా 12లో..

## సీఎంతో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ

తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ అనర్హత నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆదివారం జరిగిన ఈ భేటీలో తదుపరి అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. ఈ నోటీసులపై వివరణ ఇచ్చేందుకు తొలుత ఎమ్మెల్యేలు వారం రోజుల గడువు కోరారు. ఆ గడువు ముగియడంతో మిగతా 12లో..




## ఆసియా కప్ విజేతగా భారత్

**దక్షిణ కొరియాను 4-1 తేడాతో ఓడించిన భారత్**

**ఆసియా హాకీ కప్ 2025 సొంతం**

ఆసియా కప్ 2025 విజేతగా భారత్ నిలిచింది. ఆసియా కప్ ఫైనల్‌లో దక్షిణ కొరియాను 4-1 తేడాతో ఓడించి భారత టైటిల్ కైవసం చేసుకుంది. బీహార్‌లోని రాజ్‌గిర్ వేదికగా సౌత్ కొరియాతో జరిగి పోరులో భారత్ విజయం సాధించింది. ఈ గెలుపుతో భారత హాకీ జట్టు వచ్చే ఏడాది జరగనున్న ప్రపంచ కప్ పోరుకు కూడా అర్హత

మిగతా 12లో..

# భవిషత్తు ప్రణాళిక

- తీరనున్న హైదరాబాద్ వాసుల తాగునీటి కష్టాలు
- ఒకేసారి పలు ప్రధాన ప్రాజెక్టులను శ్రీకారం
- నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- రూ.8,858 కోట్ల వ్యయంతో ప్రాజెక్టుల ఏర్పాటు
- గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ప్రణాళిక
- మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి తాగునీటి జలాలు
- 20 టీఎంసీల నీటిని తీసుకువచ్చే ప్రయత్నం

హైదరాబాద్‌కు తాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకేసారి పలు ప్రధాన ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. మొత్తం రూ. 8,858 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులు, నగరానికి మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాలకు కూడా తాగునీటి సరఫరా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉన్నాయి. మొత్తం రూ. 7,360 కోట్లతో చేపట్టిన గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌లో మల్లన్నసాగర్ మిగతా 2లో..



## రష్యాపై మరిన్ని ట్రంప్ ఆంక్షలు

**పలు దేశాలపై మరిన్ని టారిఫ్‌లు విధింపు!**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాపై రెండో దశ ఆంక్షలు విధించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వ్లాదిమిర్ పుతిన్‌పై అమెరికా మరింత ఒత్తిడిని పెంచనుంది. ఆదివారం ఎన్‌బిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ.. రష్యా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలితేనే పుతిన్‌ను రౌండ్ టేబుల్ చర్చలకు తీసుకురావచ్చని అన్నారు.

మిగతా 12లో..

## ట్రంప్‌పై పెరిగిన వ్యతిరేకత

**ఫెడరల్ బలగాల మోహరింపుపై నిరసనలు వీధుల్లోకి వచ్చిన వేలాది మంది**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా దేశ రాజధాని వాషింగ్టన్ డీసీ నిరసనలతో హోరెత్తింది. నగరంలో ఫెడరల్ బలగాలను మోహరించడాన్ని తీవ్రంగా

మిగతా 12లో..

# న్యాయం జరగాలంటే ప్రభుత్వం మారాలేమో

- నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకోను
- ప్రభుత్వానికి సైతం వ్యతిరేకంగా పోరాటం చేస్తా..
- మంత్రి పదవి ఇస్తానని అధిష్టానం మాటిచ్చింది
- ఆ పదవి ఇంకొంచెం ఆలసమ్యమైనా భరిస్తా..
- కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ప్రభుత్వ తీరుపై రాజగోపాల్ రెడ్డి అసహనం



తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ టాపిక్‌గా మారారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మంత్రి పదవుల్లో ఆయన పేరు లేకపోవడంపై కోమటి రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే

మిగతా 2లో..

# సంపాదకీయం

## రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి

జీఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జీఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జీఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్దంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జీఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు-, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జీఎసట్‌ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు- 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్‌లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్‌టీ- మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్‌టీ- రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జీఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జీఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి. ఇలా చేయడం ప్రజలను పీడించి పన్నులు వేయడం తప్ప మరోటి కాదని గుర్తించాలి.

# బీఆర్ఎస్‌లో చిచ్చుపెడుతున్నదెవరు?

మొదటిపేజీ తరువాయి..

హరీశ్ రావును టార్గెట్ చేస్తూ కవిత మాట్లాడటం వెనుక ఉన్న రహస్య ఎజెండా ఇదేనని విశ్లేషిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను కవిత వర్గం ఖండిస్తోంది. ఒకే ఫ్లైట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, హరీశ్ రావు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగానే హరీశ్ రావు రేవంత్ రెడ్డికి లొంగిపోయారని కల్వకుంట్ల కవిత నేరుగా ఆరోపణలు చేశారు. ఇది నిజమా కాదా తేల్చి చెప్పాలని అటు హరీశ్ రావును, ఇటు రేవంత్ రెడ్డిని కవిత ప్రశ్నించారు. పార్టీని చీల్చడంలో భాగంగానే తనపై కుట్రలు చేశారని కవిత చెప్పుకొచ్చారు. తన ప్రాబల్యం పెంచుకోవడానికే హరీశ్ రావు పార్టీలో ముఖ్యులైన వారిని టార్గెట్ చేస్తున్నారని, అందులో భాగంగానే కవితను పక్కకు తప్పించారని, రేపో మాపో కేటీఆర్, కేసీఆర్‌లకు కూడా ఈ కుట్రల సెగ తగులుతుందని కవిత వర్గం ఆరోపిస్తోంది. 2018లో హరీశ్ రావు కొద్దిమంది ఎమ్మెల్యే అభ్యర్థులకు పార్టీకి తెలియకుండా నిధులు సమకూర్చారని, ఇప్పుడు అదే రీతిలో వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. వై.ఎస్. హయాంలో కూడా పార్టీకి తెలియకుండా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిని కలిసి వచ్చారని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న రహస్య ఒప్పందం వల్లే పార్టీలో ఈ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి ద్వారా వచ్చిన సొమ్ముల పంపకాల్లో వచ్చిన తేడాల వల్లే ఈ పరిస్థితి వచ్చిందని



సంక్షోభం నెలకొందని కవిత వర్గం ఆరోపిస్తోంది.అయితే బీఆర్ఎస్ అంతర్గత సంక్షోభం వెనుక తన పేరు రావడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఇలాంటి వారి వెనుక తాను ఉన్నానని చౌకబారు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనకు అలాంటి అవసరం లేదని అన్న రేవంత్, వ్యాఖ్యానించారు. ఒకరిపై ఒకరు యాసిడ్ దాడులకు దిగుతున్నారని రేవంత్ ఎద్దేవా చేశారు. అయితే గత కొద్ది రోజులుగా బీఆర్ఎస్‌లో జరుగుతున్న అంతర్గత పరిణామాలకు బాధ్యులు మీరంటే మీరని అటు బీఆర్ఎస్ నేతలు, ఇటు కవిత వర్గం ఆరోపణలు చేసుకుంటున్నారు.

# న్యాయం జరగాలంటే ప్రభుత్వం మారాలేమో

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వానికి సైతం వ్యతిరేకంగా పోరాటం చేస్తానని అన్నారు. తనది కాంగ్రెస్ పార్టీ అయినప్పటికీ.. తామే అధికారంలో ఉన్నప్పటికీ.. నియోజకవర్గానికి, ప్రజలకు అన్యాయం జరుగుతుందంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. గతంలో తమ నియోజకవర్గానికి అన్యాయం జరిగితే ప్రభుత్వం మొత్తం అక్కడికి వచ్చేలా చేశానని ఆయన గుర్తుచేశారు. తనకు మంత్రి పదవి ఇస్తానని అధిష్టానం మాటిచ్చిందని.. ఆ పదవి ఇంకొంచెం ఆలస్యమైనా భరిస్తానని ఆయన అన్నారు. కానీ మునుగోడు ప్రజలకు ఎవైనా అన్యాయం జరిగితే మాత్రం తన పదవికి రాజీనామా చేయడానికైనా తాను సిద్ధంగా ఉన్నట్టు ఆయన చెప్పుకొచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురంలో ఆదివారం ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమావేశమై చర్చించారు. ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ డివిజన్ (ఉత్తర భాగం) రైతులు తొక్కని గడపలేదని.. ఢిల్లీ పెద్దలను కలిసినా న్యాయం జరగడం లేదని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. దివీస్ యాజమాన్యం కోసం కేసీఆర్ ప్రభుత్వంలో అలైన్‌మెంట్ మార్చారని.. ఇప్పుడు దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారాలంటే ఉత్తర భాగం మారాలని పేర్కొన్నారు. ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అసహనం వ్యక్తం చేశారు. నాకు అన్యాయం జరిగినా ఊరుకుంటా. ప్రజలకు నష్టం జరిగితే ఎంత దూరమైనా వెళ్తాను' అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే ట్రిబుల్ ఆర్ రద్దయినా సరే భూ నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వనని తెలిపారు. ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తే సమస్య పరిష్కారం అవుతుందని సొంత ప్రభుత్వంపై రాజగోపాల్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. 'ప్రజలే నా బలం.. బలగం. వారి కోసం ఎలాంటి పోరాటానికైనా.. అవసరమైతే ఎంత త్యాగం చేయడానికైనా సిద్ధం' అని ప్రకటించారు. దీనికి ప్రజలు కూడా సిద్ధం కావాలని తెలిపారు.

# భవిషత్తు ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి..

రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తీసుకొచ్చే ఏర్పాట్లు చేశారు. ఇందులో 2.5 టీఎంసీల నీటిని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ల ద్వారా మూసీ నదికి వదిలి పునరుద్ధరిస్తారు. మిగిలిన 17.5 టీఎంసీలు హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం వినియోగిస్తారు. ఈ మార్గంలో ఉన్న ఏడు మధ్యంతర చెరువులు కూడా నిండేలా చర్యలు తీసుకుంటున్నారు. హైబ్రిడ్ అన్యుటీ మోడల్‌లో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతే కాకుండా.. రూ.1,200 కోట్ల వ్యయంతో ఓఆర్ఆర్ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ (ఫేజ్-2)ను సీఎం ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్ట్ జీహెచ్ఎంసీ పరిధి, సమీప మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, అలాగే ఓఆర్ఆర్ పరిధిలోని పలు గ్రామ పంచాయతీలకు నీటి సరఫరా అందించనుంది. మొత్తం 71 రిజర్వాయర్లు నిర్మించగా.. అందులో 15 రిజర్వాయర్లను ఈసారి ప్రారంభిస్తున్నారు.సరూర్‌నగర్, మహేశ్వరం, శంషాబాద్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, ఘట్‌కేసర్, కీసర, రాజేంద్రనగర్, శామీర్పేట్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఆర్‌సీ పురం, పటాన్‌చెరు, బోలారం ప్రాంతాల్లో 14 మండలాలకు చెందిన 25 లక్షల మందికి ఈ పథకం ద్వారా తాగునీరు అందుతుంది.అదనంగా.. కోకాపేట్ లేఅవుట్, నియోపోలిస్, ఎస్‌ఈజడ్ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా.. మలినజల శుద్ధి కోసం రూ.298 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్ట్‌కు సీఎం పునాది వేయనున్నారు. ఈ ప్రాజెక్టును రెండు సంవత్సరాల్లో పూర్తి చేయనున్నారు. దీని ద్వారా సుమారు 13 లక్షల జనాభాకు ప్రయోజనం కలుగుతుంది.నగరం వేగంగా విస్తరిస్తున్న తరుణంలో.. భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్టులను రూపొందించారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించడమే కాకుండా.. చెరువులను పునరుద్ధరించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడేలా చర్యలు తీసుకుంటున్నారు. మొత్తం మూడు ప్రాజెక్టులకు కలిపి రూ.8,858 కోట్ల వ్యయం కానుంది. ఇక గ్రామీణ ప్రాంతంతో ఎక్కడా తాగునీటి కష్టాలు లేవని.. ఒక వేళ ఏదైనా ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేయవచ్చని అధికారులు తెలిపారు. 18005994007 టోల్ ఫ్రీ నంబర్‌ను ఫిర్యాదుల స్వీకరణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించింది.

## సీఎంతో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ

మొదటిపేజీ తరువాయి..

తదుపరి కార్యాచరణను నిర్ణయించుకునేందుకు వారంతా ముఖ్యమంత్రిని కలిశారు. అయితే, ఈ సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మినహా మిగిలిన తొమ్మిది మంది హాజరయ్యారు. ఇటీవల పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఈ పరిణామాలకు మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. ఈ నేపథ్యంలో స్పీకర్ నోటీసులను న్యాయపరంగా ఎలా ఎదుర్కోవాలి, ఎలాంటి వివరణ ఇవ్వాలనే అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు ఉన్న మార్గాలపై వారు లోతుగా మంతనాలు జరిపారు. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఫిరాయింపుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. తమ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ఈ భేటీ స్పష్టం చేస్తోంది. తదుపరి ఏం జరగనుందనే విషయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



# త్వరలోనే జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రప్ తర్వలో భేటీ కానున్నారు. డొనాల్డ్ ట్రంప్ దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ఈ భేటీ జరగనున్నట్లుగా తెలుస్తోంది. ఈ సమావేశంలోనే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో కూడా సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లుగా కథనాలు వెలువడుతున్నాయి. అయితే, దక్షిణ కొరియా పర్యటనపై ఇంకా పూర్తి నిర్ణయం తీసుకోలేదని వైట్‌హౌస్ అధికారి తెలిపారు. ఈ ఏడాది అక్టోబర్ చివరిలో దక్షిణ కొరియాలో ఆసియా- పసిఫిక్ ఆర్థిక సహకార (ఏపీఈసీ) వాణిజ్య మంత్రుల సమావేశం జరగనుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు ఆయన పరిపాలనాధికారులు ఈ సమ్మిట్‌కు హాజరవుతున్నట్లు సమాచారం. ఈ సమావేశంలోనే జిన్‌పింగ్ కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే ట్రంప్- జిన్‌పింగ్‌ల మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. కాగా, ఇటీవల ట్రంప్, జిన్‌పింగ్ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సమయంలోనే అమెరికా అధ్యక్షుడు, ఆయన సతీమణి మెలానియాలను చైనాలో పర్యటించాలని జిన్‌పింగ్ కోరినట్లుగా తెలుస్తోంది. దీనికి ట్రంప్ కూడా అంగీకరించినట్లు సమాచారం. అయితే, ఈ



భేటీకి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన ఇంతవరకు రాలేదు.ఇక ఈ సమావేశంలో ఉత్తకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో కూడా ట్రంప్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. అయితే ఈ ఏపీఈసీ సమ్మిట్‌కు కిమ్ హాజరవుతారా అనేది ఇంకా స్పష్టత లేదు. గతవారంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్, డొనాల్డ్ ట్రంప్‌ను కలిసి ఈ సమ్మిట్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిమ్‌ను కలిసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని లీతో ట్రంప్ పేర్కొన్నట్లు కథనాలు వచ్చాయి. కిమ్‌ని కలిసేందుకు ఎదురుచూస్తున్నని చెప్పారు. అంతేకాకుండా సంబంధాలు మెరుగుపరుచుకుంటామని ట్రంప్ స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో భారత ప్రధాని మోదీ, జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ అయ్యారు. ఆ తర్వాత పుతిన్, జిన్‌పింగ్‌తో కిమ్ జోంగ్ ఉన్ కూడా భేటీ అయ్యారు. వీరి భేటీపై ట్రంప్ తన అక్కసు కూడా వెళ్లగక్కారు. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. పరేడ్ జరుగుతున్న సమయంలో కూడా జిన్‌పింగ్, పుతిన్, కిమ్ కలిసి అమెరికాపై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

## జపాన్‌లో రాజకీయ కలకలం..

మొదటిపేజీ తరువాయి..

రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది..అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీలో తలెత్తిన అంతర్గత విభేదాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారని జపాన్ టీవీ ఛానెల్ ఎన్‌హెచ్‌కే తెలిపింది. జులైలో జరిగిన పార్లమెంట్ ఎగువ సభ ఎన్నికల్లో అధికార పార్టీ మరియు దాని భాగస్వామి కొమైటో మెజారిటీ కోల్పోయాయి. 248 సీట్లలో 50 సీట్లు సాధించాల్సి ఉండగా, కేవలం 47 సీట్లు మాత్రమే వచ్చాయి. గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన దిగువ సభ ఎన్నికల్లోనూ పార్టీ ఓడిపోయింది. 1955లో స్థాపితమైన ఈ పార్టీ మొదటిసారిగా రెండు సభల్లోనూ మెజారిటీ కోల్పోయింది. మొదట ఇషిబా పదవిలో కొనసాగుతానని చెప్పినప్పటికీ, పార్టీలో ఒత్తిడి పెరగడంతో రాజీనామా చేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో మాజీ ప్రధానమంత్రి ఫుమియో కిషిద స్థానంలో ఇషిబా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికై.. 2024 అక్టోబర్ 1న ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ ఎన్నికల్లో 9 మంది పోటీ పడ్డారు, అందులో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. లక్షల మంది పార్టీ సభ్యులు ఓటు వేయడంతో ఇషిబా విజయం సాధించారు. %జ%మాజీ ప్రధానమంత్రి కిషిద పార్టీ కార్యక్రమాల టికెట్ల విక్రయం ద్వారా నిధులు సేకరించి కుంభకోణంలో చిక్కుకున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంలో 80 మందికి పైగా పార్టీ సభ్యులు భాగస్వాములని విమర్శలు వచ్చాయి. దీంతో కిషిద ప్రజాదరణ తగ్గిపోయింది. కేబినెట్‌లోని పలువురు మంత్రులను, పార్టీ కార్యనిర్వాహక సభ్యులను తొలగించి, నిధుల నియంత్రణ కోసం కొత్త చట్టం తెచ్చినప్పటికీ, స్థానిక మరియు పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయింది.

## ఫసల్ బీమా యోజన మరింతగా విస్తరణ

మొదటిపేజీ తరువాయి..

వైపరీత్యాలు, తెగుళ్ల సమయంలో రైతులకు భరోసా కల్పించడానికి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. కాగా దీనిని పాడి, ఆక్వా రంగాలకూ వర్తింపజేయాలనీ, కోతల తర్వాత కూడా బీమాను కొనసాగించాలని కేంద్రం నిర్ణయించింది. అదే సమయంలో ప్రత్యేక నియంత్రణ సంస్థను ఏర్పాటు చేసి ఈ పథకం అమలు, పర్యవేక్షణ, క్లెయిమ్‌ల చెల్లింపుల్లో కృత్రిమ మేధను ఉపయోగించనున్నారు.ప్రతి సంవత్సరం 4 కోట్ల మంది రైతుల నమోదుతో పీఎంఎఫ్‌బీవై ప్రపంచంలోనే అతి పెద్ద పంటల బీమా పథకంగా గుర్తింపు పొందింది. ప్రీమియం పరంగా చూసుకుంటే ప్రపంచంలోనే ఇది మూడో అతి పెద్దది. ఈ పథకం ప్రారంభంలో తృణ, పప్పుధాన్యాలు, నూనెగింజలు, వార్షిక వాణిజ్య పంటలకే వర్తించేది. అయితే దీనిని పునర్ వ్యవస్థీకరించి వాతావరణ ఆధారిత పంటల బీమా పథకంగా మార్చాక ఉద్యాన (పండ్లు, కూరగాయలు) పంటలనూ చేర్చారు. వర్షపాతం, ఉష్ణోగ్రత, తేమ, మంచు, వడగళ్లు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పంటలకు నష్టం వాటిల్లితే ఈ పథకం రక్షణ కల్పిస్తోంది. మొదట్లో పంట రుణాలున్న వారికే ఇది వర్తించేది. కాగా తర్వాత రుణాలు లేని వారిని దీనిలో జత చేశారు. స్థానిక పంటల నష్ట ప్రమాద అంచనాలకు అనుగుణంగా పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం స్వేచ్ఛనిచ్చింది.దిగుబడుల కచ్చిత అంచనాలు, క్లెయిమ్‌ల సత్వర చెల్లింపులకు టెక్నాలజీని అనుసంధానం చేయాలని కేంద్రం నిర్ణయించింది. పంటల రియల్ టైం ఫొటోలు, సమాచార సేకరణ, సాంకేతికత ద్వారా దిగుబడి అంచనా వ్యవస్థ, వాతావరణ సమాచార నెట్‌వర్క్, డేటా సిస్టమ్స్ విధానాలను చేపట్టనుంది. మొత్తం సాగు చేసిన పంట విస్తీర్ణంలో 70% పంట కోత ప్రయోగాల (సీసీఈ) విధానాన్ని, మిగిలిన 30% సాంకేతికతను ఉపయోగిస్తుంది. పంటల మొత్తం విస్తీర్ణం నమోదు, పంట నష్టం అంచనా, క్లెయిమ్‌ల పరిష్కారానికి కృత్రిమ మేధను వాడుతుంది. బీమా చేసిన ప్రతి రైతు గుర్తింపు కార్డును ఇచ్చి, వారి భూమికి జీయో ట్యాగింగ్ చేస్తుంది. పీఎంఎఫ్బీవై వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడంతో సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తుంది. కోతల అనంతరం చాలా మంది రైతులు దిగుబడులను పొలాలు, ఇళ్ల వద్ద నిల్వ చేస్తున్నారు. అకాల వర్షాలతో అవి తడిసిపోతున్నాయి. మార్కెట్ యార్డులకు తీసుకెళ్లినవీ కొట్టుకుపోతున్నాయి. మార్కెట్లలో హెచ్చుతగ్గులతో కొన్నిసార్లు సరకులకు సరైన ధరలు పలకడంలేదు. ఈ సమస్యలను పరిగణలోనికి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం కోతల అనంతరం రైతు మొత్తం పంటను అమ్ముకునే వరకు పథకం వర్తింపజేయాలని నిర్ణయించింది.భారీ వర్షాలు, పిడుగుపాట్లు, వరదలతో రైతలులు పశు సంపదను కోల్పోతున్నారు. మరోవైపు అనుబంధ రంగమైన ఆక్వాకు సైతం నష్టం వాటిల్లుతోంది. ఈ నేపథ్యంలో పశుపోషకులు, మత్స్యకారుల నుంచి వచ్చిన వినతుల మేరకు వ్యవసాయ అనుబంధ రంగాల కేటగిరీలో ఆక్వాకు , పశువులకు ఈ పథకం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## అంగన్వాడీ టీచర్స్‌కి 18వెల వేతనం ఇవ్వాలి

**– జిల్లా అంగన్వాడి అసోసియేషన్ డిమాండ్**

**ఖానాపూర్ సెప్టెంబర్ 7(ప్రజాజ్యోతి) :** తెలంగాణ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చేసిన విధంగా అంగన్వాడీలకు నెలకు 18 వేల వేతనం వెంటనే చెల్లించాలని నిర్మల్ జిల్లా అంగన్వాడి అసోసియేషన్ నాయకులు ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ.పి.ఫ్ ఇస్తూ ఉద్యోగ భద్రత ఇస్తామని మేనిఫెస్టో (17) శిశు – మహిళా సంక్షేమము లో ఉందని జిల్లా నాయకులు గుడిసె సంపూర్ణ గుర్తు చేసారు. వీరితో పాటు నాయకులు వంగ వరలక్ష్మి, సుకన్య అన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లలోకి తీసుకెళ్ళాడం ప్రభుత్వ 6 సంక్షేమలతో పాటు అదనపు భాద్యత లతో ప్రభుత్వం కు సహకరించే ఉద్యోగి అంగన్వాడీ లేనని సంపూర్ణ అన్నారు ఈ.పి.ఫ్. ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ఇందిరమ్మ ఇళ్ళు స్థలం ఉన్న అంగన్వాడి లకు ఇళ్ళు కేటాయించాలని ప్రకటనల్లో తెలిపారు.

## తాత ముత్తాతల సిద్ధాంతం అనుసరించాలి

**ఖానాపూర్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్**




**ఖానాపూర్ సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ హిందూ ఉత్సవా కమిటీ అధ్యక్షులు మంత్రరాజం సురేష్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారంరాత్రి నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రత్యేక వేదికలో ఏర్పాటు చేసిన సంకృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి నృత్యలతో, ఆట, పాటలతో చిన్నారులు డాన్సులు చేస్తూ వచ్చిన భక్తులను ప్రజలను అలరించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, 1893లో స్వాతంత్ర్య సమరయోధుడు బాల గంగాధర్ టిలక్ వినాయక చవితి ఉత్సవాలను ప్రజల్లో జాతీయ, ఐక్యత నింపేందుకు ప్రారంభించారని గుర్తుచేశారు. ఆ ఆచారాన్ని మన తాతముత్తాతలు కొనసాగించారని, నేటికీ అదే సంప్రదాయాన్ని మనం గౌరవంగా పాటిస్తున్నామని తెలిపారు. ఈ ఉత్సవాలు కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి వర్గాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆధ్యాత్మిక సాంస్కృతిక శక్తి. చిన్నపిల్లలు, మహిళలు అందరూ పవిత్రతతో నిమజ్జనంలో పాల్గొనడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వం లేదా ఏ వ్యక్తిగతం కాదు, అందరి పండుగ. వినాయకుని ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులు పొందాలని నిర్వాహకులు, ప్రజలు, అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలని మనస్ఫూర్తిగా కారుకున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజురా సత్యం ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు నిమ్మల రమేష్ దొనకెన్ని దయాకర్ కడార్ల గంగ నరసయ్య తిలక్ రావు కావాలి సంతోష్ సినియర్ జర్నలిస్ట్ రాచమల్ల రాజశేఖర్ మధిర సత్యనారాయణ హిందూ ఉత్సవ సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతామణి శ్రీనివాస కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ముగిసిన గణపతి నిమజ్జోత్సవాలు

**– శ్రీరామ్ నగర్‌లో ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**– యువతతో ఉత్సాహంగా నృత్యం చేసిన ఎమ్మెల్యే**



**ఖానాపూర్ సెప్టెంబర్ 7(ప్రజాజ్యోతి) :** ఖానా పూర్ పట్టణంలో శనివా రం సాయంత్రం ప్రారంభమైన విగ్నేశ్వర శోభాయాత్ర అట్టహాసంగా సాగింది అర్ధరాత్రి వరకు పట్టణంలోని గణపతులన్నీ గోదావరిలో నిమజ్జనమై శాంతియుతంగా జరిగాయి మొట్టమొదట నెంబర్ వన్ గణేష్ మండపం శ్రీరామ్ నగర్ లో స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం యువతతో కలిసి కాసేపు నృత్యం చేసి అలరించారు సంప్రదాయ సిద్ధంగా ఎలాంటి డీజేల అలజడ లేకుండా భక్త శ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు ప్రతి ఏటా పది నుండి అర్ధరాత్రి వరకు అంగడి బజార్ మీదుగా తెలంగాణ చౌక్ చేరని నెంబర్ వన్ శ్రీరామ్ నగర్ గణేష్డు ఈ సంవత్సరం ఏడున్నర వరకే అంగడి బజార్ ముఖ్య మసీదు దాటు వేయడం చరిత్రతో పాటు సాంప్రదాయంగా శాంతియుతంగా జరిగేందుకు ఉతం పలికింది ఈసారి రాంనగర్ నెంబర్వన్ గణేష్ నెంబర్ వన్ గా పేరుగాంచారు శ్రీరామ్ నగర్ తో పాటు సాయి నగర్ అంబేద్కర్ నగర్ శివాజీ నగర్ శాంతినగర్ సుభాష్ నగర్ గాంధీనగర్ విద్యానగర్ పద్మావతి నగర్ ఇంద్రనగర్ ముఖ్య గణేష్ లంతా వివిధ రకాల మండపాలను ఏర్పాటు చేసుకొని ఆయా మండలాల నిర్వాహకులు అత్యంత ఉత్సాహంతో భక్తషద్ధలతో డీజేలు బాజాలతో శోభాయాత్రను ముఖ్య గల్లీల కూడళ్లలో సామూహిక డాన్సు చేసి కొనసాగింపజేశారు ఈ సందర్భంగా శాంతియుత పరిరక్షణలో ఖానాపూర్ సిఐ సిహెచ్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కార్యదర్శి శ్యామ్ మోహన్ రావు తో పాటు కార్యవర్గం హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు రాచమల్ల రాజశేఖర్ జోగు రాజేశ్వర్ గ్రామ పెద్దలు సతీష్ రావు బిసి రాజన్న బక్క శెట్టి లక్ష్మణ్ ఆకుల శ్రీనివాస్ జన్నరపు శంకర్ పర్మి సురేష్ పరంకుశం శ్రీనివాస్ కారింగుల రాములు సుమన్ సందీప్ ప్రవీణ్ చల్ల చంద్రవాస్ అడ కట్ల రాజన్న ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం కావలి సంతోష్ మదిరె సత్యనారాయణ రాజేందర్ శ్రీపాద శేషాద్రి గౌరికర్ రాజు,రాజ గంగన్న నిమ్మల శ్రీనివాస్ తో పాటు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పడాల లక్ష్మీనారాయణ తదితరులు శోభ యాత్రలో పాల్గొన్నారు నిమజ్జనం చివరి రోజు కావడంతో అన్ని మండపాల్లో నిర్వాహకులు గణపతి బోప్పా మోరియా మళ్లీ ఏడు జల్దీ రా అంటూ నినాదాలు చేసారు ఇదే సాంప్రదాయ పద్ధతి సమయపాలన ప్రతి ఏడు నిర్వహించాలని పట్టణ మండల గణేష్ భక్తమడలి కోరుతుంది నిమజ్జనంలో భాగంగా గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో గజ ఈతగాలతో పాటు మున్సిపల్ సిబ్బందిని ఫైర్ పోలీస్ సిబ్బందిని మోహరించారు.





# మరోసారి గిరిజనుల మధ్య పోరు

**– ఒకవైపు లంబాడీలు.. మరోవైపు ఆదివాసి గిరిజనులు – ఆందోళనకు సిద్ధమవుతున్న ఇరువర్గాలు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 7, (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మరోసారి గిరిజనులు ఆందోళ నకు సిద్ధమవుతున్నారు. ఒక వైపు ఆదివాసి గిరిజనులు, మ రోవైపు లంబాడీలు తమ పో రాటాన్ని ఉధృతం చేసేందుకు కార్యచరణను రూపొందించుకుంటున్నారు. గతంలో ఆదివా సి గిరిజనులు వలస లంబాడీ లను, 1976లో ఎస్టీ జాబితా లో కలిపిన లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని పెద్ద ఎత్తున ఉమ్మడి ఆంధ్రప్రదే శ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం లేవనెత్తారు. ఈ ఉద్యమానికి ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) నాయక త్వం వహించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా ఆ ఉద్యమం కొనసాగిం ది. ఢిల్లీ స్థాయిలో ఆదివాసి గి రిజనులు ఈ ఉద్యమాన్ని తీ వ్రతరం చేశారు. లంబాడీలు సై తం ఢిల్లీ స్థాయిలో ఉద్యమా న్ని చేపట్టారు. ఇరువర్గాలు ఢి ల్లీలోని రామ్ లీలా మైదానం లో వేర్వేరుగా పెద్ద ఎత్తున సభ లు సమావేశాలు నిర్వహించాయి. రాజకీయ ఒత్తిళ్ల తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నినాదా న్ని అంతగా పట్టించుకోలేదు. ఆదివాసి గిరిజనులు లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేయడం, లంబాడీలు తాము ఎస్టీలమేనని ఎస్టీ జాబితాలో యధావిధిగా కొనసాగించాలని వేర్వేరుగా ఉద్యమాలు లేవనె త్తారు. అయితే రాజకీయ నా యకులు, వివిధ పార్టీలు ఈ ఉద్యమాలను అంతగా పట్టించుకోలేకపోయాయి. ఈ నినాదం పార్టీలకు ముందు ను య్యి, వెనుక గొయ్యిలా మార డంతో ఎవరికి కూడా మద్దతు ఇవ్వకుండా స్థబ్దంగా ఉన్నారు. ఓటు బ్యాంకు రాజకీయంగా ఇరు వర్గాలను వాడుకున్నాయి. అయితే ఆదివాసి గిరిజ నులు చాకచక్యంగా వ్యవహ రించి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తెల్లం వెంక ట్రావు మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ సోయం బాపూరావుసు ప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇటీ వలే ఈ పిటిషన్ విచారణకు రాగా సుప్రీంకోర్టు నేరుగా తెలంగాణ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకి నోటీసులు జారీ చేసింది. లంబాడీలు ఎస్టీలు కా దని వారిని జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టు ఇచ్చి న నోటీసుకు సమాధానం ఇ వ్వాలని ఆదివాసి గిరిజనులు ఒకవైపు డిమాండ్ చేస్తూ ప్రభు త్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పెద్ద ఎత్తున సిద్ధమవుతున్నారు. లంబాడీలు సైతం అదే మార్గంగా ఆందోళన చేపట్టేందుకు కా ర్యచరణను రూపొందించుకుం టున్నారు. తాము గిరిజనుల మేనని, తమను లంబాడీలు ఆర్థికంగా, సామాజికంగా సం స్కృతి పరంగా గిరిజన జాతికి చెందిన వారేనని తమను ఎస్టీ జాబితాలో యధావిధిగా కొన సాగించాలని, తాము గిరిజన జాతికి చెందిన వారమే అని తమ జాతిపై అప్పటి ప్రభు త్వం అధ్యాయనం చేసి ఎస్టీ జాబితాలో చేర్చిందని, సుప్రీం కోర్టుకు సమాధానం చెప్పాలని లంబాడీలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధ మవుతున్నా రు.



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం కలిసి కొందరు లంబాడా, బంజారా సేవా సంఘాల నా యకులు విన్నవిస్తూ ప్రీంకోర్టు కు నివేదిక పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని, అంతేకాకుండా మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి తెలంగాణ రాష్ట్రం లో తిష్ట వేసి ఎస్టీ ధ్రువపత్రాలను పొంది ఎస్టీ లుగా చెలామణి అవుతున్నారని, దీనివల్ల 9 కులాల ఆదివాసి గిరిజనులకు దక్కాల్సిన, అభివృద్ధి సం క్షేమ ఫలాలు ఏమాత్రం దక్క కుండా పోయాయని, వాట న్నింటినీ లంబాడీలు ఆక్రమిం చుకొని ఎస్టీలుగా చలామణి అవుతూ గిరిజనులకు దక్కా ల్సిన ఫలాలు అన్ని వారే పొందారని, వారి వల్ల అసలైన గిరి జనులు రాష్ట్రంలో ఏమాత్రం అభివృద్ధి చెందడం లేదని, తక్ష ణమే వారిని ఎస్టీ జాబితా నుం చి తొలగించాల్సిందేనని పట్టు బడుతూ ఆదివాసి గిరిజనులు మరో సారి పెద్ద ఎత్తున ఆందో ళనకు సిద్ధమవుతున్నారు. ఇ టీవల ఉట్నూరు మండలంలో ని మత్తడి గూడలో ప్రత్యేక స మావేశం ఏర్పాటు చేశారు. దశలవారీగా ప్రభుత్వంపై ఒత్తి డి పెంచేందుకు సుప్రీంకోర్టు ఇ చ్చిన నోటీసుకు అనుకూలంగా లంబాడీలు ఎస్టీలు కాదని వా రిని జాబితా నుంచి తొలగిం చాల్సిందేనని మరింత ఒత్తిడి పెంచేందుకు కార్యచరణను రూపొందించారు. దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేప ట్టేందుకు నిర్ణయించారు.దీంతో మరోసారి తెలంగాణ రాష్ట్రం ర ణరంగంగా మారనుంది. అం దులో భాగంగా ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాలో ఆదివాసి గిరి జనులు, లంబాడీలు అధిక శా తం మంది ఉన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా, ఈ జిల్లా నుంచే రాష్ట్ర వ్యాప్తం గా పెద్ద ఎత్తున ఈ ఉద్యమం లేవనెత్తేందుకు ఇరువర్గాలు సిద్ధమవుతున్నాయి. ఒకవైపు లంబాడీలు, మరోవైపు ఆదివాసి గిరిజనులు వేరువేరుగా ప్రత్యేక సమావేశాలు, సదస్సులు ఏర్పాటు చేసుకొని ఆందోళన కార్యక్రమాలను రచిస్తున్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటా యించడం అభినందనీయం**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 7, (ప్రజా జ్యోతి) :** ప్రజా ప్రభుత్వం గిరిజనుల ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం అభి నందనీయమని టిపిసిసి ఉపా ధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్ల మెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ క్క అన్నారు. ఆదిలాబాద్ పా ర్లమెంట్ నియోజకవర్గంలో స మస్యల పరిష్కారం కోసం, అ భివృద్ధి నిధులు కేటాయించాల ని కోరుతూ టీపీసీసీ ఉపాధ్య క్షురాలు, పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు వినతి పత్రం సమ ర్పించారు. ఆదివారం జగిత్యా ల జిల్లా ధర్మపురిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మ ర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సన్మానించారు.ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న సిఆర్ టి ఉపా ధ్యాయుల వేతనాలు ఇవ్వాల ని కోరగా సోమవారం నుండి వాళ్లకు వేతనాలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. భా రీ వర్షాలతో నష్టపోయిన రహ దారులకు నిధుల మంజూరు, జైనూర్ ప్రభుత్వ ఆస్పత్రిని 40 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దా లని మంత్రికి సుగుణక్క



విన్న వించారు.మారుమూల గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆదివాసి గిరిజనులకు మౌలిక వసతులు కల్పించాలని సుగు ణక్క కోరారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ తె లంగాణ రాష్ట్ర చరిత్రలో ఎన్న డూ లేనివిధంగా జీవో నెంబర్ 240 ద్వారా గిరిజనుల శ్రేయ స్సు కొరకై రూ. 465.55 కోట్ల నిధులను గిరిజనులు ఎక్కువ గా వుండే రాష్ట్రంలోని 11 జి ల్లాల్లో అభివృద్ధి పనుల కోసం కేటాయించడం జరిగిందని పే ర్కొన్నారు. ఆదిలాబాద్ పార్ల మెంట్ పరిధిలో రూ. 73 కోట్ల నిధులను అభివృద్ధి కొరకు కే టాయించడం సంతోషంగా ఉం దని, ఆదిలాబాద్ ప్రజలు ఏనా డూ కాంగ్రెస్ పార్టీని, సీఎం రే వంత్ రెడ్డిని మరువలేరని సు గుణక్క తెలిపారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటా యించిన సీఎం రేవంత్ రెడ్డి, గిరిజన శాఖ మంత్రి అడ్లురీ లక్ష్మణ్ కుమార్ తో పాటు మం త్రులందరికీ ఆదిలాబాద్ పార్ల మెంట్ ప్రజల తరపున సుగుణ క్క కృతజ్ఞతలు తెలిపారు.

# హనుమాన్ చాలీసా నిర్వాకుడికి ఘనంగా సన్మానం

**– హనుమాన్ చాలీసా పారాయణం 90 వారాలుగా**

**– విజయవంతం చేయుటలో మధుసూదన్ కీలక భూమిక**

**– ఆధ్యాత్మికం వైపు అందర్నీ నడిపిస్తూ**

**బోథ్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి) :** సోనాల మండల కేంద్రంలోని రామాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం విజయవంతంగా 90 వారాలు పూర్తి చేసుకున్నట్లు హిందూ ధర్మ జాగరణ మండలి సభ్యులు ఆదివారంపేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పారాయణం 90 వారాలకు చేరుకుంది. గత 90 వారాలుగా హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహణకు అందరికీ సమాచారం ఇస్తూ, తీవ్రమైన చలి ఉన్ననూ.. ,వర్షాకాలంలో భారీ వర్షాల సమయంలోనూ అందరికీ జ్ఞానమార్గం చూపేలా, ఖచ్చితమైన సమయాన్ని పాటించేలా భక్తులందరికి హనుమాన్ చాలీసా పారాయణం భాగ్యాన్ని కలగజేస్తున్న రాడాపు మధుసూదన్ పాత్ర మరువలేనిదని తెలిపారు. అనంతరం మండలి సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ప్రతి



శనివారం సాయంత్రం స్థానిక సోనాల రామాలయంలో గొల్లపెల్లి రమేష్ హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం హనుమాన్ చాలీసా లోని రెండు శ్లోకాలకు సాధారణ ప్రజలకు సైతం అర్థమయ్యేలా తాత్పర్యాన్ని వివరింపజేస్తున్నారు. అదేవిధంగా భగవద్గీతలోని రెండు శ్లోకాలను ప్రతి శనివారం పాడి వినిపిస్తూ భక్తులందరికీ భగవద్గీతలోని తాత్పర్యాన్ని తెలియజేసి సన్మార్గంలో నడిచేలా తోడ్పడుతున్నారు.

## టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్ష పదవికి ఏడాది

**– ఆదిలాబాద్‌లో ఘనంగా సంబురాలు**

**– కేక్ కట్ చేసిన రాష్ట్ర మంత్రి సీతక్క, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 7, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమి టీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా మ హేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజాభ వన్‌లో శనివారం రాత్రి ఘనం గా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క, టీపీసీసీ ఉపాధ్యక్షురా లు ఆత్రం సుగుణక్క, ఆదిలా బాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి త దితరులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సంబరాల్లో భాగ మయ్యా రు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భం గా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ నే తృత్వంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ముందుకు సాగుతోందని, పార్టీలో కార్యకర్త నుంచి టీపీసీసీ చీఫ్‌గా ఇదిగారని అన్నా రు. పార్టీ కోసం పని చేస్తూ, పా ర్టీని నమ్ముకున్న వారికి పదవు లు వస్తాయని తెలిపారు. కాం గ్రెస్ ప్రజాపాలనలో ప్రజా సమ స్యల పరిష్కారం త్వరగా అవు తున్నాయని పేర్కొన్నారు. పా ర్టీ శ్రేణులు ఐకమత్యంతో కృషి చేస్తే రానున్న రోజుల్లో కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుం దని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ల క్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి, కాంగ్రెస్ పా ర్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సు నీల్ జాదవ్, ఆదిలాబాద్ పట్ట ణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్, పలువురు నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## కాణిపాకంలో అదిలాబాద్ స్వాముల వినాయక మాల విరమణ





**అదిలాబాద్ టౌన్ సెప్టెంబర్ 7(ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ పట్టణంలో తాలూకా మున్నూ రు కాపు సంఘం గణేష్ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా గణేష్ నవరాత్రులను పురస్కరించు కొని మున్నూరు కాపు సోదరులు ఆదిలాబాద్ లో మొట్టమొదటి సారిగా గణేష్ దీక్ష మాల వేసుకొని 11 రోజులపాటు నియమ నిష్ఠలతో ఉండి ఆదివారం కాణిపాకం గణపతి ఆలయంలో గణ నాథుని పూజించి, మాల విరమణ చేయడం జరిగింది. ఈ మహా గణపతి దీక్ష ధరించి మాల విరమణ చేసిన వారిలో మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాసం రాజు, గణేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆరే రవీం దర్, ప్రధాన కార్యదర్శి నానందుల రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శి జోగు రమేష్, గణేష్ ఉత్సవ సభ్యులు జోగు సంతోష్, సంద ప్రభాకర్, ఆరే రమేష్ మరియు ముదిరాజ్ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి దార్ల రవి ఉన్నారు. మరియు వీరితో పాటు సంఘం ఉపాధ్యక్షులు కమ్మల సంతోష్, సభ్యులు బండారి సంతోష్ పాల్గొనడం జరిగింది.

## లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జాడి శ్రీనివాస్‌కి "బెస్ట్ టీచర్ అవార్డు"




**ఖానాపూర్ సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** గత 15 సంవత్సరాలుగా ఎన్ఎంఎంఎస్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు స్వీకరించి, జెడ్‌పిపి ఎస్.లింగాపూర్ జెడ్‌పిపిఎస్ మస్కాపూర్ పాఠశాలలలో సుమారు 185 మంది విద్యార్థులు ఎన్ ఎమ్ఎమ్ ఎస్ పరీక్షలో ఎంపిక కావడానికి కృషి చేసిన జడి శ్రీనివాస్ విశేష గౌరవం లభించింది. విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంపొందించడంలో, అలాగే ఉదయం–సాయంత్రం అదనపు తరగతులు, దసరా, సంక్రాంతి సెలవులు ఆదివారాలలో సైతం ప్రత్యేక క్లాసులు నిర్వహించడం అనేక మంది విద్యార్థుల అభివృద్ధి సాధించడానికి ఆయన చేసిన కృషి విశేషమైనదని నిర్వాహకులు కొనియాడారు. ఈ అంకితభావానికి గుర్తింపుగా, హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ క్లబ్ జడి శ్రీనివాస్‌ని "బెస్ట్ టీచర్ అవార్డు"తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ గవర్నర్ అమర్నాథ్ రావు మాజీ ఐఏఎస్ లక్ష్మీనారాయణ పలువురు విశిష్ట అతిథులు పాల్గొని, ఆయనకు అవార్డు అందజేశారు.

# ప్రశాంతంగా ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ – కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభి నందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ
- గణపతి మండపాల నిర్వాహకుల, హిందూ సంఘాల, మి లాద్ ఉన్ నబీ ఉత్సవ కమిటీల ముఖ్యభూమిక
- నిర్విరాగంగా 11 రోజుల పాటు శ్రమించిన జిల్లా పోలీసు యంత్రాంగానికి అభినందనలు
- ఉట్నూర్ ఏఎస్పీతో కలిసి పెన్ గంగా వద్ద నిమజ్జన ప్రక్రియ పరిశీలన
- చివరి రోజు నిర్విరామంగా పనిచేసి నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేసిన జిల్లా పోలీసు యంత్రాంగం
- ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు లేకుండా నిమజ్జన ప్రక్రియ పూర్తి

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 7, (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టా త్మకంగా నిర్వహించే ఆదిలాబా ద్ జిల్లాలోని గణపతి నవరాత్రి ఉత్సవాలను జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కష్ట పడుతూ 11 రోజులపాటు ని ద్రాహారాలు మాని విధులను నిర్వర్తించి ప్రశాంత వాతావర ణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా పూర్తి చేసినందుకు జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేశారు.

ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవా లను పూర్తి చేయడానికి జిల్లా యువత, గణపతి మండపాల నిర్వాహకులు, హిందూ సం ఘాల నాయకులకు, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సంస్కృతి ప్రతి ఏటా కొనసాగా లని కోరారు. అదేవిధంగా 11 రోజులపాటు 24 గంటలు శ్రమించిన పోలీసు సిబ్బంది సివిల్, రిజర్వ్, హోంగార్డ్ సిబ్బంది, స్పె షల్ పార్టీ, క్యూఆర్టీ వారికి అభి నందనలు తెలిపారు. 150 మంది ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సక్రమంగా విధు లు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. పూర్తిగా జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ పట్టణం, బోథ్, ఉట్నూర్, ఇచ్చోడ లాంటి ముఖ్యమైన పట్టణా లలో పూర్తిగా విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా పూర్తి అయి నందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

చివరి రోజు రాత్రింబవళ్లు గణపతి నవరాత్రి ఉత్సవాలలో నిర్విరామంగా పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా గణ పతి ఉత్సవాలను పూర్తి చేసి నట్లు తెలిపారు. ముఖ్యంగా పెన్ గంగ వద్ద ఉట్నూర్ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, అడిషనల్ ఎస్పీలు సి సమైజాన్ రావు, బి సురేందర్ రావు, ఆది లాబాద్ డిఎస్పీ ఎల్.జీవన్ రెడ్డితో కలిసి నిమర్జనం ప్రక్రియను వేగవం తం చేసి సిబ్బందికి సూచనలు ఇస్తూ, నిమర్జనం జిల్లాలో పూర్తి చేశారు.



## కన్నుల పండుగగా శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణం





**మల్దకల్ సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు మధుసూదనాచారి, రవి,దిరేంద్ర దాస్, వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,చంద్రశేఖర రావు,మధుసూదన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,వాల్మీకి పూజారులు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయాన్ని మూసివేసి,తిరిగి సోమవారం ఉదయం నాలుగు గంటలకు దేవాలయం సంప్రోక్షణ అనంతరం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారని ఆలయ ఈఓ సత్యచంద్రారెడ్డి తెలిపారు.

## జగదాంబ ఎంటర్ప్రైజెస్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ఆదివారము జగదాంబ ఎంటర్ప్రైజెస్ స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. దేవరకద్రలో మార్వాడి యువకులు ఏర్పాటుచేసిన జగదాంబ ఎంటర్ప్రైజ్ ప్రారంభోత్సవం చేయడము ఎంతో శుభ సూచమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి,కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కొండ గోవర్ధన్ రెడ్డి,కొండ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ, చంద్రమౌళి, బాలస్వామి, పార్టీ కార్యకర్తలు మార్వాడి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపూర్‌లో రోడ్డు ప్రమాదం..

### నాలుగు కార్లు ఢీకొని పలువురికి గాయాలు



**రాజాపూర్, సెప్టెంబర్, 7 ప్రజాజ్యోతి.** రాజాపూర్ మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో ఆదివారం మధ్యాహ్నం జాతీయ రహదారిపై నాలుగు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ఉన్న పలువురికి గాయాలయ్యాయి. రోడ్డుపై ముందు భాగంలో ఒక కారు నిలపడంతో వెను వెంటనే వస్తున్న నాలుగు కార్లు ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలు కాగా కాసేపు ట్రాపిక్ కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

### అరుణ్ చిత్రపటానికి

## పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**దేవరకద్ర,సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోపాల్ పెద్ద కుమారుడు వన్నడ అరుణ్ కుమార్ లైన్మెన్ ఇటీవలే విధి నిర్వహణలో భాగంగా, పనిచేస్తూ విద్యుత్ షాక్ కు గురై హఠాన్మరణం చెందడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదివారం చిన్నరాజుమూర్ గ్రామానికి వెళ్లి,దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, అరుణ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అరుణ్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి,కోన రాజశేఖర్, ప్రేమ్ కుమార్, భరత్ కుమార్, కొండ గోవర్ధన్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి, ఫారుక్ అలీ, చంద్రమౌళి, గౌని రాము ,జాఫర్, ముచ్చింతల వెంకటేశ్వర్ రెడ్డి, కోయిల్ సాగర్ చందు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపుతో జర్నలిస్టు కుటుంబాలకు మేలు

- టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఈ నెల 10న జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంపు
- యూనియన్లకు సంఘాలకు అతీతంగా జర్నలిస్టులు తరలిరండీ
- టియుడబ్ల్యూజే ఐజేయు కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 7( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

కొల్లాపూర్ నియోజక వర్గంలోని జర్నలిస్టులు అందరూ మెగా హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మాలే రాజేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (ఐజేయు) యూనియన్ కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బోల్గ0.వెంకటస్వామి ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజం కోసం అనునిత్యం పాటు పడుతున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కోసం యశోద ఆసుపత్రి వారి సంపూర్ణ సహకారంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయు ) ఆధ్వర్యంలో ఈనెల 10న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును జర్నలిస్టు కుటుంబాలందరూ యూనియన్లకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బోల్గ0.వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఉరుకుల పరుగుల నిత్య జీవితంలో ఆరోగ్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తించి టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ ఉచితంగా మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించాలని తలపెట్టినట్లు తెలిపారు. హైదరాబాద్ యశోద ఆసుపత్రి మలక్ పేట బ్రాంచ్ వారిచే రక్త, మూత్ర పరీక్షలు,గుండె పరీక్షలు,ఈసిజీ,టుడిఈకో, ఎముకల్లోని కాల్షియం ( బిఎండి) వంటి వాటికి ఉచితంగా టెస్టులు జరిపి గైనకాలజిస్ట్ స్త్రీల వైద్య నిపుణులు,జనరల్ మెడిసిన్,గుండె సంబంధిత వైద్యులు,న్యూరాలజీ,ఎముకల వైద్య నిపుణులతో ఉచిత మందులు ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ఉదయం 9 గంటలకు జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర కమిటీ ముఖ్యులు హాజరవుతారని అన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపును యూనియన్లకు అతీతంగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని కొల్లాపూర్ కోడెర్,పెంట్ల వెల్లి, పెద్దకొత్తపల్లి, చిన్నంబావి,విపనగండ్ల, పానగల్ మండలలాలకు చెందిన జర్నలిస్టు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ ప్రతినిధులు కోరారు.

# లోకల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- స్థానిక ఎన్నికలు పెడితే సీఎం కుర్చీ పోతుంది అందుకే ఆలస్యం - అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్రానికి.. కెసిఆర్ పాలననే శ్రీరామరక్ష- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్
- లింగాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆత్మీయసమ్మేళనానికి తరలి వచ్చిన గులాబీ శ్రేణులు







**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 7( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రాబోయే స్థానిక ఎన్నికల్లో లింగాల మండల కేంద్రంలో అత్యధిక స్థానాల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని, ఇప్పుడే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే, రేవంత్ రెడ్డి సీఎం పదవి ఉ డుతుందని.. అందుకే ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగుతుందని అచ్చంపేట సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, అచ్చంపేట సమన్వయకర్త నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరై, ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలు లింగాల మండల కేంద్రంలో గులాబీ జెండా ఎగరడం ఖాయామన్నారు. కెసిఆర్ ఆదేశాల మేరకు తూచా తప్పకుండా అచ్చంపేట నియోజకవర్గంలో ఏ ఎన్నికలు జరిగిన గులాబీ జెండా ఎగిరే విధంగా కార్యకర్తలకు నాయకుల మధ్య గ్రూప్ తగాదాలు లేకుండా సమన్వయ పరచడమే తమ ఏకైక లక్ష్యం అన్నారు. పార్టీలో వ్యక్తులు వస్తుంటారు పోతుంటారని వ్యక్తులు ముఖ్యం కాదని పార్టీయే ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏ పార్టీకైనా పార్టీ కాపాడే శక్తి కార్యకర్తలకే ఉంటుందని.. కార్యకర్తలు అందరూ సమన్వయంతో ఉండి ప్రలోభాలకు గురికాకుండా పార్టీకి నిబద్ధతతో, పని చేసిన వారికి పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలోనే అచ్చంపేట బి ఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తెలంగాణ రాష్ట్రానికి ఒక బలమైన సాంకేతమిచ్చారని..! నాయకులు వస్తుంటారు పోతుంటారని? మేము కేసీఆర్ వెంటే ఉన్నామని అచ్చంపేట నాయకులు కార్యకర్తలు మంచి సందేశాన్ని ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ 420 హామీలతో రాష్ట్రంలో గద్దె ఎ క్కారని ఆయన ఆరోపించారు. రాబోయే రోజుల్లో మూడోసారి ముచ్చటగా కెసిఆర్ సీఎంగా ప్రమాణస్వీకారం చేయడం తథ్యమని ఆయన జోష్యం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 20 మాసాలు అవుతున్న.. అధికారంలో రావడానికి అమలు కానీ అసాధారణ హామీలు ఇచ్చి మోసం చేశారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్లమల్ల ముద్దుబిడ్డ పోకల మనోహర్, అన్ని మండలాల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు మూసివేత

**దేవరకద్ర సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ఆదివారము



చంద్రగణం సందర్భంగా దేవాలయాలు అర్చకులు మూసివేశారు. ప్రసన్న ఆంజ నేయస్వామి ఆలయము విరపయ్య దేవాలయం ఈశ్వర ఆలయము కన్యకా పరమేశ్వరి ఆలయం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఆలయాలు కూడా చంద్రగ్రహణం పట్ల మూసేశారు. తిరిగి దేవాలయాలు సంపోక్షణ కార్యక్రమం సోమవారం ఉదయం తెరవడం జరుగుతుందని అర్చకులు తెలిపారు.

### అంగరంగ వైభవంగా

## గల్లీకా గణేష్ నిమజ్జనం







**కల్వకుర్తి,సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో గల్లీకా గణేష్ అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. శనివారం గల్లికా గణేష్ మండపం దగ్గర మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం గణపతి లడ్డువేలం నిర్వహించారు. మొదటి లడ్డు 36వేల ఐదువందల రూపాయలకు మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య గౌడ్ దక్కించుకోగా రెండవ లడ్డు లాలుకోట మహేష్ గౌడ్ 27 వేలకు రూపాయలకు దక్కించుకున్నాడు మూడో లడ్డు కుమ్మరి చిన్న అంజయ్య 13 వేలకు దక్కించుకున్నాడు. అనంతరం నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో భజన కీర్తనలతో ఊరేగింపుగా గణనాథుని తరలిస్తున్న సమయంలో మహిళలు స్టెప్పులతో అదరగొట్టారు వినూత్న తరహాలో డాన్స్ చేయడంతో చప్పట్లు ఈళ్ళలతో యువకులు మహిళలని మరింత ఉ త్సాహం పరిచారు దాదాపు రెండు గంటల పాటు గణనాథుని శోభాయాత్ర సాగించి ఎర్రకుంటలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సంతోష్ మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ మదన్ మోహన్ రావు, యువజన నాయకులు తాంద్ర తిరుపతి, నిజాముద్దీన్, గౌసుద్దీన్, పెద్దలు రామచంద్రయ్య గౌడ్, ఆంజనేయులు, యాదయ్య, బాలయ్య, లాలయ్య, వెంకటయ్య, గల్లిక గణేష్ యువజన సంఘం సభ్యులు కాలనీవాసులు మహిళలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### శ్రీకృష్ణ యాదవ సంఘం

## మండల అధ్యక్షుడిగా భగవంతు యాదవ్



**పెబ్బేరు సెప్టెంబర్ 0 7( ప్రజా జ్యోతి ):** పెబ్బేరు పట్టణంలో ని శ్రీకృష్ణయాదవ సంఘం పెబ్బేరు మండల అధ్యక్షుడిగా %+ు% భగవంతు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలో జరిగిన సమావేశంలో సంఘం కార్యవర్గం ఏకగ్రావంగా ఎన్నికైంది. ఉపాధ్యక్షులుగా జుర్రు గోవిందు యాదవ్, గుడిసె మహేష్ యాదవ్, పెద్ద కథలయ్య యాదవ్, చింతల రామకృష్ణ యాదవ్, జుర్రు వెంకటేష్ యాదవ్, బత్తుల బుచ్చన్న యాదవ్, ప్రధాన కార్యదర్శిగా- %దీజ% వెంకటేష్ యాదవ్, కోశాధికారిగా- మేకల ఎల్ల స్వామి, సహాయ కార్యదర్శులుగా- తొండ సురేష్, మేకల వెంకటస్వామి యాదవ్, తొండగట్టు యాదవ్, కురువ మల్లయ్య యాదవ్, ప్రచార కార్యదర్శిగా- తొండ రమేష్ యాదవ్, కార్యదర్శులుగా బత్తుల రాజు యాదవ్, అరికి చౌడయ్య యాదవ్, చింతల సురేష్ యాదవ్, అర్కి జంపన్న యాదవ్, మేకల రఘువీర్ యాదవ్, తొండ బీరయ్య యాదవ్, చింతల రాజా రమేష్ యాదవ్, బత్తుల ఆనంద్ యాదవ్, %ఖ% కురుమన్న యాదవ్, ప్రధాన పూజారిగా- పూజారి చంద్రయ్యను ఎన్నుకున్నారు.

## ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి

- ఎం బాల్ నరసింహా




**నాగర్ కర్నూల్ (టౌన్) 07 సెప్టెంబర్ ప్రజా జ్యోతి** ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని సి.పి.ఐరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎమ్.బాల్ నర్సింహా పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్ లో జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సమావేశాలు నిర్వహించారు. సమావేశాలకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల్ నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రభుత్వంపై ప్రజా పోరాటం చేయడానికి సిపిఐ శ్రేణులు ప్రజా సంఘాలు సిద్ధం కావాలని అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరిగిన అవకతవకలు సరి చేయకపోతే సిపిఐ పక్షాన నియోజకవర్గ లో త్వరలోనే అన్ని మండల కేంద్రాలలో సిపిఐ పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పున్నదానికి భిన్నంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతుందని కమ్యూనిస్టులు ఎన్నికల అప్పుడు మాత్రమే అవసరం తర్వాత వారి అవసరం లేదనే విధంగా మంత్రి ప్రవర్తిస్తున్నతీరు సరైనది కాదన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందాలని లేకపోతే విడతలవారీగా ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటం చేయడానికి వెనకడుగు వేసేది లేదని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఎండి. ఫయాజ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా పార్టీ బలంఉన్న ప్రతి చోట పోటీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ,విజయుడు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కృష్ణాజి,వెంకటయ్య, శంకర్ గౌడ్,బిజ్జా శ్రీను,బండి లక్ష్మీపతి,శివశంకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఫిజియోథెరపీ దినోత్సవ ర్యాలీ



**నాగర్ కర్నూల్ (టౌన్) : 07 సెప్టెంబర్ ప్రజా జ్యోతి** ప్రజల ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ఫిజియోథెరపీ చికిత్స పై ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్బంగా నేడు (సోమవారం) అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఫిజియోథెరపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డా.సుమంత్, చంద్రపాల్ రెడ్డి ఓ ప్రకటన లో తెలిపారు. ఈ ర్యాలీ ఉదయం తొమ్మిది గంటలకు పాత కలెక్టర్ భవనం నుండి ప్రారంభమవుతుందని చికిత్స అవగాహన కొరకు ప్రజలు భారి సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి వైద్యశాఖాధికారులు, పుర ప్రముఖులు, వివిధ అసోసియేషన్ ల సభ్యులు హాజరవుతారన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకే మెజార్టీ విజయం సాధింపజేయాలని పిలుపు



**తరిగొప్పుల, సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి :** ఈరోజు భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షుడు అవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి ప్రచారంలో భాగంగా ఈరోజు తరిగొప్పుల అంక్షాపూర్‌లో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల్ సంయోజక్ దండ్యాల బిక్షపతి రెడ్డి గారు మరియు మండల అధ్యక్షులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ దేశం మరింత అభివృద్ధి పథంలో నడవాలంటే నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు, కాబట్టి రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎదెల్లి రామ్ నర్సింహా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు జీల సతీష్ యాదవ్, యువ మోర్చా నాయకులు రాజు యాదవ్, సంపత్ యాదవ్, అనిల్ నాయక్ ,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి :** మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పలువురి కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాయపర్తి, మైలారం, పెరికేడ్, జయరాం తండా, సన్నూర్, బురహాన్ పల్లి గ్రామాలలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి, జ' ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి అండగా - స్నేహం కోసం ఫౌండేషన్



**తరిగొప్పుల, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రానికి చెందిన భూక్య సంపత్ గారి తండ్రి అనారోగ్యంతో కన్నుమూసిన వార్త అందరినీ విషాదంలో ముంచెత్తింది. కుటుంబంలో తండ్రి లేని లోటును భరించడం ఎవరికీ తేలిక కాదని స్నేహితులు భావించి, ఈ కష్ట సమయంలో సంపత్ కుటుంబానికి అండగా నిలిచారు. “మన స్నేహం విలువ కష్టకాలంలో తోడు నిలిచే చేయి” అన్న నమ్మకంతో, స్నేహం కోసం ఫౌండేషన్ తరపున రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ.. “తండ్రి కోల్పోవడం నాకు చాలా పెద్ద దుఃఖం. అలాంటి సమయంలో స్నేహం కోసం ఫౌండేషన్ నా వెంటే నిలబడి అండగా నిలిచింది. మీరు చూపిన మానవీయత నాకు జీవితాంతం గుర్తుండిపోతుంది. అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు” అని అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు అంకం రాజు, జైపాల్, సురేందర్, జాడో శ్రీను లవ్ చాయ్ శ్రీను వేణు సంపత్ రామకృష్ణ గొలుసుల రాజు రమేష్ శరత్ రాజశేఖర్ తిరుపతి రాజు ఆర్మీ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని మండపానికి 3016/-రూ” విరాళం అందించిన కడ్దూరి రత్నాకర్ రెడ్డి



**రాయపర్తి, సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని గణేష్ మండపానికి టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కడ్దూరి రత్నాకర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గణపతి నవరాత్రి ఉత్సవాల నిమజ్జన సందర్బంగా జిల్లా నాయకులు కడ్దూరి రత్నాకర్ రెడ్డి,రాయపర్తి మండల కేంద్రంలో స్థానిక నాయకులు, యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు ఆదివారం రాయపర్తి చందువాడలో శ్రీ కృష్ణ యువసేన మండపానికి 3016/- రూవిరాళం అందించినారు.రాయపర్తి టౌన్ యూత్ అధ్యక్షులు, యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి చందు సతీష్ యాదవ్ మండలపార్టీ నాయకులు కందుకూరి కృష్ణమూర్తిఈ కార్యక్రమంలో....శ్రీ కృష్ణ యువసేన కమిటీ సభ్యులు మంచాల సుమన్, చందు వెంకటేష్, ఉడుత నాగరాజు, చందు సిద్దు, చందు రాకేష్, మెండే రాకేష్ తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు.

# చిన్నారులే భవిష్యత్ నిర్మాతలు





**హసన్‌పర్తి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** చిట్టి చేతులు గొప్ప మార్పులో భాగమయ్యాయి. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మడిపెల్లికి చెందిన చిన్నారులు స్వయంగా తయారు చేసిన పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాన్ని గణేష్ నవరాత్రుల్లో భాగంగా ప్రతిష్టించి అందరి ఆదరణ పొందారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమాన్ని మెచ్చిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం వడ్డేపల్లిలో తన నివాసంలో ఆ చిన్నారులను పిలిపించి ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారితో ముచ్చటించి, చిన్నారుల్లోని సామాజిక స్పృహను అభినందించారు. చిన్నారులకు బహుమతిగా జియోమెట్రీ బాక్సలు, బిస్కెట్ ప్యాకెట్లు, చాక్లెట్లు

### మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్

అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, “పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. విద్యార్థి దశలోనే చిన్నారుల్లో సామాజిక బాధ్యత పట్ల అవగాహన పెంపొందించాలి” అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిన్నారులు అక్షిత, వశిష్ట, అనుశ్వి, విశ్వాన్, ఆదిత్య, శ్రీహర్ష్, కీర్తి, రోహిత్, సాయి శరణ్య, మనస్వి, భవ్యశ్రీ, శ్రీనిత్య, సాత్విక్, రుత్విక్, సాయిదీప్, సహస్రతో పాటు నాయకులు రఘు, ప్రవీణ్, నవీన్, రంజిత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ల పోస్టర్ ఆవిష్కరించిన ఎస్సై విటల్..



**పరకాల సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** హైదరాబాదులో ఈనెల 19, 20,21 తేదీలలో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పో ఫోటోలు పరకాల అవుట్డోర్, ఇండోర్ ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో పరకాల అమరధామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎస్ఐ విటల్. హాజరై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ మాట్లాడుతూ హైదరాబాదులోని హోమ్ కన్వెన్షన్ హాల్లో మూడు రోజులపాటు నిర్వహించే అధునాతన టెక్నాలజీలతో ఫోటోలు మరియు వీడియోలు సంబంధించి ఎక్స్పో నిర్వహించనున్నారు. ఫోటోగ్రఫీ రంగం నిరంతరం అభివృద్ధి చెందుతూ కొత్త సాంకేతికలతో ముందుకు సాగుతుందని అన్నారు. ఫోటో ట్రేడ్ ఎక్స్పోలో ప్రత్యేక కేంద్రాలు లైటింగ్ పరికరాలు, ఎడిటింగ్ సాఫ్ట్వేర్లు,ప్రింటింగ్ టెక్నాలజీ ప్రదర్శనకు రానున్నాయి. ఫోటోగ్రాఫర్ల కోసం వర్క్ షాప్‌లు సాంకేతిక స్టేషన్‌లో ప్రత్యేక డెమోలు కూడా ఎక్స్పోలో ముఖ్య ఆకర్షణలుగా ఉంటాయని తెలిపారు . ఫోటో రంగం అభివృద్ధికి తోడ్పడేలా ప్రతి ఫోటోగ్రాఫర్ ఎక్స్పోలో తప్పనిసరిగా పాల్గొని లాభం చేకూరాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్బాడి రవీందర్ రెడ్డి మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీధర్ పరకాల పట్టణ అధ్యక్షులు ఆర్ పి చందర్ పరకాల రూరల్ అధ్యక్షులు కనుకుంట్ల కృష్ణ ప్రధాన కార్యదర్శి బండారి గిరి ప్రసాద్, రమేష్,ఉపాధ్యక్షులు రాజు, సుధీర్ కోశాధికారి గూడెల్లి శివ కుమార్ మరియు సుధాకర్, నారాయణ, వెంకటేష్, ప్రభాకర్, సుమన్, రాజేందర్, సాయి, రాజు, చిరంజీవి. మొదలగు ఫోటోగ్రాఫర్ మిత్రులు పాల్గొన్నారు.

# భీమారంలో ఓబీసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం









**హసన్ పర్తి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం భీమారంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో ఆదివారం ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ (ఓబీసీ) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కుడా మాజీ చైర్మన్, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు సుందర్ రాజ్ యాదవ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 130 మంది విద్యార్థినులకు ఉచితంగా గైనకాలజీ, థైరాయిడ్, దంత, జనరల్ టెస్టులు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. వైద్య సేవలను డాక్టర్ మేఘన, డాక్టర్ ఆశాదేవి, డాక్టర్ మోహన్ కృష్ణ, డాక్టర్ శృతిక, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ హరీష్ యాదవ్, డాక్టర్ శంతన్ గుజ్జుల, డాక్టర్ సౌమ్య గుజ్జులలతో కూడిన బృందం అందించింది. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ, బీసీ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న నిరుపేద విద్యార్థినులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించడం ఓబీసీ లక్ష్యమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లు గడిచినా బీసీ వర్గాల ప్రజలు ఇంకా వెనుకబడి ఉన్నారని వ్యాఖ్యానించారు. విద్య, ఉపాధి రంగాలలో బీసీ పిల్లలకు ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. హాస్టల్ విద్యార్థినులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో మరిన్ని బీసీ హాస్టల్స్‌లో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం భాస్కర్, వైస్ ప్రెసిడెంట్లు డాక్టర్ లక్ష్మి ప్రసాద్, డాక్టర్ టి. విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత, వెంకన్న, జాయింట్ సెక్రటరీలు ఎం.ఎన్. మూర్తి, కె.నాగరాజు, హాస్టల్ వార్డెన్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి బూత్ కార్యకర్తలే పార్టీకి వెన్నుముక

**నర్మెట్ట, సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ సూచన మేరకు ప్రవాస్ సంపర్క యోజన పల్లె పల్లెకు బిజెపి గడప గడపకు బిజెపి కార్యకర్త కార్యక్రమం లో భాగంగా ఈరోజు నర్మేట మండల అధ్యక్షులు ధరవత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నర్మెట్ట మరియు గండి రామరం, గ్రామంలో ఇంటింటిగా తిరిగి శ్రీ నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలతో ముదిరించిన కడపత్రాలను పంపిణీ చేసి అనంతరం కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంయోజక్ కొయ్యడ నవీన్ గౌడ్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ దేశంలో అతిపెద్ద పార్టీ అని అన్నారు. గ్రామస్థాయిలో భూత్ స్థాయి కార్యకర్తలు వాటికి వెన్నుముక లాంటివారని రానున్న రోజుల్లో పార్టీ బలోపితం కోసం కృషి చేసి స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిలను నియమించి గెలుపే లక్ష్యంగా పనిచేసి నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా కరోణ సమయం నుండి ఇప్పటివరకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తుంది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. గ్రామపంచాయతీలకు 100% నిధులు మంజూరు చేసేది నరేంద్ర మోడీ గారి ప్రభుత్వమే అని అన్నారు.

ఆవాస్ యోజన ద్వారా ఇండ్లను మంజూరు చేయడం.

గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్ల నుండి నియమించడం. స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్లను కట్టించడం

రైతులకు ఏడాదికి రెండువేల చొప్పున 6000 రూపాయలు రైతు అకౌంట్లో వేయడం..

ఇలా అనేక సంక్షేమ పథకాలు ఇస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం



ఎలక్షన్ లో ఆరు గ్యారెంటీలు 420 హామీలతో గద్దె ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం. అరచేతిలో ఆకాశాన్ని చూపెట్టి తెలంగాణ ప్రజల్ని మభ్యపెట్టి అందలమెక్కిన ఓ కాంగ్రెస్ జూట ప్రభుత్వమా అటు ఇటు అనుకుంటు రోజుకో ముచ్చట చెప్పుకుంట ఆరు గ్యారంటీలను అటకు ఎక్కించిన సంగతి తెలంగాణ మర్చిపోయేదేలా చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ప్రతీ మహిళకి 2500 పింఛను ఇంకా అమలు కానీ గ్యారెంటీలు ఎన్నో అమలు కానీ హామీలు వందల సంఖ్యల్లో త్వరితగతిన తక్షణం ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేయకపోతే బీజేపీ పార్టీ తరుపున పెద్దఎత్తున ఉద్యమిస్తామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్నికల మండల ఇన్చార్జ్ ఇంకొగారి శశిధర్ రెడ్డి, బిక్షపతి, మాజీ మండల అధ్యక్షులు రంగు మురళి, బిజెపి నర్మేట మండల ఉపాధ్యక్షులు మెతుకు సిద్ధుల, కొన్నే రాజు, కోర్ర నరేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు చెవుల రాజు, జంగిటి నాగేశ్వర్, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు కోర్ర సాయినాథ్, మండల కార్యదర్శి శేఖర్,సీనియర్ నాయకులు పాతూరి నారాయణరెడ్డి సుధాకర్ కొమురయ్య, కుమార్, మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే





**రేగొండ సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి :** జయశంకర్ భూపాలపల్లి రేగొండ మండల కేంద్రంలో చిట్యాలకు వెళ్లే రోడ్డులో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆర్చి(స్వాగత తోరణం) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,భక్తుల సౌకర్యార్థం కొడవటంచ ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కొడవటంచ ఆలయ చైర్మన్, ఈవో, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్,ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణంతో మూసివేసిన ఆలయాలు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** చంద్రగ్రహణంతో తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంతో పాటు మండలంలోని ముల్కనూర్ తదితర గ్రామాలలో గల దేవాలయాలను ఆయా అర్చకులు ఆదివారంశ్రీ వీరభద్ర స్వామి సంయుక్త భద్రకాళి దేవాలయము, కొత్తకొండ చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం దేవాలయ ద్వారములు గ్రామము అయిపోయే వరకు తాత్కాలికంగా ద్వారబంధనం చేయడం జరిగినది తిరిగి నేడు సోమవారం ఉదయము ద్వారాలు తెరిచి దేవాలయ శుద్ధి చేసి సంప్రోక్షణనంతరము ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు యధావిధిగా దేవాలయంలో పూజలు నిర్వహించబడతాయని దేవాలయ కార్యనిర్వాహణాధికారి పి.కిషన్ రావు తెలిపారు.

## మనసా దేవి దర్శనం సకల శుభాలకు సంకేతం

రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా సంఘం అధ్యక్షులు హింగే భాస్కర్



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామస్తులు రైతు రక్షణ సమితి హన్మకొండ,కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ కశింపేట గ్రామం కరీంనగర్ జిల్లా లో మానసా దేవి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని కోరిన కోరికలు తీర్చే అమ్మ మానసా దేవినీ దర్శించుకోవడం చాలా అరుదుగా జరుగుతుందని మా అదృష్టంగా భావించి అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లించుకుని తెలంగాణ రాష్ట్రంలోని రైతులంతా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని జగజ్జనని ఆయన లోకమాతను ప్రార్థించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హింగే భాస్కర్ భాగ్యలక్ష్మి తిరుమల మల్లమ్మ పులింటి లావణ్య, కుర్ర చిన్న విజయ, భాగ్య మాధవి రాజేశ్వరి విజయ, మామునూరి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**శాయంపేట సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి :** శాయంపేట మండల కేంద్రంలోని 1999-2000 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తమ తోటి స్నేహితుడు బాసని చంద్రప్రకాష్ తల్లి బాసని అహల్య ఇటీవల అనారోగ్య తో మృతి చెందారు, విషయం తెలుసుకున్న తమ తోటి స్నేహితులు 11,000 వేల రూపాయలను ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సంతోష్ మార్త సుమన్ నల్లెల ఈదేందర్ పోలబోయిన రాజేందర్ మాదారపు సూర్యప్రకాష్ ఎండీ అంకుశావలి మార్త శ్రీను నాలికె బిక్షపతి మరియు బాసని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో వెనుక నేరేడుపల్లి గ్రామం



**శాయంపేట సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మండలంలోని నేరేడుపల్లి గ్రామం అభివృద్ధిలో పూర్తిగా కుంటూ పడిందని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బేరుగు రాకేష్ తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసిందని, తట్టెడు మట్టి కూడా పోయలేని దుస్థితిలో పాలన ఉందని విమర్శించారు. గ్రామంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని పాత పనులకే శంకుస్థాపనలు చేసి భుజాలు తడుముకుంటున్నారని ఎద్దేవా చేశారు. అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మార్పు కోసం ప్రజలు ఓట్లేస్తే మోసపోయారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని లేకుంటే లోకల్ బాడి ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, రామ్, మల్లేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో యువకుడి అకాల మరణం..





**భీమదేవరపల్లి సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** బ్రెయిన్ స్ట్రోక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆదివారం ఉదయం మరణించాడు. ఆయన మృతి పట్ల స్పందించిన కొత్తపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడు కొట్టే కృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షుడు కొంగల రామ్ చంద్రారెడ్డి సంఘా సభ్యుల ఆధ్వర్యంలో రూ.20,000 అందజేశారు. లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ ఉదయం మరణించడంతో మండల రెడ్డి సంఘంరెడ్డి అధ్యక్యుడు కోడకండ్ల సుదర్శన్ రెడ్డి, ఆయన బాల్య మిత్రులు గుండేటి శ్రీధర్, గుడికందుల భాస్కర్, వెంకట్, శ్రీనివాస్, శ్రీహరి తదితరులు కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు.

## మునగాల మండలం ప్రజలకు ధన్యవాదాలు

### ఎస్ఐ ప్రవీణ్ కుమార్

మునగాల, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి):



మునగాల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గణేశుడి నవరాత్రుల అనంతరం శనివారం నిర్వహించిన వినాయక నిమజ్జనం కార్యక్రమాలు మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసాయని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. పోలీస్ శాఖ నిబంధనలు పాటిస్తూ వేడుకలు నిర్వహించిన గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందికరమైన వాతావరణం కలగకుండా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారని తెలిపారు.

## రికార్డ్ ధర పలికిన వెంపటి రామాలయం లడ్డు

### రూ.30,016 వేలు వెచ్చించి సొంతం చేసుకున్న పులు గుజ్జ యాకయ్య-యాకమ్మ దంపతులు

తుంగతుర్తి, సెప్టెంబర్ 8,(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రామాలయం యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి పెట్టే లడ్డును వేలం వేయగా గ్రామంలోనే రికార్డు స్థాయిలో



ధర పలికింది. ఇక్కడ ప్రతి సంవత్సరం రామాలయం యువత ఆధ్వర్యంలో స్వామివారిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తుంటారు. పోటీలో ఉన్నది తక్కువ మంది అయినప్పటికీ పోటీ ఏమాత్రం తగ్గలేదు. పోటీలో ఉన్న కొద్దిమంది లడ్డు కోసం తీవ్రస్థాయిలో పోటీపడ్డారు. దీంతో చివరికి రూ.30,016 వేల రూపాయలకు పులు గుజ్జ యాకయ్య - యాకమ్మ దంపతులు ఈ లడ్డును సొంతం చేసుకున్నారు. కాగా చిన్న లడ్డును శిగ వెంకన్న - పద్మ దంపతులు రూ.8516 రూపాయలతో కైవసం చేసుకోగా, స్వామివారికి కట్టిన పంచ కండువ ను రూ.4016 రూపాయలకు చంటి యాకయ్య - ఉమా దక్కించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ... పార్వతీ పుత్రుడి సన్నిధిలో పెట్టిన లడ్డు ప్రసాదాన్ని తీసుకోవడం ద్వారా అన్ని విధాలా కలిసి వస్తుందని నమ్మకంతో ఈ లడ్డును దక్కించుకున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులు, యువతీ యువకుల ఆటపాటల కోలాహలం మధ్య శోభాయాత్ర ను ఘనంగా నిర్వహించి గ్రామంలోని పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో రామాలయం యువత అధ్యక్షుడు కొండ కమలాకర్, ఉపాధ్యక్షులు భాష బోయిన సోమన్న, కార్యదర్శి పాలవెల్లి గణేష్, ఇతర కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లాలో ముగిసిన గణేష్ ఉత్సవాలు

### సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు

### సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి):



సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఉత్సవం ఎలాంటిదైనా అన్ని వర్గాల ప్రజలు సోదరాభావంతో జరుపుకున్నారు, గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకున్న స్ఫూర్తి భవిష్యత్తులో కూడా చూపాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు. ఉత్సవం ఏదైనా ప్రజలంతా సంతోషంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీస్ శాఖ తరపున పూర్తి భద్రత రక్షణ ఎల్లప్పుడు కల్పించడం జరుగుతుందని అన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి, జిల్లా పోలీస్ లకు సహకరించిన ప్రజలకు, ఉత్సవ కమిటీలకు, భక్తులకుముఖ్యంగా సమయ స్ఫూర్తి చూపిన యువతకు ఎస్పీ ఈ సందర్భంగా అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేసిన అన్ని శాఖల అధికారులకు, బందోబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బందికి అందరికి అభినందనలు తెలిపారు.

## పలువురి నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించిన వేముల వీరేశం

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 7( ప్రజా జ్యోతి ):

ఇటీవల నార్కట్ పల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్





నాయకులు లింగాల రాములు అనారోగ్య కారణంతోమృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం కూడా అందజేశారు. షాపల్లి గ్రామం మాజీ సర్పంచ్ సిద్ధగోని స్వామి గౌడ్ సోదరి ఇటీవల అనారోగ్య కారణంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కూడా ఆదివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, జేరిపోతుల భరత్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, సట్టు సత్తయ్య, గడ్డం పశుపతి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో... అధికారుల బాధ్యతే ప్రధానం...!

### మా పదవులు తాత్కాలికం - మీ విధులు శాశ్వతం

### పలు శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 07,( ప్రజాజ్యోతి ):

సామాజిక అభివృద్ధిలో రాజకీయ నాయకుల కంటే ప్రభుత్వాధికారుల బాధ్యత





ప్రధానమైనదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ, పబ్లిక్ హెల్త్, ఎలక్ట్రికల్, ఇరిగేషన్, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్లో ఉన్న పనుల పురోగతిపై వివరాలు తెలుసుకొని, పెండింగ్ కారణాలపై ఆరా తీశారు. నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం ఎన్ని పథకాలు అమలు చేసినా అధికారులు సక్రమంగా పనిచేయకపోతే పథకాల లక్ష్యం నెరవేరకపోగా, వ్యవస్థ కుంటుపడుతుందని అన్నారు. తమ పదవులు శాశ్వతం కాదని, కొంతకాలం వరకే ఉంటామని, కానీ అధికారుల సర్వీస్ కాలం ఎక్కువని, ప్రజల తరపున శాశ్వతంగా పనిచేసిది అధికారులు మాత్రమేనని అన్నారు. జీతాల కోసమే ఉద్యోగం అన్నట్లు కాకుండా, నిబద్ధత అంకితభావంతో పేద ప్రజల అభివృద్ధి కోసం సామాజిక బాధ్యతగా కృషి చేయాలన్నారు.

మిర్యాలగూడలో అధికారులు రాష్ట్రం గర్వించేలా పనిచేయాలని కోరారు. చరిత్రలో మంచి స్థానం సంపాదించాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా అమృత్ 2.0 కింద 10 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయటం, ఎస్ టి పి -1,2 సమర్థవంతంగా పనిచేయడం, మున్సిపల్ పరిధిలోని అన్నిచోట్ల తాగునీటి పైప్ లైన్ ఏర్పాటు చేయడం, రాజీవ్ చౌరస్తా వద్ద పెండింగ్లో ఉన్న డ్రైనేజీ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయటం, పెండింగ్లో ఉన్న నగర సుందరీకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాడం పై, మురుగునీటి తొలగించేందుకు మునిసిపాలిటీకి గల్ఫర్ యంత్రం కొనుగోలు ప్రతిపాదనపై, జాతీయ రహదారి మార్గంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం, ఫ్లైఓవర్ సుందరీకరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జి శ్రీనివాస్, డి ఈ వెంకన్న, విద్యుత్ శాఖ డి ఇ శ్రీనివాసచారి, ప్రజా ఆరోగ్యం, ఆర్ అండ్ బి డిప్యూటీ డైరెక్టర్లు, ఎస్ ఇ లు, ఏ ఇ లు, టౌన్ ప్లానింగ్ అధికారి, సానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి)





స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అధ్యక్షతన ఆలేరు నియోజకవర్గ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ నేతల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ అల్లూరి కృష్ణవేణి.మౌనిక హాజరు కావడం జరిగింది. నీలం పద్మ కృష్ణవేణి మాట్లాడుతూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా నెలవారి స్థాయి మరియు జిల్లా బ్లాక్ మండల గ్రామ బూత్ కమటీలు వేయాలని పూర్తిస్థాయిలో కార్యవర్గం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి మహిళకు వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం కొత్తగా పది లక్షలకు పైగా రేషన్ కార్డులు అందజేయడంతో పాటు సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్న విషయాన్ని గర్వంగా ప్రచారం చేయాలని మహిళా కాంగ్రెస్ నేతలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా కష్టపడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రేష్మ బేగం.వడ్డూరి మౌనిక జిల్లా జనరల్ సెక్రెటరీ తండ మంగమ్మ కొడిత్యాల పద్మ పాశం వినోద బ్లాక్ అధ్యక్షులు మాధవి సిద్ది లక్ష్మి నాగలక్ష్మి అంజమ్మ జయశ్రీ అన్నెపు పద్మ జిల్లా కమిటీ మెంబర్స్ మండల కమిటీ మెంబెర్స్ పట్టణ కమిటీ మెంబర్స్ బూత్ కమిటీల మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా మాడుగులపల్లి కస్తూర్బా పాఠశాల

### విద్యార్థినిలతో వంటపని, సమయానికి అందించని అల్పాహారం

### రెగ్యులర్ గా రాని ఎస్ ఓ బూతులతో రెచ్చిపోతున్న వర్కర్లు

### ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 07,( ప్రజాజ్యోతి ):



బాలికాసంపూర్ణ విద్యా లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు కొందరు పర్యవేక్షణ అధికారుల నిర్లక్ష్యంతో అస్తవ్యస్తంగా మారుతున్నాయి. మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ లో ఏర్పాటుచేసిన మాడుగులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఇందుకు నిదర్శనం అంటున్నారు ఎస్ఎఫ్ఐ నాయకులు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాలను పరిశీలించి, విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటలకు పెట్టాల్సిన అల్పాహారం 10:45కు పెడుతున్నారని,9,10వ తిరగతి విద్యార్థినులతో చపాతీలు చేయిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల ప్రత్యేక అధికారిణి రెగ్యులర్ గా విధులకు రాకపోగా, సంతకం పెట్టి డీఈఓ ఆఫీస్ లో మీటింగ్ ఉందని చెప్పి వెళ్తున్నట్లు ఆరోపించారు. మెనూ ప్రకారం మటన్, చికెన్, గుడ్లు,పండ్లు,స్నాక్స్ అందించడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వర్కర్లు ఒకరిపై ఒకరు గొడవ పడొద్దు విద్యార్థుల ముందు తీవ్ర బూతులతో మాట్లాడుకుంటున్నారని, అయినప్పటికీ ఎస్ ఓ ఏ మాత్రం పట్టించుకోకుండా అంటీ ముఖ్య అంటూ వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. ఒకవైపు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేస్తున్నప్పటికీ, కొందరు అధికారుల తీరు మార్చుకోవటం లేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయి విచారణ జరిపి



చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు వీరన్న నాయక్, మండల కార్యదర్శి మణి, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఎస్ సంస్థగా మారిన భువనగిరి గణేష్ ఉత్సవ సమితి

### మున్సిపాలిటీ నుండి నిధులు మంజూరు ప్రభుత్వం అధికారులు ఆర్ ఎస్ ఎస్ క్రింద పని చేస్తున్నారా??

భువనగిరి,సెప్టెంబర్ 7(ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గణేష్ ఉత్సవ సమితి పేరుతో నిర్వహిస్తున్న వేడుకలు,ఆర్ఎస్ఎస్ సంస్థగా



మారిందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు.ప్రభుత్వం ద్వారా భువనగిరి,మున్సిపల్ నుండి ప్రజల సొమ్ముతో కట్టే ఫండ్ నుండి నిధులు మంజూరు చేయడం పైగా బ్యానర్ ఆర్ఎస్ఎస్,100 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి పేరుతో ఆర్ఎస్ఎస్ 100, సంవత్స రాలు పూర్తి చేసుకున్న పేరుతో ఉత్సవ సమితి బ్యానర్ పై వేయించడం సరైన విధానం కాదని మండి పడ్డారు.కుల మతాలకు అతీతంగా నిర్వహి స్తున్న వినాయక చవితి ఉత్స వాలను,ఆర్ఎస్ఎస్ తనవైపు తిప్పుకొని ఉత్సవ సమితిని మతపరమైన సంస్థగా మార్చు తుందని వారు అన్నారు. వెంటనే దీనిపై ప్రభుత్వ అధికారులు ఎమ్మెల్యే విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకోవాలని ఇటువంటి, సంఘటనలు పునరావృతం కాకుండ చూడాలని డిమాండ్ చేసారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మునగాల సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి):

మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో రోడ్డు దాటుతుండగా కూరగాయల వ్యాపారి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదివారం ఉదయం సుమారు తొమ్మిది గంటల సమయంలో హెగ్లాస్ గాని పేట తండాకు చెందిన బానోతు సేవ్య (60) తన



ఎలక్ట్రికల్ బైక్ పై కూరగాయలు తీసుకొని వచ్చి ముకుందాపురం గ్రామంలో అమ్ముకునేవాడు. రోజులు మాదిరిగానే ఆదివారం కూడా కూరగాయలు అమ్ముకొని తిరిగి తన గ్రామానికి వెళ్తూ నేషనల్ హైవే 65ను దాటుతుండగా హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న ఇన్నోవా క్రిష్ట కారు డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో సేవ్య నడుపుతున్న బైకును ఢీకొట్టగా సేవ్య రోడ్డుపై పడి తలకు మరియు మోకాళ్ళకు, వీపు వెనక బలమైన గాయాలు కావడంతో రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతదేహాన్ని అంబులెన్స్ సహాయంతో కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించి అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. మృతుడి మనుమడు అయిన బానోతు సాయి భరత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదని అన్నారు.

## సైదేశ్వరరావు తీరుతో తెదేపాకు తీరని నష్టం

### అనధికారిక సమావేశాలపై రాష్ట్ర, కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో గెలిచేందుకు కార్యకర్తలు కృషి చేయాలి

### తెదేపా కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్

కోదాడ టౌన్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):

అనధికారికంగా సమావేశాలు నిర్వహిస్తున్న ముత్తినేని సైదేశ్వరరావు తీరుతో తెలుగుదేశం పార్టీకి తీరని నష్టం



జరుగుతుందని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సైదేశ్వర రావు తీరును తీవ్రంగా ఖండించారు. రెండు సంవత్సరాల క్రితమే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీలు అన్ని రద్దు చేయబడ్డాయని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి మండల,జిల్లా, రాష్ట్ర కమిటీలు లేకపోయినా పార్టీ నియమా వాళికి విరుద్ధంగా కార్యకర్తలను తప్పుదోవ పట్టించి గందరగోళం సృష్టించడంతో పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని హెచ్చరించారు. అనధికారిక సమావేశాలపై కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసిన ప్రతిచోట ఎక్కువ స్థానాలు గెలుచుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వేమూరి సత్యనారాయణ, జనపనేని కృష్ణ,వేమూరి సురేష్,గోపి, పిడతల శ్రీను, బండ్ల యాదయ్య, నెల్లూరి రవి, శ్రీనివాస్ గౌడ్ సైదా, వనపర్తి నాగేశ్వరరావు, వాత్సవ, లక్ష్మయ్య, వీరస్వామి, నాగరాజు, వీరబాబు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సంతోష్ రెడ్డి, నివాసానికి ఎమ్మెల్యేలు



**ఆర్మూర్, సెప్టెంబర్ 7( ప్రజాజ్యోతి)** ఆర్మూర్, మాజీ మంత్రివర్యులు శనిగారం సంతోష్ రెడ్డి, ని హైదరాబాద్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,ఈ సందర్భంగా మాజీ మంత్రి సంతోష్ రెడ్డి,తో కాసేపు గత రాజకీయాలు వారు చేసిన అభివృద్ధి పనులపై అనుభవాలను గుర్తు చేస్తూ ముచ్చటించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సమకాలిన రాజకీయాలు చేసిన ఘానత అన్ని పార్టీలకతీతంగా ఆదర్శ నేత మంత్రి సంతోష్ రెడ్డి,అని అన్నారు.ఆయన ఇంకా ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, సంతోష్ రెడ్డి ,సోదరుడు పాల్గొన్నారు.

**త్వరలో మారబోతున్న ఆర్మూర్ రాజకీయాలు?**

ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి శనిగరం సంతోష్ రెడ్డిని,కలవడంతో ఆర్మూర్ రాజకీయాల్లో ఏమైనా మార్పులు రాబోతున్నాయా? అనే సందిగ్ధం రాజకీయ నాయకుల్లో మెదులుతోంది గెలిచి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పుడు వెళ్లి ప్రత్యేకంగా హైదరాబాదులో ఆయన స్వగృహానికి వెళ్లి కలవడంతో ఆర్మూర్ రాజకీయాలు ఏమైనా మార్పు వస్తుందా అనే !సమాలొచనలో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు.

### కాంగ్రెస్ నాయకుడు
## పుట్టినరోజు కేక్ కటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే



**సిరికొండ :సెప్టెంబర్ 7( ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కిషోర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి పాల్గొని కేక్ కట్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు మంచి ఆయుష్షుని ఆరోగ్యానిచ్చి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు బ్రతకాలని మనస్పూర్వకంగా ఆశీర్వదించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, ఏఎంసి డైరెక్టర్ సంపత్ రెడ్డి, జిల్లా యువ నాయకుడు ఉమ్మాజీ నరేష్, మాజీ ఐసిడిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక
### – అధ్యక్షుడిగా కదం ప్రకాష్ రావ్





**ఎడపల్లి సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి)** ఎడపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎలక్ట్రానిక్ మీడియా ,ప్రింట్ మీడియా పాత్రికేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమిష్టి కృషి ఐక్యతతో కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నట్లు పాత్రికేయులు తెలిపారు. ఎడపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కదం ప్రకాష్ రావు( కే6), ఉపాధ్యక్షులుగా పోశెట్టి (నవతెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా జక్కం రాజ్ కుమార్ (భారతి ఛానల్), కోశాధికారిగా జగన్మోహన్( లోకల్ ఛానల్), సలహాదారులుగా భుజంగం లింగం, (%¬×% అప్నా ఛానల్),శేఖర్ గౌడ్( నమస్తే తెలంగాణ), సునీల్ (సాక్షి), రవికుమార్ (ఈనాడు), విజయ్ గౌడ్ (ఆంధ్రప్రభ), రవి నాయక్(మెట్రో ఈవినింగ్ పేపర్),కందునూరి గంగాశంకర్ (లోకం తీరు), లింబాద్రి సతీష్, (దృశ్యం), గంగాధర్ (ఎక్స్ప్రెస్,) లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని సహ పాత్రికేయులు పూలమాలలతో సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కదంప్రకాష్ రావు మాట్లాడుతూ పాత్రికేయులు తమ వృత్తిపరంగా సంస్థకు, ఇటు ప్రజలకు అధికారులకు సమన్వయంగా పనిచేస్తూ అధికారుల ప్రజల అభిమానాన్ని చురగొనాలన్నారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి అందరం ఐక్యతగా పాటుపడదామని అన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధితోపాటు, పాత్రికేయూల సమస్యల పరిష్కారానికి నిరంతరం కలిసిమెలిసి ఉండి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

## గెలుపొందిన విజేతలకు బహుమతుల అందజేత
### – లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో



**బీర్కూర్ సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** శ్రీ నవ చైతన్య గణేష్ మండలి, బీర్కూర్ గణపతి మండపం వద్ద బీర్కూరు లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ వారి సహకారంతో సాంస్కృతిక కార్యక్రమాలు వ్యాసరచన,నృత్య పోటి, జీకే కాంపిటీషన్, డ్రాయింగ్ కాంపిటీషన్ సాంగ్స్ కాంపిటీషన్ నిర్వహించారు ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ సభ్యుల చేత బహుమతులు అందజేశారు బహుమతుల దాతగా వ్యవహరించిన లయన్స్ క్లబ్ సభ్యులకు శ్రీ నవచైతన్య గణేష్ మండలి వారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సితాలే రమేష్ ,సీనియర్ సభ్యులు మేకల విటల్ , %హీూ% రషీద్ , జోన్ చైర్మన్ కొట్టూరి సంతోష్ శ్రీ నవ చైతన్య గణేష్ మండలి గణేష్ మండలి సభ్యులు శ్రీకాంత్, యోగి నాగరాజు, తమ్మలి శ్రీనివాస్, ఉప్పు శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడిలో చైతన్య యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక



**కామారెడ్డి రూరల్ సెప్టెంబరు 07 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో చైతన్య యువజన సంఘము 80వ వార్షికోత్సవ కార్యవర్గం ఎన్నిక జరిగింది సంవత్సరం ఒకసారి ఎన్నిక జరుగుతుంది సంఘ సబ్యలు 30 సబ్యలు ఉన్నారు అందరూ కలసి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా చేశారు అధ్యక్షుడుగ లోకోటి ప్రశాంత్ ఉప అధ్యక్షుడు కాంచర్ల రాజశేఖర్ కార్యదర్శి లోకోటి ప్రశాంత్ కోశాధికారి కాంచర్ల శ్రీకాంత్ సలహాదారులు లోకోటి రాజశేఖర్ మనేటి ప్రతాప్ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భూమి పూజ



**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 7,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గ్రామం లో పది లక్షల ఎస్డీఎఫ్ నిధులతో సఖ్యత సంఘ భవనం కు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న మండల అధ్యక్షుడు సుంకెట రవి భూమి పూజ చేయడం జరిగింది నిధులు మంజూరు చేసిన ముత్యాల సునీల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు పడిగెల ప్రవీణ్,నూకల బుచ్చి మల్లయ్య,డాక్టర్ మురళి,నర్రా భూమేష్, ఎన్నెల దేవేందర్,కస్తూరి శ్రీనివాస్, తోపారాం శ్రీనివాస్,సక్కరం నారాయణ, శ్రీరాముల సుమన్, బైకాన్ మహేష్, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ఆదేశంతో
## పూసలతాండ రోడ్డుకు మరమ్మత్తులు




**సిరికొండ: సెప్టెంబర్, 7 (ప్రజా జ్యోతి)** భారీ వర్షాలకు కొట్టుకుపోయిన గడుకోలు నుండి పూసలతాండకు వెళ్లే రహదారికి ఆదివారం మరమ్మతులు చేశారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆదేశాలతో ఈ పనులు చేసినట్లు తెలిపారు. రోడ్డుకు మరమ్మత్తులు చేయడంతో తాండా ప్రజలు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి, భాస్కర్ రెడ్డి, నవీన్ రెడ్డి, బసంత్ రెడ్డి, రమేష్ రెడ్డి, తదితరులున్నారు.

### గణేష్ నిమజ్జనం
## సందర్భంగా ప్రత్యేక అంబులెన్స్ సేవలు



**రాజంపేట సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో గణనాథుడి నిమజ్జనం, శోభాయాత్ర కార్యక్రమాల సందర్భంగా వైద్య విభాగం ప్రత్యేక అంబులెన్స్ సేవలు అందించింది. శోభాయాత్రలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైన సందర్భంలో తక్షణ వైద్య సహాయం అందించేందుకు ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది సైతం సకాలంలో విధులు నిర్వహించగా, భక్తులు అధికారులు తీసుకున్న చర్యలను అభినందించారు.

### కేజీబీవీ శ్రీవాణికి
## జిల్లా ఉత్తమ అధికారి బహుమతి
### – పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య పెంపులో కృషికి గుర్తింపు




**రాజంపేట, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ప్రత్యేక అధికారి శ్రీవాణి జిల్లా ఉత్తమ ప్రత్యేక అధికారిగా ఎంపికయ్యారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య పెంపులో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ, “ఈ గుర్తింపు నాకు మరింత బాధ్యతను తెచ్చింది. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తాను” అని తెలిపారు.

## అంబర్పేట్ ఎమ్మెల్యేని కలిసిన సిపిఎం కార్యదర్శి



**భిక్కనూరు సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండలంలోని లక్ష్మీదేవిని పల్లి గ్రామానికి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొత్త నరసింహులు నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించడానికి వచ్చిన అంబర్పేట్ ఎమ్మెల్యే వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయనతో కొద్దిసేపు జిల్లా రాజకీయ పరిస్థితులను గురించి, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చ జరిగిందని, మరియు స్థానిక ఎన్నికల గురించి చర్చించడం జరిగిందని తెలిపారు.

## వైభవంగా రాజంపేటలో గణనాథుడి శోభాయాత్ర
### – గణేశుల ఊరేగింపు, మహిళల కోలాటాలు ఆకర్షణ









**రాజంపేట సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో గణనాథుడి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరులకు పదకొండు రోజులపాటు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆదివారం సాయంత్రం దేవుని చెరువులో నిమజ్జనార్థం విగ్నేశ్వరుడు బయలుదేరారు. ఈ సందర్భంగా రాజంపేట బస్టాండ్ నుండి అంబేద్కర్ కాలనీ, గాంధీ చౌరస్తా, చావిడి వెంకటేశ్వర దేవస్థానం వరకు ఊరేగింపు నిర్వహించగా, మార్గమధ్యంలో మహిళా భక్తులు కోలాటాలతో సందడి చేశారు. కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గ్రామంలోని పలు కాలనీలలో గణపయ్యల ఆధ్వర్యంలో ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ శోభాయాత్రలో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. భక్తులు భారీగా తరలి వచ్చి గణనాథుడి శోభాయాత్రను విజయవంతం చేశారు.

**భారీ బందోబస్తు:**

భిక్కనూర్ సీఐ సంపత్, రాజంపేట ఎస్సై దత్తాది గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు కఠినమైన బందోబస్తు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో సిబ్బందిని అప్రమత్తం చేశారు. విద్యుత్ శాఖ, వైద్యశాఖ, గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. అత్యవసర పరిస్థితుల కోసం 108 అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచారు. పోలీసుల కఠినమైన భద్రతా చర్యలు, అధికారుల సమన్వయం, ప్రజల సహకారం వల్ల శోభాయాత్ర శాంతియుతంగా, అంగరంగ వైభవంగా ముగిసింది.

## చిన్నారుల వినూత్న వినాయక నిమజ్జనం
### – తల్లిదండ్రుల సహకారం అవసరం





**రాజంపేట సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** సాధారణంగా వినాయక నిమజ్జనం అనగానే భారీ వాహనాలు, డీజేలు, బ్యాండ్ మేళాల మోతతో కూడిన ఊరేగింపులు గుర్తుకు వస్తాయి. అయితే రాజంపేట మండల కేంద్రంలోని చిన్నారులు మాత్రం వినూత్నంగా ఆలోచించారు. తాము ప్రతిష్టించి, 11 రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన గణనాథుడిని పెద్ద ఎత్తున కాకుండా సాదాసీదాగా కారులో ఎక్కించి నిమజ్జనం చేశారు. ఈ4 వినూత్న నిమజ్జనం వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియో చూసిన స్థానికులు చిన్నారులను అభినందిస్తూ మంచి ఆలోచన అని ప్రశంసిస్తున్నారు. పిల్లలు అలాంటి మంచి సంకల్పాలు, కొత్త ఆలోచనలు చేస్తే వాటిని తల్లిదండ్రులు ప్రోత్సహించడం ఎంతో అవసరమని పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

## విద్యార్థులతో ముచ్చటించిన మంత్రులు






**భిక్కనూరు సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని జంగంపల్లి లో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం ఇస్తున్నారా? అదేవిధంగా మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. పాఠ్యప్రణాళిక ఎక్కడి వరకు పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు. ఎప్పటి పని అప్పుడే పూర్తి చేసుకొని బుక్స్ క్లియర్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని విజయం దిశగా అడుగులు వేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలని, ముఖ్యంగా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. విద్యలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాతో సత్కరించడం జరిగింది.విద్యార్థులకు విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని. ఈ కార్యక్రమంలో ఏనుగు రవీందర్ రెడ్డి గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ దత్తగిరి
# మహారాజ్ 103వ జన్మదిన వేడుకలు

– ప్రతిఒక్కరూ భక్తి భావనతో భగవంతుని సేవ చేయాలి: ఆశ్రమ పీఠాధిపతుల సందేశం



**జహీరాబాద్, సెప్టెంబర్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ శ్రీదత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఆదివారం రోజున దత్తగిరి మారాజు 103వ జన్మదిన వేడుకలను భక్తులు వైభవంగా నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ మహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో శ్రీ దత్తగిరి మారాజు గారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదమంత్రోచ్చారణల మధ్య పండితులు మంగళహారతి మహా నైవేద్యం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధి పతులు అవధూతగిరి, సిద్దేశ్వరానందగిరి మాట్లాడుతూ %–% " మానవునిగా పుట్టిన ప్రతి ఒక్కరు భక్తిభావంతో ఉండి, సమాజానికి ఆధ్యాత్మిక శక్తినిచ్చే చింతన చేయాలని భక్తి మార్గంలో నడవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, అన్నపూర్ణ మాత నందినిశ్రీగిరిమాత, అర్చకులు శ్రీపాద స్వామి, చింటూ స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, బోయిని ఎల్లన్న హద్దునూర్ ఆశ్రమ సభ్యులు సంగారెడ్డి హైదరాబాద్ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీ పోచమ్మ ఆలయ కమిటీ ఏకగ్రీవం ఎన్నిక



**జహీరాబాద్, సెప్టెంబర్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్, నారాయణ నగర్, వెంకటరమణ కాలనీ వాసులు పోచమ్మ దేవాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆలయ అభివృద్ధి, సేవా కార్యక్రమాల దిశగా ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడు నల్లగొల్ల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి పబ్బతి రాకేష్, ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, శివ ముదిరాజ్, కోశాధికారి ముత్యాల మహేష్ లను ఏకగ్రీవంగా ఎంచుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని, ప్రజల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం నూతన కమిటీ సభ్యులు, మెంబర్స్, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి యువజన సంఘం
# గణేష్ శోభయాత్రలో లడ్డు వేలం పాట

– శ్రీ సాయి గణేష్ యువజన సంఘం లడ్డులు వేలం పాటలో సొంతం చేసుకున్న ప్రవీణ్ గౌడ్, మంచే సాయిలు

**సిర్గాపూర్ సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శనివారం రాత్రి శ్రీ సాయి యువజన సంఘం గణేష్ లడ్డులను వేలం పాటలు హొరా హొరిగా సాగి చివరకు మొదటి లడ్డు లక్ష రూపాయలకు వేలం పాట పాడి ప్రవీణ్ గౌడ్ సొంతం చేసుకున్నాడు. రెండవ లడ్డును 45 వేల రూపాయలకు మంచే సాయిలు వేలం పాట పాడి సొంతం చేసుకున్నారు. వేలం పాట అనంతరం శ్రీ సాయి గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి శోభాయాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నవ రాత్రులపాటు పూజలందుకున్న గణనాథుడు శనివారం రాత్రి విద్యుత్ కాంతుల మధ్య నిమజ్జనానికి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి గణేష్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బ గాంధీ బాలికల హాస్టల్‌లో నాల్గు ఖాళీ పోస్టులకు ఆహ్వానం



**సిర్గాపూర్ సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బ గాంధీ హాస్టల్ లో నాల్గు ఖాళీ పోస్టులు రాత్రి వచ్మెన్, అటెండర్, వంట, మరుగు దొడ్లను శుభ్రం చేసేవారు. ఈ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానమని ప్రిన్సిపాల్ సంతోషి కుమారి తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...అటెండర్, వచ్మెన్ పోస్టు కొరకు కనీస విద్య అర్హత 10వ తరగతి ఉండాలి వయసు 18 నుండి 45 సంవత్సరాల మహిళలు ఉండాలి. వంట చెయ్యడానికి వంట మనిషి అనుభవం కల వారు, మరుగు దొడ్లను శుభ్రం చేసేవారు కనీస విద్య అర్హత 7వ తరగతి చదివి, వయసు 18 నుండి 45 సంవత్సరాల ఉండాలి. వచ్మెన్ పోస్టుకు 10వ తరగతి చదివి, ఏదైనా సెక్యూరిటీ సంస్థ నుండి గుర్తింపు లభించి ఉండలన్నారు. ఈ పోస్టులకు మహిళలు ఈ నెల 10 తేదీ లోపు కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సంతోషి కుమారి తెలిపారు.

## సిఎంరాఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన
# నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

– కాంగ్రెస్ యువ నాయకుడు మల్లొడ్డి తుకారాం



**కల్హేర్. 7. సెప్టెంబర్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం ఖానాపూర్ కే గ్రామానికి చెందిన గైని సాయవ్వ. 72000 రూపాయలు జుమ్మా భానుచందర్. గొండ18000రూపాయలు ముఖ్యమంత్రి సహాయని ద్వారా మందిరైనటువంటి సీఎంఫర్ చెక్కులను పార్టీలకు అతీతంగా గొప్ప మనసుతో నిజమైన లబ్ది దారులకు అందించిన శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి మా గ్రామ ప్రజల తరుపున ధన్యవాదములు తెలుపుతున్నాను కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ తో పాటు.. మాజీ ఎంపీపీ అంతన్న గారి మల్లేశం. మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ యం. కృష్ణ ముదిరాజ్, మండల సీనియర్ నాయకులు మల్లొడ్డి తుకారం, బండారి సాయిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. సీనియర్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో ఘనంగా హిందు వాహిని గణేశ్ శోభాయాత్ర



**సిర్గాపూర్ సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఘనంగా హిందు వాహిని గణేశ్ నిమజ్జన అంగరంగ వైభావంగా వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. హిందు వాహిని గణేశ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి శోభాయాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నవ రాత్రులపాటు.పూజలందుకున్న గణనాథుడు శనివారం రాత్రి విద్యుత్ కాంతుల మధ్య నిమజ్జనానికి బయలుదేరారు. ఆట పాటలతో యువకుల కేరింతల మధ్య గణనాథుడి నిమజ్జనం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి అరుణ్ రాజ్ శేరికర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, బీజేపీ మండల యూత్ అధ్యక్షుడు యాదగిరి, ముదిరాజ్ గణేష్ మండలి కమిటీ సభ్యులు నరేష్, నవీన్, బాలు, బన్నీ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## సండే సరదాగా.. కోనేరులో సందడి సందడిగా



**అందోలు, సెప్టెంబర్07, (ప్రజా జ్యోతి):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భూగర్భ జలాలు పైకి ఉబికి వస్తున్నాయి. కన్సాన్ పల్లి గ్రామంలోని ఈశ్వరాలయం వద్ద గల పురాతన కోనేరు కు ఉన్న ఊటల దారలు పెరిగి, భావి నిండుకుంది. గతంలో ఎప్పుడు లేనంత నీరు బావిలోకి వచ్చి చేరింది. ఇటీవల కొందరు యువకులు ముందుకు వచ్చి బావిలోని పిచ్చి మొక్కలను తొలగించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లి నీటిని శుభ్రపరిచారు. బావి నిండుగా చూసేందుకు ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. ఆదివారం సెలవు రోజు కావడంతో గ్రామంలోని యువకులు బావి వద్దకు చేరుకొని సరదాగా స్నానాలు ఆచరించారు. బావి తెన్నలపై నుంచి దూకుతూ.. పోటా పోటీగా డైవ్ లు కొడుతూ.. ఉత్సాహభరితంగా గడిపారు. చిన్నారులు సైతం స్విమ్మింగ్ నేర్చుకునేందుకు ఆసక్తి కనబరచగా తగు జాగ్రత్తలు తీసుకుంటూ వారి తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఈత నేర్చుకునేందుకు సహకరించారు. రెట్టించిన ఉత్సాహంతో చిన్నారులు, యువకులు బావిలో స్విమ్మింగ్ చేస్తూ ఉంటే.. మరికొందరు స్విమ్మింగ్ చేస్తున్న దృశ్యాలను చూసేందుకు ఆసక్తి కనబరిచారు. స్విమ్మింగ్ చేసేవారు నీటిలో ప్రదర్శిస్తున్న స్విమ్మింగ్ లోని మెలకువలను భావి తిన్నలపై నుంచి చూస్తున్న వీక్షకులతో కోనేరు ప్రాంతమంతా సందడి సందడిగా మారింది.

## వంటేరును పరామర్శించిన భారస నాయకులు



**చిన్నకోడూరు సెప్టెంబర్ 07, (ప్రజా జ్యోతి)** భారస గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర ఎఫ్ డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తల్లి వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయమై జగదేవ్ పూర్ మండలం దౌలా పూర్ లోని ప్రతాప్ రెడ్డి స్వగృహంలో చిన్నకోదూర్ మండల గులాబీ పార్టీ నాయకులు వజ్రమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం ప్రతాప్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.సొసైటీ ఛైర్మన్ సదానందం,ఎఫ్ పి ఓ చైర్మన్ గడ్డం వెంకట్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు జేరిపోతుల శ్రీనివాస్, వైకుంఠం, మాజీ ఎంపీటీసీ బాలయ్య, నాయకులు బండి మల్లేశం,సుంచు ఎల్లయ్య తదితరులున్నారు.

# ఏబిసిడి వర్గీకరణను రద్దు చేయాలి

– నేడు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ముందు ధర్నా
– జీవో 99 ను రద్దు చేయాలి
– జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు



**దుబ్బాక, అక్బరుపేట్/భూంపల్లి ,సెప్టెంబర్ 07 ( ప్రజా జ్యోతి)** అన్నదమ్ముల ఉన్న మాల మాదిగలను విడదీసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పబ్బం గడుపుతున్నారని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు అన్నారు. ఆదివారం రోజున చిట్టపూర్ లో వారు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా నేడు ఎమ్మెల్యే ల క్యాంపు కార్యాలయం ముందు మాల మహానాడు నాయకులు జీవో 99 కు వ్యతిరేకంగా ధర్నాలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యేలు ఉంటే వారికి వినతిపత్రం అందజేయాలన్నారు . లేని పక్షంలో జీవో 99 కాపీలను తగలబెట్టాలని సూచించారు. మాల మహానాడు జాతి కోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం నాయకులు ర్యాకం రామస్వామి , ర్యాకం దాస్ ,కమాటం స్వామి ,కమాటం రవీందర్ చౌదం జీవన్ ,ప్రభాకర్ ,బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కో ఉద్యోగి - ఒక్కో మొక్క

– సిద్దిపేటలో ఉద్యోగులతో భారీ మెఘా ప్లాంటేషన్



**సిద్దిపేట, సెప్టెంబర్ 07, (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఒక్కో ఉద్యోగి %–% ఒక్కో మొక్క పేరుతో వినూత్న కార్యక్రమం సెప్టెంబర్ 9న మంగళవారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు.తల్లి పేరున ఒక మొక్క స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని మొత్తం 13,900 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఒక్కొక్కరు ఒక్కో మొక్కను నాటే విధంగా కార్యక్రమం రూపొందించినట్లు వివరించారు. భవిష్యత్ తరాల కోసం ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ హైమావతి స్పష్టం చేశారు. తల్లి పేరుతో నాటిన మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రతి ఉద్యోగి తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో ముందుగానే ప్రదేశాలను గుర్తించి గుంతలు తవ్వే పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత శాఖల అధికారులు కృషి చేస్తున్నారని వెల్లడించారు.

## శ్రీ రాచణ్ణ స్వామి వారి ఆలయ మూసివేత



**జహీరాబాద్, సెప్టెంబర్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ శ్రీ రాచణ్ణ స్వామి వారి దేవస్థానం బడంపేట గ్రామం కోహీర్ మండలం సంగారెడ్డి జిల్లాలో ఆదివారం ఉదయం స్వామి వారికి రుద్రాభి షేకం అమ్మ వారికి కుంకుమార్చన చేసి అన్నపూజ చేసి భక్తులకు తిర్థ ప్రసాదం భక్తులందరికీ వితరణ గావించి ఆదివారం రాత్రికి చంద్ర గ్రహణం ఉన్నందున మధ్యాహ్నం ఒంటిగంటకు ఆలయ అర్చకులు ఆలయ కార్య నిర్వహణాధికారి ఆలయ ద్వారాలు మూసి ద్వార బంధనం చేయడం జరిగింది. కావున భక్తులు సహకరించగలరు.

## పంచాయతీ కార్యదర్శుల
# పని ఒత్తిడి తగ్గించాలి

– సిద్దిపేటలో పంచాయతీ కార్యదర్శుల ఫోరం కార్యవర్గ సమావేశం



**సిద్దిపేట, సెప్టెంబర్ 07 ,(ప్రజా జ్యోతి)** పంచాయతీ కార్యదర్శులపై ఉన్న పని ఒత్తిడి, అధికారుల వేధింపులు తగ్గించాలని జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు లింగంపల్లి మురళి కోరారు. సిద్దిపేటలోని టీఎన్జీవోస్ భవన్ లో ఆదివారం జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు లింగంపల్లి మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోస్ మరియు %ు+జు–జీూజ% సిద్దిపేట జిల్లా చైర్మన్ గ్యాదరి పరమేశ్వర్, టీఎన్జీవోస్ జిల్లా సెక్రటరీ కోమండ్ల విక్రమ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సంధిల్ల బలరాం, జిల్లా ఫోరం సెక్రటరీ వికాస్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా నాయకులు నాగభూషణం, ప్రవీణ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ప్రశాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదించారు.గత 18 నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామ ఖర్చుల బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అకారణంగా విధించిన సస్పెన్షన్లు ఎత్తివేసి, బాధితులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఒక్కో కార్యదర్శికి రెండు గ్రామాలు కేటాయించడం సాధ్యంకాదని, ప్రతి గ్రామానికి ఒక్క కార్యదర్శి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పండుగల నిర్వహణ, పారిశుధ్య పనుల కోసం అవసరమైన నిధులు విడుదల చేయాలని తీర్మానించారు.ఈ సందర్భంలో ఫోరం నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న పంచాయతీ కార్యదర్శులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసి, అనవసర సస్పెన్షన్లు నిలిపివేయకపోతే పనులు చేయడం అసాధ్యం అవుతుంది అని తెలిపారు. ఫోరం నాయకులు ఈ సమస్యలను త్వరలోనే టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రశాంత వాతావరణంలో
# ముగిసిన వినాయక నిమజ్జనం



**సిద్దిపేట, సెప్టెంబర్ 07 , (ప్రజాజ్యోతి)** జిల్లా వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాల నడుమ ముగిశాయి. 11 రోజులపాటు భక్తిశ్రద్ధలతో సాగిన గణేష్ ఉత్సవాలు, శోభాయాత్రలతో నిమజ్జనం విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వినాయక నిమజ్జనం జరగడం పోలీసు శాఖతో పాటు అన్ని విభాగాల సమిష్టి కృషి ఫలితమని తెలిపారు.పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేసినందువల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని వివరించారు.గత 11 రోజులుగా 24 గంటలు విధులు నిర్వర్తించిన పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి వల్లే ఉత్సవాలు విజయవంతంగా ముగిసాయని అభినందించారు.ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను ముగించడంలో భాగస్వాములైన వినాయక మండపాల ఆర్గనైజర్లు, కమిటీ అధ్యక్షులు, హిందూ సంఘాల నాయకులు ప్రత్యేక అభినందనలకు పాత్రులని తెలిపారు. జిల్లా ప్రజల సహకారం, అధికారులు మరియు సిబ్బంది సమన్వయం వల్లే గణపతి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాగే అందరి సహకారంతో అన్ని పండుగలు శాంతి, సామరస్య వాతావరణంలో జరగాలి అని అన్నారు.పని ఒత్తిడి తగ్గించాలి

## ప్రజాపాలనలో డీకే తండాకు ఒక్క ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదు

– తెలంగాణ ఉద్యమకారులు బాలరాజ్ నాయక్



ధారూర్ సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి) : గిరిజనులకు న్యాయం జరగడం లేదు, ప్రజా పాలన కొనసాగు తుందని తెలంగాణ ఉద్యమకారులు బాలరాజ్ నాయక్ మండిపడ్డారు. మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ అనుబంధ గ్రామమైన డీకే తండాకు ప్రజా పాలనలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడం సిగ్గుచేటని దీన్నిబట్టి చూస్తే గిరిజనులపై ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలిసిపోతుందని అధికారులు చొరవ తీసుకొని డీకే తండాలో ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారులు బాలరాజు నాయక్,అన్నారు.

## కలెక్టరేట్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ వార్డు గ్రహీత టీచర్



మోమిన్ పేట్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి) : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో అగ్రగన్యగా పనిచేసిన ఉపాధ్యాయులను మేలుకొలపడం జరుగుతుందని మోమిన్పేట్ మండల రెవెన్యూ అధికారి అర్జి గోవర్ధన్ గౌడ్అన్నారు ఆదివారం కలెక్టరేట్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ వర్డ్ గ్రహీత వెంకటయ్య టీచర్ను అంతగిరిపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని వృత్తిలో పనిచేసే ఉపాధ్యాయుడు విద్యార్థులను భావి భారత పౌరులుగా తయారు చేయడం వారి అదృష్టం ఉపాధ్యాయుడు నిరంతరము విద్యార్థిగా పనిచేసినప్పుడే పిల్లలకు మంచి విద్యను అందించి విద్యార్థిని దిశలో తీసుకు వెళ్లడం ఎంతో ఘనమైనదని పేర్కొన్నారు ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసే ప్రతి ఉపాధ్యాయునికి విద్యార్థులు ఎంతో అభినందించడం ఆప్యాయత అనురాగాలు పెంచుకోవడం ఒక ఉపాధ్యాయునికి మాత్రమే ఉన్నదని తెలిపారు మంచి ఉపాధ్యాయుని పేరు తెచ్చుకోవాలంటే సామాన్యమైన పని కాదని అన్నారు విద్యార్థుల తో ఐక్యత భావం పెంచుకొని వారికి అందించే విద్యను సరియైన క్రమశిక్షణలో నేర్పడం ఉపాధ్యాయునికి మాత్రమే సాధ్యమని అన్నారు.

## బై బై గణేష





మోమిన్ పేట్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి) : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 11 రోజులు పూజలు అందుకున్న గణేశుడు శనివారం రాత్రి గంగమ్మ చెంతకు చేరాడు మోమిన్ పేట్ మండలంలోని చీమలదరి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించు కున్నాయి. ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హరీష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983లో బాలగంగాధర తిలక్ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా భారతీయుల ఐక్యత కోసం గణపతి ఉత్సవాలను ప్రారంభించడం జరిగిందన్నారు మన సనాతన ధర్మాన్ని సంస్కృతిని తెలిపే విధంగా గణపతి మండపాలను పెద్దిరిలో ఆధ్యాత్మికతను ఉట్టి పడే విధంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు మహిళలు యువకులు యువతి యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలంపాటలో లడ్డును బంటు హనుమంతు 27 వేలకు ,చాకలి అశోక్ 25 వేలకు, లడ్డు దక్కించుకున్నారు.

## గుంతలమయమైన రహదారులు ప్రజల ఆగ్రహం



మోమిన్ పేట్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి) : మోమిన్ పేట్ ప్రాంతంలోనిరహదారులు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడిన ప్రతిసారీ రోడ్లపై నీరు నిలిచిపోవడం వల్ల ప్రయాణం కష్టసాధ్యమవుతోంది. ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలు ఎదుర్కొంటున్నారు.

వర్షంలో మరింత దారుణంరోడ్లపై గుంతల్లో నీరు నిలిచిపోవడంతో చిన్న వాహనాలు ఇరుక్కుపోతున్నాయి. పాదచారులు కూడా సురక్షితంగా నడవలేని స్థితి నెలకొంది. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం :** ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతి ఏడాది ఇదే పరిస్థితి. మేము ప్రతిరోజూ ప్రమాద భయంతో ప్రయాణించాల్సి వస్తోంది" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల డిమాండ్ :** రహదారులను తక్షణం మరమ్మతు చేయకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు. వర్షాకాలం పూర్తయ్యేలోపే రహదారులను సరిచేయాలని వారు కోరుతున్నారు.

## రాజీవ్ గృహకల్పాలో మోగిన సంక్షేమ సంఘం ఎన్నికల నగారా





కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి) : జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలో స్థానిక సంక్షేమ సంఘం ఎన్నికల నగారా మోగింది. అందులో భాగంగా ఈ నెల 7,8 తేదీల్లో నామినేషన్ల దాఖలు, 9వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ, 14వ తేదీన ఎన్నికల ప్రక్రియ, గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుంది. అందులో భాగంగా సంక్షేమ సంఘం ఎన్నికలకు సంబంధించి ఆదివారం నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. భాగంగా ఆదివారం స్థానిక నివాసి తల్లోజు శ్రీనివాస్ ఆచారి అధ్యక్ష పదవికి,లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి పద వికి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... సంక్షేమ సంఘం ఎన్నికల్లో స్థానిక కాలనీ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధానంగా రాజీవ్ గృహకల్ప సముదాయంలో చాలకాలంగా నెలకొన్న నీటి సమస్యను పరిష్కారించి ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నెలరోజుల్లోపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. దాంతో పాటు కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, విద్యుత్ వీధిదీపాల సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని అన్నారు. అంతేకాకుండా ఆలయాల అభివృద్ధి, ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ ఇచ్చిన హామీలను ఆరు నెలల్లో పరిష్కరించని యెడల స్వచ్ఛందంగా అధ్యక్ష, కార్యదర్శుల పదవికి రాజీనామా చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. కాబట్టి నమ్మకంతో తమ క్యాడర్ని గెలిపించాలని కాలనీ ప్రజలను అభ్యర్థించారు.

## వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో పెన్షన్ పెంపుకై మహా గర్జన సన్నాహక సదస్సు







శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి) : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పటాన్ చెరువు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ, ఆర్.సి పురం మండలం, కొల్లూరు గ్రామంలోని బిఆర్జే ఫంక్షన్ హాల్లో వికలాంగులు, వృద్ధుల వితంతువుల మహా గర్జన సన్నాహక సదస్సు నిర్వహించడం జరిగింది. వికలాంగులకు 6 వేలు పెన్షన్, చేయూత పెన్షన్ దారులకు 4 వేలు పెంచుతామని ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టి, మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేసారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా గుండె జబ్బు పిల్లల ప్రాణదాత, వికలాంగుల ఆత్మ బంధువు, వృద్ధులు, వితంతువుల పెద్ద కొడుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వై ప్రమోద్ మాదిగ, అధ్యక్షుడు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, కొల్లూరు గ్రామ్మ వివేక్ రాజు మాదిగ, ఇంచార్జి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి & ఎంఎస్పి, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఉన్న వికలాంగులు,చేయూత పెన్షన్ దారులు,ఒంటరి మహిళలు, పెన్షన్ పెంపుకై వేలాదిగా తరలి వచ్చారు.

## మైలార్దేవుపల్లి డివిజన్ టాటా నగర్లో అగ్ని ప్రమాదం

- ప్లాస్టిక్ గోడౌన్లో ఒక్కసారిగా ఎగిసిపడ్డ మంటలు
- దట్టమైన పొగలు రావడంతో భయాందోళనకు గురైన స్థానికులు
- మంటలను రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అగ్నిమాపక సిబ్బంది





రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి) : ఓ ప్లాస్టిక్ గోడౌన్లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి దట్టమైన పొగ వ్యాపించిన ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టాటా నగర్లో చోటు చేసుకుంది. టాటా నగర్ లోని పాడు పడ్డ ప్లాస్టిక్ గోడౌన్లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో దట్టమైన పొగ వ్యాపించాయి. దీంతో స్థానికులు తీవ్ర ఆందోళన గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని టాటా నగర్ లో ఓ ప్లాస్టిక్ గోడౌన్లో అగ్నిప్రమాదం జరిగిందని సమాచారం రావడంతో వెంటనే రాజేంద్రనగర్ ఫైర్ సిబ్బంది, చంద్రాయన్ గుట్ట ఫైర్ సిబ్బంది రెండు ఫైరింగ్ ఇంజన్లతో మంటలను అదుపు చేయడం జరిగిందన్నారు. ఆదివారం కావడంతో ఆ ప్లాస్టిక్ గోడౌన్లో కూడా ఎవరు మనుషులు లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పిందన్నారు. గత కొంతకాలంగా ఈ ప్లాస్టిక్ కూడా బందు చేశారని యజమాని తెలిపారు అన్నారు. గోడౌన్ లో ఉన్న ప్లాస్టిక్ మొదీ సరుకు అంత కాలిపోయిందని అన్నారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని ఆస్తి నష్టం మాత్రమే జరిగిందన్నారు. ఈ అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



## మంచోళ్లకు ఇంతటి సావా

- కుటుంబ కలహాలతో వృద్ధ దంపతుల ఆత్మహత్య,
- యాలాల్ మండలంలో కలకలం





యాలాల్ సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి) : భూమి మీద మంచోళ్లకే చెడ్డ సావొస్తుంది వికారాబాద్ జిల్లా యాలాల్ మండలంలోని రస్నాం లోని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఆ గ్రామంలో ఓ వృద్ధ దంపతు లు ఆత్మహత్యకు పాలుపడడమే ఈ చర్చకు కారణం ఆ ఊరిలో మంచి పేరు ప్రతిష్టలు కలిగిన దంపతులు ఆత్మహత్యకు పాల్పడడం కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన ప్రాథమిక సమాచారం మేరకు గ్రామానికి చెందిన మంచపల్లి శ్రీనివాస్ రెడ్డి.(60) భాగ్యమ్మ(55) దంపతులు లేకి ఇద్దరి కుమారులు కరుణాకర్ రెడ్డి. దయాకర్ రెడ్డి.లు ఉన్నారు కుమారులకు ఇద్దరి పెళ్లిళ్లు కాలేదు వీరికి ఐదు ఎకరాల అస్సైన్ భూమి రెండు ఎకరాల పట్టా భూమి ఉండేది కొన్ని నెలల క్రితం రెండు ఎకరాల భూమిని అమ్మేశారు.ఇందులో కొంత డబ్బు నుంచి పెద్ద కుమారుడు వేరే ఊర్లో చిన్న వ్యాపారం చేస్తున్నారు. చిన్న కుమారుడు తల్లి తండ్రుల వద్దే ఉంటున్నాడు. కుటుంబంలో గొడవలు జరుగుతుండేవని గ్రామస్తులు చెబుతున్నారు.ఈ గొడవల వల్ల మనస్తాపం చెంది ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.కాగా శనివారం రాత్రి కూడా ఇంట్లో గొడవ జరిగిందని సమాచారం ఆదివారం శ్రీనివాస్ రెడ్డి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డగా అతని భార్య సమీపంలోనే కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్టు వెలుగులోకి వచ్చింది. గ్రామంలో ఉన్నంతలో శ్రీనివాస్ రెడ్డి భాగ్యమ్మలు మంచిగానే బతికారు.శ్రీనివాస్ రెడ్డి తండ్రి భీమ్ రెడ్డి పూర్వంలో ఉమ్మడి రాస్నం గ్రామానికి ఉప సర్పంచ్గా పనిచేశారని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు.ఇంత మంచిగా బతికినా దంపతులు ఆత్మహత్యకు పాల్పడడం కలకలం రేపింది.ఈ సంఘటన గ్రామంలో తీవ్ర విషాదం నింపింది మరోవైపు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.అయితే దంపతులు ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియ రాలేదు.

## మోత్కూర్ గ్రామ ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఎన్నిక





దోమ సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని ముదిరాజులు గ్రామ శివారులోని లూనార్ గార్డెన్లో ఆదివారం నాడు సమావేశం కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నియోజకవర్గ ముదిరాజ్ సంఘం సభ్యుల సమక్షంలో మోత్కూర్ గ్రామ నూతన ముదిరాజ్ సంఘం కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కొత్తపేట రామచేందర్, ఉపాధ్యక్షులు సవ్వర జనార్దన్, ఉస్మానాయి కృష్ణయ్య ప్రధాన కార్యదర్శిగా గోపాల్ గొకు కార్యదర్శులుగా గూళ్ళ రాములు, ఎడ్ల రాములు, కోశాధికారిగా జీడి చెన్నయ్య కార్యవర్గ సభ్యులుగా పాలేపల్లి యాదయ్య, సంపతి చెన్నయ్య, గొడుగోని పల్లి యాదయ్య, మడుగు మల్లేష్(ఫొటోగ్రాఫర్), బోయిని కృష్ణయ్య, మోడెగల చిన్న నరసింహులు సోషల్ మీడియా కన్వీనర్ సైదుగారి శివకుమార్ సలహాదారులు కొత్తపేట రామకృష్ణ ధనేశ్వర్, గిరిగిరి కేశవులు, కొత్తపేట ఆనంద్, జీడి శంకరయ్య సంపల్లి వెంకటయ్యలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని శాలువా, కండువా పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ యొక్క కమిటీ కాలపరిమితి 2 సంవత్సరాలు ఉంటుందని, ఈ కమిటీ సభ్యులు ముదిరాజ్ సంఘానికి సంబంధించినటువంటి అన్ని కార్యక్రమాలు ఈ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలియజేశారు. అదేవిధంగా మోత్కూర్ మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని చెరువులు,కుంటలను చేపల విడుదలకు 2 సంవత్సరాల కాలానికి వేలం వేయడం జరిగింది.ఈ సందర్భంగా రామకృష్ణ ధనేశ్వర్ మాట్లాడుతూ.. ముదిరాజులు అందరూ ఐక్యత తో ఉండి తమ హక్కులను సాధించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ముదిరాజులకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక ఎమ్మెల్యే డాటి.రామ్మోహన్ రెడ్డి ముదిరాజ్ భవన నిర్మాణానికి 1 ఎకరం భూమిని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందు ముదిరాజ్, జి.మొగులయ్య, లింగయ్య, గుర్రప్ప, జి.కృష్ణయ్య, రవికుమార్, చంద్రకాంత్, కిరణ్ ఎస్ మల్లేశం,ఎం మల్లేష్, డి.మొగులయ్య, విఠలయ్య, రమేష్, నరేష్ మరియు గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ పార్కుకు ప్రహరీగోడ నిర్మాణం చేపట్టాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వినతి



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి) : 132 – జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్ నగర్ ఫేజ్ – 3 సంక్షేమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని పార్కుకు ప్రహరీ గోడ నిర్మించ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ..అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని జీహెచ్ఎంసీ పరిధిలో అనేక కాలనీలలో పార్కులను అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా మరెన్ని పార్కులను అభివృద్ధి పరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ ఫేజ్ – 3 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, కోశాధికారి సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు సుధాకర్, మాల్లాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సిలర్ సోమ్లు నాయక్ జన్మదిన వేడుకలు..!



నందిగామ, సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి) : కొత్తూర్ మున్సిపాలిటీలోని 4వ వార్డు కౌన్సిలర్ సోమ్లు నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ మాదారం నరసింహ, మాజీ ఎంపీటీసీ మాదారం కృష్ణ గౌడ్, జాండగూడెం శ్రీనివాస్ గౌడ్, జనార్దన్ రెడ్డి, మాదారం పరంధాములు, యాసిన్, లచ్చు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోండి

– చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం



చేవెళ్ల సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి) : లోక్ అదాలత్ ను వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం సూచించారు. ఆదివారం ట్రాఫిక్ సిఐ వెంకటేశం పత్రిక ప్రకటన విడుదల చేశారు. లోక్ అదాలత్ చేవెళ్ల కోర్టు సముదాయంలో 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో ప్రధానంగా డ్రంక్ అండ్ డ్రైవ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడిన వారు సంబంధిత పత్రాలతో (ఆధార్ ఆర్సీ డ్రైవింగ్ లైసెన్స్) చెవిలో ట్రాఫిక్ పోలీస్ నందు వెంటనే సంప్రదించాలని సూచించారు. ఇట్టి మెగా లోక్ అదాలత్ నందు తక్కువ జరిమానాతో సంబంధిత కేసులను పరిష్కరించబడతాయని వారు వెల్లడించారు. పూర్తి సమాచారం కొరకు కోర్టు పోలీస్ జంగయ్య 9963295757 9490611410 9490617461 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ సిఐ వెంకటేశం సూచించారు.

## ప్రభుత్వం 99 జీవోని వెంటనే సవరించేలా చూడాలి



కుల్కచర్ల మండల్ (ప్రజాజ్యోతి) సెప్టెం బర్ 07 : వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణలో భాగంగా గ్రూప్ 3లో ఉన్న మాల 26 అనుబంధ కులాలకు రోస్టర్ విధానంలో మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షులు కే.అంతారం రాములు తెలుపడం జరిగింది వర్గీకరణ విషయంలో చూపిన జీవో నెంబర్ 99 సవరించాలని జాతీయ మాల మహానాడు ఇచ్చిన పిలుపు మేరకు వికారాబాద్ జిల్లాలో నాలుగు నియోజక వర్గాలు వికారాబాద్, పరిగి,కొడంగల్,తాండూర్ ఎమ్మెల్యే కార్యాలయ లలో నిరసన తెలియడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చౌడాపూర్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు కడుమూరు రాజు జిల్లా అధికార ప్రతినిధి ఆర్ రాములు జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్రీనివాస్ పరిగి నియోజకవర్గ మాల మానాదు నాయకులు యాదయ్య శీను పుల శీను మరియు కొత్తపల్లి కావాలి కృష్ణయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## నాగసముందర్ ఎంపిటీసీగా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

– గండికోట సర్వేశం



ధారూర్ సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి) : ఎంపీటీసీ ఎన్నికలలో నాగసముందర్ ఎంపీటీసీగా ప్రజలు అవకాశం కలిపిస్తే గ్రామాన్ని అనుబంధ గ్రామం అల్లాపూర్ ను అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని గండికోట సర్వేశం,ఆదివారం అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఉద్యమంలో పాల్గొన్నానని గ్రామంలో అందరిని కలుపుకొని పోయినట్లు గ్రామంలో చేయవలసిన పనులపై మంచి అవగాహన ఉన్న సీనియర్ నాయకుడు మంచి మనస్తత్వం ఉన్న సీనియర్ నాయకునికి గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే తప్పకుండా ఎంపిటిసిగా పోటీ చేస్తానని ప్రజలు అవకాశం ఇస్తే అందరికి అందుబాటులో ఉండి సేవలు చేస్తానని ఆయన తెలిపారు.

## సూర్య దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల టౌన్, సెప్టెంబర్07,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలో చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య దనవంతరి దేవాలయం లో 2025సెప్టెంబర్ 7 ఆదివారం (భానువాసరే ) భాద్రపద మాసం శుక్ల పక్షం, పూర్ణిమ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ



సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజుఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది పౌర్ణమిపర్వదినంపురస్కరించుకొని శ్రీసూర్యధన్వంతరిదేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవనిర్వహించడంజరిపారు ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, నాయిని విద్యాసాగర్ రావు,వడ్ల గట్ట శంకర్, భారతాల రాజసాగర్,పెద్దిశ్రీనివాస్,రాజేష్,ధనూరి సాయికృష్ణ, చెన్నూరి శ్రీధర్, సత్యనారాయణ మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు పట్టణ అధ్యక్షుడిగా సునీల్

చొప్పదండి, సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణ మాలమహానాడు అధ్యక్షుడిగా సంబోజీ సునీల్ నియామకం అయ్యారు. మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్



ఆదేశాల మేరకు జిల్లా శాఖ అధ్యక్షుడు కాడ శంకర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సంబోజి సునీల్ మాట్లాడుతూ మాల కులసమస్యలపై ప్రశ్నిస్తానని, రాజకీయాల్లో మాల యువతీ, యువకులను ప్రోత్సహిస్తానని అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమన్వయంతో నిర్వర్తిస్తానని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్చార్జి కునమల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం**

**నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల సాయం అందిస్తాం**

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ – 06 (ప్రజా జ్యోతి )
మిడ్ మానేర్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులు 1550 మందికి ప్రత్యేక ప్యాకేజి కింద ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఆదివారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీదర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రులు ఈ ప్రాంత అభివృద్ధికి మద్దతుగా నిలుస్తున్నారని వివరించారు. రూ.240 కోట్లతో ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇల్లు మంజూరు చేశామని వెల్లడించారు. ప్రత్యేక ప్యాకెజి కింద ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇళ్ళు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అందరికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల వయసు దాటిన వారి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్ నిర్మాణములో నిర్వాసితులైన 9 గ్రామాలలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా 1,550 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశామని, ఒక్కో ఇంటికి రూ. ఐదు లక్షల చొప్పున లబ్ధి చేకూరనున్నదని తెలిపారు. గత మే మాసములో దాదాపు 389, ప్రత్యేక కోటా కింద 950, ప్రస్తుతం 1550 తో కలిపి 2889 ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని విప్ వెల్లడించారు.అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇది నిరంతర ప్రక్రియనే స్పష్టం చేశారు. అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని, అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నాలుగు విడతల్లో రూపాయల 5 లక్షల సాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సింగిల్ విండో రేగులపటి కృష్ణ దేవరాయలు, హౌసింగ్ శాఖ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, వేములవాడ తహసీల్దార్ విజయ్ ప్రకాష్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్ర తదితరులు పాల్గొన్నారు.



## ఆలోచనలే ఆత్మశక్తి, సనాతన ధర్మం చూపిన మహోన్నత సత్యం

### మనసు ఏ దిశగా పరిగెడితే, జీవితం ఆ దిశగానే సాగుతుంది!

గోల్లపల్లి, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)

మనిషి జీవితం అనేది అతని ఆలోచనల ప్రతిబింబం మనం ఎలాగు ఆలోచిస్తామో మన జీవితం కూడా అచ్చం అలాగే మలచబడుతుంది సనాతన ధర్మంలో ఆలోచనలకు ఇచ్చిన ప్రాధాన్యత అపారం ఉపనిషత్తులు, గీత, వేదాలు అన్నీ మనకు స్పష్టంగా చెప్పిన సందేశం ఏమిటంటే మనస్సే కారణం మన బంధానికి మన విముక్తికి కూడా
మనస్సులో పుట్టిన ప్రతి ఆలోచన శక్తివంతమైన విత్తనం ఆ విత్తనమే మన భవిష్యత్తు వృక్షాన్ని పెంచుతుంది మంచి ఆలోచన అనేది పుష్పాన్ని ఇచ్చే విత్తనం చెడు ఆలోచన అనేది ముళ్లను ఇచ్చే విత్తనం కాబట్టి సనాతన ధర్మం మనకిచ్చిన గొప్ప పాఠం మన ఆలోచనలను మనం నియంత్రించుకోవడంమనిషికి విచక్షణా జ్ఞానం ఉన్నది కాబట్టి అతను తన ఆలోచనలను ఎంచుకోవచ్చు జంతువులకు ఆలోచించే సామర్థ్యం పరిమితం కానీ మనిషి మాత్రం దేవుడిచ్చిన వరంగా స్వేచ్ఛా సంకల్పం పొందాడు అదే కారణంగా మనం ఎలా ఆలోచిస్తామో మనం ఎలాంటి మనుషులమవుతామో అది నిర్ణయించబడుతుంది
భగవద్గీతలో శ్రీకృష్ణుడు స్పష్టంగా చెప్పారు యథా భావిస్తే తథా భవతి అంటే మనం ఎలాగు ఆలోచిస్తామో మనం అలా అవుతాం ధ్యానంలో మునిగిన మనిషి పరమాత్మస్వరూపుడు అవుతాడు లోభం ద్వేషం, హింస వంటి ఆలోచనలతో జీవించినవాడు అంధకారంలో పడతాడు అందుకే ఋషులు మనకు ఎప్పుడూ శుభాశయాలతో సత్యనిష్ఠతో ధర్మబద్ధమైన ఆలోచనలతో ఉండమని బోధించారు
ఆలోచనలే ఆత్మశక్తి మన మనస్సు శుభ్రంగా ఉంటే మన శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది మన మనస్సు దుష్ట ఆలోచనలతో నిండితే, మనకు రోగాలు, బాధలు వెంటాడతాయి ఇది కేవలం ఆధ్యాత్మిక సత్యమే కాదు, శాస్త్రీయ సత్యం కూడా నేటి వైద్య శాస్త్రం చెబుతున్నది మైండ్ ఇస్ పవర్‌ఫుల్ హీలర్ అంటే మనసు



సరిగా ఉంటే శరీరం కూడా సరిగా ఉంటుంది అందుకే సనాతన ధర్మం మనకు ఇచ్చిన మార్గదర్శకం ఏమిటంటే సత్సంగం చేసుకోవాలి, మంచి మనుషుల సహవాసం కలిగి ఉండాలి. సత్భావనలు పెంచుకోవాలి, ఎప్పుడూ శుభకార్యాలనే ఆలోచించాలి సత్సంకల్పంతో నడవాలి, మనం ఎంచుకునే ఆలోచనలే మన గమ్యాన్ని నిర్మిస్తాయి.
ఆలోచనలు లేని మనిషి అసలే ఉండడు. కానీ ఆలోచనల దిశే ముఖ్యం ధర్మమార్గంలో ఆలోచిస్తే మనిషి దేవతత్వాన్ని పొందుతాడు. అధర్మమార్గంలో ఆలోచిస్తే అసురత్వాన్ని పొందుతాడు కాబట్టి మనం ఎంచుకోవలసింది శుభమైన, సానుకూలమైన ఆలోచనలు. అదే మన సనాతన ధర్మ బోధ
మన ఆలోచనలే మన భవిష్యత్తు మనం ఆలోచనలను ఎంచుకునే శక్తి కలిగి ఉన్నాము. ఆ శక్తిని సనాతన ధర్మం చూపిన విధంగా శుభమార్గంలో ఉపయోగిస్తే, జీవితం యోగక్షేమాలతో నిండి ఉంటుంది.

అనంతుల భూమయ్య
సామాజిక కార్యకర్త,
మానసిక కౌన్సిలర్
సనాతన ధర్మ విశ్వాసి,
ప్రజా సేవకుడు %-% గోల్లపల్లి

## జీఎస్టీ పన్నుల భారం తగ్గింపు పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు

- **ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం**
- **ప్రజలకు భారీ ఊరట కలిగించే నిర్ణయం మోడీ ప్రభుత్వం తీసుకుంది**
- **బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్**

చొప్పదండి, సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి): నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల బిజెపి శ్రేణులు సంబరాలు చేపట్టారు. చొప్పదండి మండల శాఖ అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో ఆర్నకొండ లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకునిముందుకెళ్తోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు. దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని, పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు.
కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు.. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు.
దసరా %-% బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ ఇచ్చారని , పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం హర్షనీయమన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని , పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యం గా పనిచేస్తుందన్నారు. ఇంటి కి అవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్ ఇలా అనేక నిత్యవసర వస్తువులన్నింటినీ 18 శాతంనుంచి కేవలం 5 శాతం కి తగ్గించడం శుభపరిణామం అన్నారు. దీంతో రోజువారీ అవసరాలపై ప్రజలకు భారీ ఉపశమనంలభించనుందన్నారు. సెప్టెంబర్ 22 నుంచి నూతన జీఎస్టీ అమల్లోకి రానుందనన్నారు. రాబోయే దసరా దీపావళి పండుగకు మిఠాయిలు, బట్టలు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్ ఇవన్నీ ఇక మరింత చౌకగా లభించనున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ నిజాయితీ గల పాలన వల్లే ఇది సాధ్యమని, మహిళలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు అందరికీ లాభం జరగనుందని తెలిపారు.
ముఖ్యంగా ఆరోగ్యరంగానికి భారీ ఊరట లభించనుందని, ఆరోగ్య రంగంలో పేదలకు పెద్ద ఊరట కలిగించేలా జీఎస్టీ లో నిర్ణయాలు తీసుకున్నారని , హెల్త్ సెక్టార్ అవసరమయ్యే మందులు, పాలసీలు చాలా చౌక ధరలకే లభించనున్నాయన్నారు. ఇందులో ముఖ్యంగా హెల్త్ , లైఫ్ ఇన్స్యూరెన్స్ పై జీఎస్టీ 18 శాతం నుంచి నిల్ కి తీసుకువచ్చారని , ఇది గొప్ప పరిణామమన్నారు.
రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది మోదీప్రభుత్వమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయాలు రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేలా అనేక సంక్షేమ పథకాల తో లబ్ధి చేకూరేలా ఉన్నాయన్నారు. ఇప్పుడు వ్యవసాయ యంత్రాలు, కోత, విత్తనాల పరికరాలు ,ఇవన్నీ 12 శాతం నుంచి 5 శాతం కి తగించిందన్నారు. రైతు ఖర్చులు తగ్గి ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగేపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించే మోదీ ప్రభుత్వ సంకల్పం తో ముందుకు కొనసాగుతుందని తెలిపారు. మ్యాప్స్, పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్సిల్స్, ఎరైజర్స్ ఇటువంటివన్నింటిపై జీఎస్టీ మినహాయింపు లభించిందని తెలిపారు.విద్యార్థులపై భారమయ్యే పన్నులు తగ్గించి, విద్య ఖర్చులు తక్కువ చేశారన్నారు. మధ్యతరగతి కుటుంబాల కలల వాహనాలు ఇప్పుడు మరింత అందుబాటులో ఉండేలా సామాన్యుడి కలల వాహనాలు ఇక మరింత తక్కువ ధరకు లభించనున్నాయన్నారు.




పెట్రోల్, డీజిల్ హైబ్రిడ్ కార్లపై , త్రిచక్ర వాహనాలు , బైకులు , సరుకు వాహనాలు ల జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతం కు తగ్గించారనన్నారు. ఎలక్ట్రానిక్స్ వస్తువులు పరికరాలుమరింత చౌకగా లభించనున్నాయన్నారు.
ఇంటి సదుపాయాలు తక్కువ ధరలో అందేలా మోదీ ప్రభుత్వం జీఎస్టీ లో పెనుమార్పులు మార్పులు చేసిందన్నారు. ప్రాసెస్ రిఫార్మ్స్ %-%ఎంఎస్ఎంఈ కి పెద్ద వరం లాంటిదని , ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ 3 రోజుల్లో జరగనుందని, సులభమైన రీఫండ్ సిస్టమ్, జీరో రేటెడ్ సప్లైలు జరిగి చిన్న వ్యాపారాలు,ఎంఎస్ఎంఈ కి భారీగా ప్రయోజనం జరగనుందన్నారు. మోదీ పాలనలో ధరల భారం నుంచి ఉపశమనం లభించి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. నీతి గల, నిజాయితీ గల మోదీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలపై పన్నుల భారం భారీగా తగ్గిందని, వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా నిర్ణయాలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి బిజెపి మండల శాఖ పక్షాన ధన్యవాదాలుతెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. అటు తెలంగాణలోనూ, ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై ట్యాక్స్‌లు విపరీతంగా వేస్తున్నారన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, ఇంధన ధరలు పెంపు, మద్యం ధరలు పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు, బస్సు చార్జీలు పెంపుఇలా అన్నీ సామాన్యుడి జీవితాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదనీ, పరిశ్రమలు కుదేలవుతున్నాయనీ, , రైతులు%-%ఉద్యోగులు నిరాశ చెందుతున్నారనివిమర్శించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, బిజెపి మాజీ మండలధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, బైరగోని గిట్టు గౌడ్, ఊకంటి నరసింహారెడ్డి, రామగిరి శ్రీనివాస్, పెద్ది వీరేశం, ఎడ్ల సురేష్, దామెర మధుసూదన్ రెడ్డి, జక్కుల అంజయ్య, సాదుల రమేష్ ,కుక్కల అంజయ్య, దయ్యాల శేఖర్, దామెర హరినాథ్ రెడ్డి, గంటల రామచంద్ర రెడ్డి, గంగారెడ్డి, గుంట ఐలయ్య, మడ్డి పరుశు రాములు, చొప్పదండి సురేష్, తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తరం తరాల అనుబంధానికి వేదికగా మారిన జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్"

జగిత్యాల టౌన్, సెప్టెంబర్07, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణం లోనీ జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్ లో గ్రాండ్ పేరెంట్స్ డేను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు నర్సరీ విద్యార్థుల అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు అందరూ ఒకేచోట చేరుకొని అనాదోస్తావల్తో పాల్గొని పిల్లలతో మధురక్షణాలనుగడిపారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం పెద్దల కోసం ఆటల కార్యక్రమాలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఆటలలో పాల్గొన్న అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు ఆనందోత్సాహంతో బాల్యంలోకి వెళ్లినట్టుగాఅనుభూతి పొందారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలతో గడపడం ఈ తరం పిల్లలకు అత్యంత అవసరం టెక్నాలజీ యుగంలో పెద్దల సాన్నిధ్యం పిల్లలలో విలువలు క్రమశిక్షణ, ఓర్పు, గౌరవం వంటి గుణాలను పెంపొందిస్తుంది. నేను చిన్నప్పుడు నా అమ్మమ్మ, తాతయ్యల దగ్గర గడిపిన రోజులు నా జీవితానికి గొప్ప పాఠశాలలాంటివి వారి ప్రేమ అనుభవం సలహాలు పిల్లలకు అమూల్యమైన ఆస్తి అని తెలిపారు.అలాగే పాఠశాల డైరెక్టర్ హరిచరన్ రావు మాట్లాడుతూ అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు కుటుంబానికి ఆధ్యాత్మిక బలం, సాంప్రదాయాల వారసులు వారితో సమయం గడపడం పిల్లలకు అదృష్టం, పెద్దలకు ఆనందం అని పేర్కొన్నారు కార్యక్రమాలు, ఆటలు ప్రదర్శించగా, "వృద్ధాశ్రమం" అనే అంశంపై నాటిక అందరినీ ఆలోచనలో ముంచెత్తింది. వృద్ధులను గౌరవించాలి, వారిని వృద్ధాశ్రమాల్లో కాకుండా మన ఇళ్లలోనే




కార్యక్రమంలో పాల్గొన్న అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు మాట్లాడుతూ "మనవళ్లతో ఇలాంటి వేడుకలు మాకు సరికొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయి మా అనుభవాలను పంచుకునే అవకాశం కల్పించిన పాఠశాల యజమనానికి కృతజ్ఞతలు అని తెలిపారు
చివరగా, విద్యార్థులు సాంస్కృతిక ఆదరాభిమానాలతో చూసుకోవాలి అనే సందేశం ఆ నాటిక ద్వారా స్పష్టంగా తెలియజేయబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- జిల్లా హాస్పిటల్ లో ఆకస్మిక తనిఖీ
- సేవలపై రోగులతో ఆరా

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ – 07( ప్రజా జ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డిస్ట్రిక్ట్ హాస్పిటల్ లో ఆదివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా ఎమర్జెన్సీ, ఐసీయూ, మెటర్నిటీ, ఆర్థోపెడిక్, మేల్ వార్డుల్లో అందిస్తున్న సేవలను పరిశీలించారు.అనంతరం పలువురు రోగులతో మాట్లాడారు. ఏ అనారోగ్య సమస్యతో ఆసుపత్రికి వచ్చారని, ఇక్కడ సేవలు ఎలా అందుతున్నాయో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రతి రోగికి ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. తంగళ్ళపల్లి మండలం గండిలచ్చపేట గ్రామంలో ఫీవర్ సర్వే చేయాలని జిల్లా వైద్యాధికారి రజితను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి సెప్టెంబర్07(ప్రజా జ్యోతి)

పట్టణంలోని తోట వెంకట్రావు వీధిలో కాకర్లపల్లి రోడ్డు లోగల హరివిల్లు ఫ్లెక్సీ సెంటర్ యజమానులు సత్యనారాయణ,రమణ వారి ముద్దుల మనవరాలు బారసాల వేడుకలను ఆదివారం ఏర్పాటు



చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారిని ఎత్తుకొని ఆశీర్వదించినారు. ఆమె వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, తోట సుజలా రాణి,సుధీర్,సుజాత,హారికా కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ

### వేడుకలకు తోటి వారికి సాయం చేద్దాం
### జర్నలిస్ట్, కిరణ్ ఫ్లెక్స్ అధినేత విజ్జిగిరి రాజా కిరణ్

భద్రాచలం టౌన్ సెప్టెంబర్ 7(ప్రజాజ్యోతి)

పుట్టినరోజు, పెళ్లిరోజు ఇతర శుభకార్యాలకు ఉన్నదాంట్లో మన పక్క వారికి కొంత సాయం చేద్దాం అని జర్నలిస్ట్, కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ అధినేత విజ్జిగిరి రాజా కిరణ్ అన్నారు. ఆదివారం ఆయన జన్మదినం సందర్భంగా కదలి సూరమ్మ, నకిరికంటి కుమారి, అడపా మల్లిక అనే నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీలు చొప్పున మొత్తం 3 బ్యాగులు (75 కేజీలు) ముగ్గురికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేసే సాయం ఎంత అనేది



ముఖ్యం కాదు, ఉన్నదంట్లో చేయడం ముఖ్యం అని, మనం చేసే సాయం చిన్నది ఆయన – ఆపదలో ఉన్నవారికి పెద్ద సాయం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ టైలర్స్, రవి కుమార్, పాంచజన్య శ్రీను, యం యం దినేష్, కొప్పుల రాజా, గోపి గ్రాఫిక్స్ గోపి, చారి స్టిక్కరింగ్ రవి, వినయ్ కుమార్, సాయి, జీవన్, పవన్, శశి, ప్రకాశ్, గగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే... ఆసుపత్రికే...

- ప్రధాన రహదారి పై భారీ గుంతలు
- వాహనదారుల ఇక్కట్లు

చర్ల , సెప్టెంబర్ 07:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో రోజురోజుకీ ప్రధాన రహదారులు ధ్వంసమై భారీ గుంతలతో మండల వాసులకు వాహనదారుల గుండెల్లో భయాన్ని రేకెత్తిస్తున్నాయి. ఒకపక్క అధికలోడులతో ఇసుక లారీలు నిత్యం రవాణా సాగించటం వలన రోడ్లు దెబ్బతింటున్నాయి . వర్షాకాలంలో పెద్ద పెద్ద గోతులతో ప్రధాన రహదారి పై నీరు నిండి ఉండటం వలన వాహనదారులు మండల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు తమ గోడు వెళ్ళబుచ్చుకున్న ప్రధాన రహదారి పై మరమ్మతులు చేపట్టటం లేదని భారీ గుంతలతో ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయని మండల ప్రజలు అంటున్నారు .నిత్యం కొన్ని వందల ఇసుక ర్యాంపు లారీలు అధిక లోడులతో వెళుతూ ఉండటం మరొక పక్క వర్షాకాలంలో నీటితో రోడ్లు దెబ్బ తినడంతో మండల వ్యాప్తంగా రహదారులు గుంతలమయంతో ఉండటంతో ఇక్కట్లు తెచ్చిపెడుతున్నాయని అంటున్నారు. రహదారులపై భారీ గుంతలు ఏర్పడడంతో లారీలు, ఆటోలు ,మిగతా వాహనాలు కూడా ఆ గుంటలో ఇరుక్కుపోయి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి అనిఅంటున్నారు .
మండలంలోని ప్రధాన రహదారులే ఈ రకంగా ఉంటే గ్రామాలలోని రహదారుల పరిస్థితి వర్ణనాతీతం అని కొన్ని రోజుల క్రితం సరైన రహదారి సదుపాయం లేక సత్యనారాయణపురం పరిధిలోని వీరపురంలో నిండు గర్భిణీని బురదతో నిండిన రహదారిపై వైద్యం నిమిత్తం కావిడితో ఆ గర్భిణీ ని మోసుకొచ్చిన ఘటన మన కళ్ళ ముందే కనిపిస్తూ ఉన్నాయని మండల ప్రజలు వాపోతున్నారు . చర్ల, గుంపెనగుడెం, గొంపల్లి, కొత్తపల్లి, కొత్తూరు, వీరాపురం, ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలోని అనేక గ్రామాలలో రహదారుల పరిస్థితి రోజురోజుకీ అధ్వానంగా మారుతున్నాయని అధికారులు రహదారుల మరమ్మత్తుకై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు . అభివృద్ధి చేస్తామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ కూడా మండలంలోని రహదారులపై దృష్టి పెట్టకపోవడం అధికారులకు విన్నవించుకున్నప్పుడు నిధులు కొరతతో రహదారుల మరమ్మతులు చేయలేకపోతున్నామని చెప్పడంతో మండల వాసులకు ఏమి చేయాలో తెలియని పరిస్థితి నెలకొన్నది. రాత్రి వేళల్లో వాహనదారులు అత్యవసర పరిస్థితుల నిమిత్తం ఈ రహదారులపై ప్రయాణం ఆదమరిస్తే.. ఆసుపత్రికే.. అన్న చందంగా ఎక్కడ గుంత ఉన్నదో ఎక్కడ చదునైన రోడ్డు ఉన్నదో తెలుసుకోలేని పరిస్థితి అని అంబులెన్స్ వాహనం కూడా వేగంగా వెళ్లలేని పరిస్థితిలో ప్రధాన రహదారులు అధ్వానంగా మారుతున్నాయని మండల ప్రజలు అంటున్నారు . రాష్ట్ర ప్రభుత్వం రహదారుల మరమ్మత్తులకై అధికారులకి నిధులు కేటాయించకపోవడం ఏమిటి అని మీరు నిధులు కేటాయించేదాకా రహదారుల మరమ్మత్తులు అయ్యేదాకా మాకు ఇంకా ఎన్ని ప్రమాదాలు జరగాలని చర్ల వాసులు ప్రశ్నిస్తున్నారు. కనీసం మొత్తం రహదారి నిర్మాణం కాకపోయినా తాత్కాలికంగా రహదారుల మరమ్మత్తుకై గుంతలు పూడ్చే కార్యక్రమం కూడా చేపట్టటం లేదని అటు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ గాని పంచాయతీ వారు గానీ నిధులు లేవని రహదారుల మరమ్మతులు చేయకపోవడంతో నిత్యం మండలంలో ఏదో ఒక చోట ప్రమాదానికి మండలవాసులు గురవుతున్నారని అంటున్నారు. ప్రతినిత్యం అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో భాగంగా చర్ల మండలానికి వచ్చే భద్రాచలం



నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు మండల రహదారుల పరిస్థితిని అర్థం చేసుకొని త్వరితగతిన అభివృద్ధి చేయాలని అంటున్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని భద్రాచలం, వెంకటాపురం ప్రధాన రహదారి అలాగే చర్ల మండలంలో రహదారుల సదుపాయం లేని గ్రామాలలో మరమ్మతులు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ప్రమాదాలు జరగకుండా చూడాలని చర్ల ప్రజలు కోరుతున్నారు.

## రాయిగూడెం లో బిఆర్ఎస్ గల్లంతు..

పాలేరు,సెప్టెంబర్.7 ( ప్రజా జ్యోతి):

నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది.పది రోజుల వ్యవధిలో వరుసగా మూడోసారి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెసులోకి చేరికలు జరగటంతో,గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభావం గల్లంతయింది.ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో,మాజీ ఎంపీపీ కోరుకుంట్ల నాగేశ్వరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి,కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బిఆర్ఎస్ కి పార్టీకి పెద్ద దెబ్బ,తగిలిందని నేతలు వ్యక్తించారు.అభివృద్ధి సంక్షేమమే,ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షుతులవుటానికి




ప్రధాన కారణమని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గౌరవ ప్రాధాన్యత, కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కొడాలి గోవిందరావు,కోసూరి పానకాలు,కుక్కల హనుమంతురావు,ఎన్నికె జానకి రామయ్య,కోసూరి రాజబాబు,లక్క రాముడు, వెన్న బోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్,యడవల్లి సైదులు,వెన్న బోయిన ప్రసాద్,కోసూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవం గా సాగిన శివసాయినగర్ గణేష్ శోభయాత్ర

### కన్నులపండుగ గా సాగిన లడ్డు వేలంపాట రూ..27వేలు

సత్తుపల్లి సెప్టెంబర్07(ప్రజా జ్యోతి)

సత్తుపల్లి పట్టణం కాకర్లపల్లి రోడ్ నందు గల శివసాయినగర్ లో కొలువై ఉన్న గణేష్ శోభాయాత్ర శివసాయినగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా



జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నా,పెద్దా అందరూ పాల్గొని నృత్యాలతో అలరిస్తూ, మిఠాయిలు మరియు ప్రసాదములు పంపిణీ చేస్తూ, నవరాత్రులు కొలువైన గణనాథుడు ప్రతి ఇంటికి వెళ్ళి దర్శనమివ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఎంతో భక్తి శ్రద్ధలతో,గణనాథుని యొక్క ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు,దాతలు, యువకులు, భక్తులు, శివసాయినగర్ ప్రజలంతా పాల్గొన్నారు. నవరాత్రులు గణేష్ చేతిలో కొలువైన లడ్డూలను వేలంపాట ద్వారా శివసాయినగర్ ప్రజలు అందుకున్నారు. 11 కిలోల లడ్డు ప్రసాదాన్ని శివసాయినగర్ కాలనీకి చెందిన మట్టెల వరలక్ష్మి స్వామి వారికి వితరణగా అందించారు. ఈ లడ్డు ప్రసాదమును శివసాయినగర్ కాలనీకి చెందిన మరీదు రాము, గోపి, సందీప్ లు కలసి రూ..27 వేల రూపాయలకు వేలంలో పాడి గెలుచుకున్నారు,అలాగే 3 కిలోల లడ్డు ప్రసాదమును బన్నీ కుటుంబము గణపతికి అందించగా దానిని దారా లక్ష్మణ్ ( కాపాలి సెల్ పాయింట్ )రూ..9500 రూపాయలకు పాడి గెలుచుకున్నారు, దానితోపాటు హుండీ వేలం కూడా కాపాలి లక్షణ్ 8500 కు గెలుచుకున్నారు. 2 కిలోల లడ్డు ప్రసాదంను కోటగిరి సాయిపవన్ కుటుంబము అందించగా రూ.. 9500 కు శివసాయినగర్ కాలనీకి చెందిన తాండ్ర ప్రవీణ్,సింధు దంపతులు గెలుచుకున్నారు. అలాగే ఒక కిలో లడ్డు ప్రసాదమును తాండ్ర సింధు కుటుంబము నుండి అందించగా దానిని బిందు కుటుంబము రూ..6600 కు పాడి గెలుచుకున్నారు.వేలం పాట అనంతరం గణేశుని శోభాయాత్ర శివసాయినగర్ కాలనీ అంతా నృత్యాలతో పాటలతో ఆనందంగా సాగింది.ఈ కార్యక్రమంలో శివ సాయి నగర్ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం తామర చెరువు వద్ద విఘ్నేశుడు గంగమ్మ ఒడికి చేరడంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

## ఎమ్మార్వో కార్యాలయంలో సిబ్బంది కొరత, కలెక్టర్ సార్ జర పట్టించుకోరా?

**-ప్రజలు సర్టిఫికెట్ల కోసం పడికాపులు కాస్తున్నారు.**
**-సిబ్బంది కొరతతో సతమతమవుతున్న అధికారులు.**
**-సిబ్బంది కొరతతో ప్రజలు వేదనలు.**
**-వారాలు తరబడి సర్టిఫికెట్ల కోసం ప్రజలు ఎదురుచూపులు.**

పినపాక, సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి):
పినపాక మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరత తీవ్రమైన సమస్యగా మారింది. సర్టిఫికెట్ల కోసం వచ్చే ప్రజలకు తక్షణ సేవలు అందక, వారాల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోంది.
మండలంలో ఎమ్మార్వో కార్యాలయంనికి జనన, మరణ, ఆదాయ, కుల, నివాస తదితర సర్టిఫికెట్లకోసం ప్రతిరోజూ వందల సంఖ్యలో జనాలు వస్తుంటారు. విద్యార్థులకు విద్యా రాయితీలు, ఉద్యోగార్థులకు ఉద్యోగ అవకాశాలు, సామాన్యులకు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి ఇవి తప్పనిసరి. కానీ ఎమ్మార్వో కార్యాలయంలో తగినంత సిబ్బంది లేకపోవడంతో దరఖాస్తులు సమయానికి అందకపోవడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
సిబ్బంది లేక పనులు నిలిచిపోవడమే ప్రస్తుతం ఉన్న కొద్దిమంది సిబ్బందే అన్ని పనులను నిర్వర్తించాల్సి ఉండడంతో ఫైళ్ళ పేరుకుపోతున్నాయి. ఒక సర్టిఫికెట్ జారీ కావడానికి కూడా పదిరోజులు నుంచి నెలరోజుల వరకు ఆలస్యం అవుతోంది. తాత్కాలిక సిబ్బంది ఆధారంగా పనులు నెట్టుకురావడం వల్ల పారదర్శకత లోపించడమే కాక, క్రమబద్ధత దెబ్బతింటోంది.
విద్యార్థులు, నిరుద్యోగులు అత్యధికంగా ఇబ్బందులకు గురవుతున్నారు.
ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందాలన్నా, రుణాలు పొందాలన్నా, స్కాలర్షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలన్నా ఆదాయ, కుల సర్టిఫికెట్లు తప్పనిసరి. కానీ సమయానికి అవి లభించక విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు





పడుతున్నారు. "మా భవిష్యత్తు పణంగా పెడుతూ ఒక చిన్న సర్టిఫికెట్ కోసం ఇన్ని రోజులు తిరగడం బాధాకరం" అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ప్రజల డిమాండ్
ప్రజలు మండల కార్యాలయంలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అత్యవసర సర్టిఫికెట్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తగ్గుతాయని అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా ఆన్‌లైన్ వ్యవస్థను బలోపేతం చేస్తే సమస్యలు కొంతవరకు తగ్గవచ్చని సూచిస్తున్నారు.
అధికారులు స్పందించాలంటూ పిలుపు
పినపాక ప్రజలు ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "ప్రజల అవసరాలకు స్పందించడం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమై ఉండాలి. ఖాళీ పోస్టులను భర్తీ చేసి, సిబ్బంది సంఖ్యను పెంచితే మాత్రమే సమస్య పరిష్కారం అవుతుంది" అని మండల ప్రజలు చెబుతున్నారు.
మొత్తంగా, పినపాక ఎమ్మార్వో కార్యాలయంలో సిబ్బంది కొరత సమస్య పరిష్కరించకపోతే, ప్రజల ఆవేదన మరింత ముదరే అవకాశం ఉంది.
మండల రెవెన్యూ అధికారి గొంది గోపాలకృష్ణ వివరణ
పినపాక మండలం పెద్దది కావడంతో దరఖాస్తుల ఎక్కువగా వస్తుంటాయి కావలసినంత సిబ్బంది లేకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రస్తుతానికి ఉన్న సిబ్బందితోనే సతమతమవుతూ పనిచేస్తున్నాము. ఆర్ ఐ ప్రస్తుతం ఒక్కరే ఉన్నారు ఇంకొకరు ఆర్ఐ గా వస్తే కొద్దిగా ఉపశమనం దొరుకుతుంది

## మావోయిస్టుల డంప్ స్వాధీనం

చర్ల, సెప్టెంబర్ 07:(ప్రజా జ్యోతి ):
తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలోని ఉసూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని ఎఫ్ ఓ బి గుంజెపర్తి ప్రాంతంలోని అడవిలో భద్రతా దళాలు నిర్వహించిన ఉమ్మడి ఆపరేషన్‌లో, ఆయుధాలు పేలుడు తయారీ పరికరాలు, ఇతర సామగ్రిని మావోయిస్టులు అడవులలో దాచిపెట్టిన వాటిని భారీ మొత్తంలో పేలుడు పదార్థాల డంప్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. కోబ్రా 205, సి ఆర్ పీ ఎఫ్ 196 యంగ్ ప్లాటూన్



బస్తారియా, సి ఆర్ పీ ఎఫ్ 229 స్వాధీనం చేసుకున్న మావోయిస్టు డంప్ వివరాలు లాత్ మెషిన్, ఎలక్ట్రిక్ జనరేటర్, వాటర్ పంప్, ఎలక్ట్రిక్ కట్టర్ హైడ్రాలిక్ సిలిండర్లు, జేక్స్, స్ప్రూలర్, మోటార్ భాగాలు వంటి భారీ పరికరాలు పారిశ్రామిక వినియోగ వస్తువులు వైర్, టూల్ బాక్స్, డ్రిల్ బిట్స్, కంటైనర్, స్టీల్ ప్లేట్లు పేలుడు నిర్మాణ సామగ్రి మందులు స్వాధీనం చేసుకున్న అన్ని పరికరాలు సామగ్రిని భద్రతా ప్రమాణాల ప్రకారం ధ్వంసం చేశారు తద్వారా మావోయిస్టుల పెద్ద కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశారు. ఈ చర్య మావోయిస్టు నెట్‌వర్క్‌ను బలహీనపరిచే దిశగా ఒక ముఖ్యమైన విజయం అని పోలీస్ అధికారులు భావిస్తున్నారు .

## త్రివేణి లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక త్రివేణి ప్రైమరీ విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ ను స్కూల్ కి పిలిపించి వారి విశిష్టతను మరియు ఉమ్మడి కుటుంబం గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేస్తూ పిల్లల ముందు వారి గ్రాండ్ పేరెంట్స్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ తాతలు,అమ్మమ్మలు,నానమ్మలకు,పిల్లలకు ఉండే సంబంధాలు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారి మధ్య ఉండే అనుబంధం




ముచ్చట గొలుపుతుంది.మనవళ్లు,మనవరాళ్లను వారు చూసుకునే విధానం ముచ్చటేస్తుంది. అల్లరి చేస్తే చాలా ఆనందపడతారు.కబుర్లు చెబుతారు. పిల్లలు చెప్పేది మొత్తం వింటారు.చిన్న గాయమైనా, తనకు తగిలినంత బాధ పడిపోతుంటారు.పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లో గ్రాండ్ పేరెంట్స్ తప్పక ఉండాలని తెలియజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ అలాగే పిల్లల మధ్య ఎమోషనల్ బంధం ఉంటుందని చాలా అధ్యయనాలు వెల్లడించాయిని చెప్పారు. ఇది పిల్లలు అన్ని రకాలుగా ఎదగడానికి ఉపకరిస్తుందని తేల్చాయని వారి మధ్య ఉండే బాండింగ్ వల్ల ఇద్దరికీ ఎంతో ప్రయోజనం ఉంటుందని,చిన్న పిల్లలతో కబుర్లు చెప్పుకుంటూ, ఆడుకునే వృద్ధుల్లో వృద్ధాప్యం వల్ల వచ్చే కొన్ని సమస్యలు ఆలస్యంగా కనిపిస్తాయని పిల్లలు కొత్త విషయాలను నేర్చుకునేందుకు వృద్ధులు ఎంతో సాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించండి డాక్టర్ మట్టా

సత్తుపల్లి సెప్టెంబర్07(ప్రజా జ్యోతి)

వేంసూర్ మండలం కల్లూరు గూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం పరిశీలించారు. ఫ్యాక్టరీ నిర్మాణ కాంట్రాక్టర్, సంబంధిత అధికారులను పిలిపించి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని, పరిసర ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశం కల్పించాలని వారికి



సూచనలు,సలహాలు ఇచ్చారు. త్వరగా పూర్తి అయితే ఎంతోమందికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉపాధి అవకాశాలు జరుగుతాయని, ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వలన చుట్టుపక్కల వారికి అనేక విధాలుగా ఆర్థికంగా బలపడే అవకాశం ఉందని అన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇమ్మినేని ప్రసాదరావు, వెంకటేశ్వరరావు, మండల నాయకులు,కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

## నాయుడు సత్యనారాయణ మృతికి కూసంపూడి మహేష్ నివాళి

సత్తుపల్లి సెప్టెంబర్07( ప్రజా జ్యోతి)
మదర్ తెరిసా విద్యాసంస్థల అధినేత,కమ్మ సంఘం నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు వారి తండ్రి నాయుడు సత్యనారాయణ అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందినారు. ఆయన మరణ వార్త



తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్ ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో షేక్ చాంద్ పాషా,అద్దంకి అనిల్,యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, తదితరులున్నారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

పాల్వంచ(రూరల్),సెప్టెంబర్ 07, ప్రజా జ్యోతి:
ప్రజాపితా బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం పాల్వంచ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఉపాధ్యాయ దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మకుమారి శ్రీలత మాట్లాడుతూ %-% "గురువు కేవలం పాఠాలు చెప్పేవారు మాత్రమే కాకుండా, విద్యార్థులకు జీవన మార్గాన్ని చూపించే దీపస్తంభాలు.బాల్యం నుండి ప్రతి ఒక్కరూ గురువుల వద్ద నుండే అన్ని విద్యలను అభ్యసిస్తారు.ఇంజనీర్,డాక్టర్, లాయర్,సైంటిస్ట్ ఇలా ప్రతి వృత్తిని తయారు చేయగల శక్తి గురువులోనే ఉంది.అందువల్ల గురువు విశిష్టత అత్యంత ఉన్నతమైనది" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమానికి స్థానిక ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపల్స్, కరెస్పాండెంట్స్,టీచర్స్‌ను ఆహ్వానించారు.మొత్తం 18 పాఠశాలల నుండి ప్రిన్సిపల్స్‌తో పాటు అనేకమంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
కార్యక్రమంలో సుమారు 70 మందిని బ్రహ్మకుమారి శ్రీలత శాలువాలతో సత్కరించి ఈశ్వరీయ కానుకలను అందజేశారు.



## శాపంగా ట్రంప్ కొత్త నిబంధనలు

**ఎఫ్1 విద్యార్థి వీసాలలో మార్పులు**
**మరింత కఠినతరం చేసిన అమెరికా**
**భారతీయ విద్యార్థులకు మరిన్ని ఇబ్బందులు తప్పవా?**

అమెరికాలో చదువుతున్న, అక్కడికి వెళ్లాలనుకుంటున్న భారతీయ విద్యార్థులకు ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉంది. ఎఫ్1 విద్యార్థి వీసాల నిబంధనలలో యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ మార్పులను ప్రతిపాదించడమే దీనికి కారణం. ఇతర దేశాల విద్యార్థుల వీసా దుర్వినియోగాన్ని నియంత్రించడానికి డోనల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొత్త నిబంధనలను ప్రతిపాదించిందని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ తెలిపింది. సాధారణంగా, చదువుకోవడానికి అమెరికా వెళ్లే విద్యార్థులకు ఎఫ్1 వీసా ఇస్తుంటారు. అంతేకాకుండా ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ ద్వారా వెళ్లే విద్యార్థులకు జే1 వీసా ఇస్తారు. ఇప్పటివరకు, ఈ విద్యార్థి వీసాల కోసం 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్' అనే పద్ధతి ఉండేది. అంటే, ఒక విద్యార్థి అమెరికాలో కోర్సును అభ్యసిస్తున్నంత కాలం, వారి స్టేటస్ 'స్టూడెంట్' గా ఉంటుంది. వారు అన్ని వీసా నియమాలను పాటిస్తే అమెరికాలోనే ఉండగలరు. ఈ 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్' వ్యవస్థను తొలగించాలనే ప్రతిపాదన ఇప్పుడు తీసుకొచ్చారు. విద్యార్థి వీసాల వ్యవధిని 4 సంవత్సరాలకు పరిమితం చేయాలని ప్రతిపాదించారు. దీని తర్వాత కూడా, విద్యార్థి అమెరికాలో ఉండాలనుకుంటే, ఆ వ్యక్తి 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్' పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకోవాలి. లేకపోతే, ఈ విద్యార్థులు యునైటెడ్ స్టేట్స్ వదిలి వెళ్లి, మళ్లీ వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలి. అంటే బ్యాచిలర్ డిగ్రీని అభ్యసించి, ఆపై మాస్టర్స్ లేదా పీహెచ్‌డీ చేయాలనుకునే వారు తమ కోర్సులకు ముందే కొత్త వీసా ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. అమెరికాలో చదువుతున్న విద్యార్థులకు మరో ముఖ్యమైన మార్పు ఏమిటంటే, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇకపై ఒక విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన వెంటనే మరొక విశ్వవిద్యాలయానికి బదిలీ కాలేరు. ఎఫ్-1 వీసాలపై ఉన్న విద్యార్థులు తమ మొదటి సంవత్సరం పూర్తి చేసిన తర్వాత మాత్రమే మరొక విశ్వవిద్యాలయానికి బదిలీ కాగలరు. గ్రాడ్యుయేట్ విద్యార్థులు అమెరికాలోకి ప్రవేశించిన తర్వాత వారి ప్రోగ్రామ్ లేదా విశ్వవిద్యాలయాన్ని వెంటనే మార్చుకోలేరు. వీసా జారీ చేసేటప్పుడు వారు వారి ఐ-20 ఫారమ్‌లో సూచించిన ప్రదేశానికి వెళ్లాలి. అంతేకాకుండా, ఒకే స్థాయి బహుళ డిగ్రీలను పొందడం ఇకపై సులభం కాదు. అంటే, అమెరికాను విడిచిపెట్టి కొత్త వీసా కోసం దరఖాస్తు చేసుకోకుండా, ఒక సబ్జెక్టులో మాస్టర్స్ ప్రోగ్రామ్‌ను, తర్వాత మరొకదానిలో మాస్టర్స్ ప్రోగ్రామ్‌ను ఒకదాని తర్వాత ఒకటి చేయడం సాధ్యం కాదు. అంతేకాదు, ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఓపీటీ) తర్వాత విద్యార్థులు తీసుకునే కాల వ్యవధినీ తగ్గించారు. గతంలో ఓపీటీ పూర్తి చేసిన తర్వాత కూడా విద్యార్థులు అమెరికాలో 60 రోజులు ఉండడానికి అనుమతి ఉండేది. ఇప్పుడు ఆ వ్యవధిని 30 రోజులకు తగ్గించాలని ప్రతిపాదించారు. కాబట్టి, లాంగ్వేజ్ స్టడీస్ కోర్సులకు మీరు 24 నెలలు మాత్రమే అనుమతులు పొందుతారు. ఓపెన్ డోర్స్ డేటా ప్రకారం, ప్రస్తుతం అమెరికాలో 11 లక్షలకు పైగా అంతర్జాతీయ విద్యార్థులు ఉన్నారు. వారిలో 3,30,000 మందికి పైగా భారతీయులే. ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించిన మార్పులను ఆమోదించి, అమలు చేసే వరకు ఎలాంటి సమస్యా ఉండదు. అయితే, నియమాలు అమలైన తర్వాత, వారి వీసా వ్యవధి పరిమితం కావొచ్చు. ఇక, విశ్వవిద్యాలయాలను మార్చుకోలేకపోవడం అనే నిబంధన, ఈ ఆగస్ట్ నెలలో అడ్మిషన్(ఫాల్ అడ్మిషన్) తీసుకునే విద్యార్థులకూ వర్తించే అవకాశం ఉంది. అమెరికాలో మాస్టర్స్ పూర్తి చేసిన తర్వాత ఉద్యోగం లేదా హెచ్-1బీ వీసా పొందని చాలామంది విద్యార్థులు 'సెకండ్ మాస్టర్స్' చేస్తారు. అంటే, వారు రెండో మాస్టర్స్ కోర్సు పూర్తి చేస్తూ అమెరికాలోనే ఉండేవారు. ఆ ఆప్షన్ ఇప్పుడు తొలగిస్తున్నారు. అంతేకాకుండా, మొదట 5-6 సంవత్సరాలు పట్టే పీహెచ్డీ వంటి ప్రోగ్రామ్‌ల కోసం, ఎఫ్-1 వీసాలపై ఉన్న విద్యార్థులు ఇప్పుడు 4 సంవత్సరాల తర్వాత మళ్లీ వీసా ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉంటుంది. అంటే, వీసా రుసుము చెల్లించడం, బయోమెట్రిక్స్ తీసుకోవడం, ఆర్థిక సహాయాన్ని చూపించే పత్రాలను సమర్పించడం వంటి అన్ని ప్రక్రియలు ఉంటాయి. ఈ మార్పులు మొదట 2020లో ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే ప్రతిపాదించారు. కానీ, బైడెన్ ప్రభుత్వం 2021లో ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. ఇప్పుడు ట్రంప్ ప్రభుత్వం మళ్లీ తీసుకొస్తోంది.

## మోదీ మన దేశానికి శత్రువు

ట్రంప్- మోదీ మళ్లీ స్నేహితులను కావొచ్చు
కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

భారత ప్రధాని నరేంద్ర మోదీ మన దేశానికి శత్రువంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. అమెరికా సుంకాల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్- మోదీ మళ్లీ స్నేహితులను కావొచ్చని వ్యాఖ్యానించారు. మోదీ, ట్రంప్ పరస్పరం ఓట్లు కోరినందున ఒకరికొకరు మంచిగా ఉండవచ్చని అన్నారు. ఈ మేరకు కర్ణాటకలోని కలబురిగిలో పలు వ్యాఖ్యలు చేశారు. మోదీ-ట్రంప్ పొత్తు భారతదేశం ఖర్చుతో వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. "మీరు(మోదీ) మీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోండి. కానీ దేశ ప్రజలను రక్షించండి. ఎందుకంటే దేశం ముందు. మీ స్నేహం ద్వితీయం" అని ఆయన నొక్కి చెప్పారు. భారతదేశం దశాబ్దాలుగా తటస్థత, అలీన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోందని, అది ఆ మార్గంలోనే కొనసాగాలని ప్రధానమంత్రిని ఖర్గే కోరారు. సవరించిన జీఎస్టీ రేట్లపై, పేదలకు ప్రయోజనం చేకూర్చే ఏ చర్యనైనా కాంగ్రెస్ స్వాగతిస్తుందని ఖర్గే అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం సంవత్సరాలుగా ప్రజలను హింసిస్తోందని ఆరోపించారు. "మేం ఆ అంశాన్ని ఎనిమిదేళ్ల క్రితం లేవనెత్తాం. రెండు శ్లాబులు ఉంటే అది పేద ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని మేం చెప్పాం. కానీ వారు నాలుగు నుంచి ఐదు శ్లాబులను ప్రవేశపెట్టి ప్రజలను దోచుకున్నారు. ఎన్నికలు సమీపించిన తర్వాత కొన్ని ఇబ్బందులను ఎదుర్కొని జీఎస్టీ శ్లాబులను సవరించారు" అని ఆయన పేర్కొన్నారు. చైనా చొరబాటు సమయంలో ఎవరూ భారత భూభాగంలోకి ప్రవేశించలేదని మోదీ గతంలో చేసిన వాదనను కూడా ఖర్గే ప్రస్తావించారు. ఇప్పుడు మోదీ స్వయంగా చైనాలోకి ప్రవేశించారని ఎద్దేవా చేశారు. జాతీయ ప్రయోజన సమస్యలపై ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్నప్పటికీ, మోదీ మద్దతును దుర్వినియోగం చేయడానికి అది అనుమతించదని తేల్చిచెప్పారు కాంగ్రెస్ అధ్యక్షుడు. "దేశం విషయానికి వస్తే మేం ఒక్కటే. అందులో ఎటువంటి సందేహం లేదు. కానీ మేం మీకు మద్దతు ఇస్తున్నందున, మీరు ఏదైనా ఏకపక్షంగా చేయాలని దాని అర్థం కాదు. మేం దీన్ని నమ్మం" అని ఆయన అన్నారు. ట్రంప్‌తో బహిరంగంగా పొత్తు పెట్టుకోవడం ద్వారా భారత్ అంతర్జాతీయ ఖ్యాతిని మోజీ దెబ్బతీశారని ఖర్గే ఆరోపించారు. "'ట్రంప్ నా స్నేహితుడు', 'ఫిర్ ఏక్ బార్ ట్రంప్' (ట్రంప్, మరోసారి) అని చెప్పడం ద్వారా ఆయన భారత్ స్థానాన్ని పాడు చేశారు" అని ఆరోపించారు.

# సక్సెస్ చేద్దాం

మొదటిపేజీ తరువాయి..

విద్యా ఉపాధిలో 42 శాతం, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వాలని నిర్ణయించింది. అసెంబ్లీలో బీసీ




బిల్లును ఆమోదం పంపి గవర్నర్ కి పంపించారు. కేంద్ర ప్రభుత్వం అడ్డంకుల వల్లనే బీసీ బిల్లు ఆమోదం చేయకుండా ఆపుతున్నారని అన్నారు. కేంద్ర మంత్రులైన బండి సంజయ్, కిషన్ రెడ్డిలు బిజెపి ప్రభుత్వం పై ఎందుకు ఒత్తిడి తీసుకురాక పోతున్నారు. బండి సంజయ్ పుట్టుకతోనే బీసీ బిడ్డ నేను స్వాగతిస్తాను, కానీ బీసీ బిల్లుకు ఎందుకు సపోర్ట్ చేయడం లేదు, బీసీ లేమా అని చెప్పుకునే ఎంపీ అరవింద్, ఈటల రాజేందర్ ఎక్కడ ఉన్నారు. బిజెపి ప్రభుత్వం దేవుని పేరు మీద ఓట్లు అడుగుతుంది, మేము కూడా హిందువులమే కానీ దేవుని పేరు మీద ఓట్లు అడిగే వ్యక్తిత్వం కాదు, సెక్యూరిటీ లేకుండా ఎక్కడికైనా వస్తా నీవు సిద్ధమని బండి సంజయ్ . బీసీ బిల్లు ఆమోదిస్తే కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని అందుకే బీసీ బిల్లు ఆమోదించకపోతున్నారు, బిసి బిల్లు ఆమోదించకుండా ఎన్ని రోజులు ఆపుతారు. మా అయితే మూడు సంవత్సరాలు ఆపుతారు మూడు సంవత్సరాల తర్వాత కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. అప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మొగ్గు చూపుతుంది. బీసీ బిల్లు అమలు చేసేంతవరకు ఎన్నికలకు వెళ్లేది లేదని సీఎం రేవంత్ రెడ్డి తో నేనే తెలిపాను. కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ, కాంగ్రెస్ పార్టీలో విభిన్న మతాలకు చెందిన నాయకులు ఉంటారు. అందరం కలసే

కాంగ్రెస్ పార్టీ బీసీ బిల్లు పై బిజెపి ప్రభుత్వం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కవిత రాజీనామా పై పిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ కవిత మా నిజామాబాద్ కోడలు, కాళేశ్వరంపై అవినీతి జరిగిందని కెసిఆర్ కూతురు అయిన కవిత ఈ రోజైనా బయటకు వచ్చి నిజాలు చెప్పింది. కాళేశ్వరం ప్రాజెక్టు పై అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఆనాడే చెప్పింది అని అన్నారు. కవితా రాజీనామా పై కెసిఆర్ ఆడుతున్న సరికొత్త డ్రామా అని అనిపిస్తుంది. అని అన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....! లక్ష మందితో భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలి లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి సభ ద్వారా బిజెపి పై పోరాటం చేస్తామని, ఆనాడు రాష్ట్ర అధ్యక్షులుగా కామారెడ్డి నియోజకవర్గం నుండి పోటీచేసిన రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ సభ కామారెడ్డి లోని ఏర్పాటు చేశారు, ఇప్పుడు అదే కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలుకై బిజెపి పార్టీపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు, అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించి గవర్నర్ కి పంపించడం జరిగిందని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ...! బహిరంగ సభను విజయవంతం చేయాలి కామారెడ్డి లో ఈనెల 15వ తేదీన బీసీ బిల్లు అమలుకై బహిరంగ సభ ఏర్పాటు చేసి బిజెపి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి నిర్ణయం తీసుకున్నాము. ఈ సభ విజయవంతం చేయడానికి ప్రతి

ఒక్క కార్యకర్త కృషిచేసి బిజెపి ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదించినందుకు ఈ సభ సంకేతం గా ఉండాలని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...! బీసీ బిల్లు అమలు చేసేంతవరకు బీజేపీపై పోరాటం చేస్తాం బీసీ డిక్లరేషన్ చైర్మన్గా నన్ను నియమించిన రేవంత్ రెడ్డి. ఒక బీసీ బిడ్డగా బీసీలకు న్యాయం చేయాలని శుద్ధ చేత్తో అసెంబ్లీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఉద్దేశంతో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి గవర్నర్ కి పంపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం బిసి బిల్లు చట్టబద్ధత చేయకుండా బీసీలు సరిగా లేదు అని అంటుంది. బీసీ బిల్లు ఆమోదించే వరకు బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ...! బీసీలు 56 శాతం తెలంగాణలో బీసీలు 56% ఉన్నారు, వారికి న్యాయం చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో కామారెడ్డి నుండి పోటీ చేసి, బీసీ డిక్లరేషన్ సభ ఏర్పాటు చేశారు, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు న్యాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లుకు ఆర్డినెన్స్ తీసుకువచ్చింది, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుందో అర్థం కావడం లేదు. ఏ గడ్డ అయితే బీసీ డిక్లరేషన్ ఇచ్చాము అదే గడ్డ నుండి బీసీ డిక్లరేషన్ ఆర్డినెన్స్ కు ఆమోదింప చేయడానికి పోరాటం చేస్తున్నాం. మంత్రి వాకటి శ్రీహరి మాట్లాడుతూ..! బీసీల

ప్రభావంతో బిజెపి పార్టీ కొట్టుకుపోతుంది దేశ చరిత్రలో ఏ నాయకుడు చేయని సాహసం చేస్తున్నాడు మా రాహుల్ గాంధీ, రాహుల్ గాంధీ ఆదేశం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డి బిడ్డ అయిన బీసీల కోసం తన సహకారం అందిస్తున్నారు, రానున్న ఎన్నికల్లో బీసీల ప్రభావంతో బిజెపి పార్టీ కొట్టుకపోతుంది అని అన్నారు. బీసీ బిల్లు అమలుకై బిజెపి ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే ఎన్నికల్లో కి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ భావించింది. ఇందుకోసం ఈ నెల 15వ తేదీన కామారెడ్డి లోని డిగ్రీ కళాశాల గ్రౌండ్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడానికి సిద్ధము అయింది. ఈ భారీ బహిరంగ సభకు నిజామాబాద్, మెదక్, సిరిసిల్ల నుండి భారీ సంఖ్యలో జనాన్ని వచ్చే విధంగా కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, మంత్రి సీతక్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి కొండా సురేఖ, మంత్రి వాకటి శ్రీహరి, ఎంపీ సురేష్ షెట్కర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, లక్ష్మీ కాంతారావు, మదన్ మోహన్ రావు, ఎడమ బొజ్జు, భూపతి రెడ్డి, ఎమ్మెల్సీ బలమూరు వెంకటి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, గ్రంథాలయ సంస్థ చైర్మన్, పార్టీ జనరల్ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా కప్ విజేతగా భారత్

మొదటిపేజీ తరువాయి..

సాధించింది. భారత జట్టు నాలుగో సారి ఆసియా కప్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకోవడం విశేషం. ఈ టోర్నమెంట్‌లో ఇరు జట్లు అజేయంగా ఫైనల్‌కు చేరుకోగా.. ఫైనల్ మ్యాచ్‌లో యువ, అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో కూడిన భారత జట్టు ముందు 5 సార్లు




ఆసియా ఛాంపియన్ అయిన దక్షిణ కొరియా ఓటమిపాలైంది. టీమిండియా ఇంతకు ముందు 2003, 2007, 2017లో విజేతగా నిలిచింది. భారత్ 8 ఏళ్ల విరామం తర్వాత మళ్లీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. హర్మన్‌ప్రీత్ సింగ్ మొదటి నిమిషంలోనే సుఖ్‌జీత్‌కు ఒక పాస్ ఇచ్చాడు. దక్షిణ కొరియా జట్టు తమ డిఫెన్స్‌ను సర్దుకునేలోపే భారత్ గోల్ సాధించింది. ఆ తర్వాత 7వ నిమిషంలో మన్‌దీప్ సింగ్ ముందు దక్షిణ కొరియా ఆటగాడు ప్రమాదకరంగా హాకీ స్టిక్‌ని తిప్పడంతో భారత్‌కు పెనాల్టీ స్ట్రోక్ లభించింది. అయితే జుగ్‌రాజ్ సింగ్ గోల్ చేయడంలో విఫలమయ్యాడు. భారత్ ఆధిక్యం 1-0 గానే ఉంది. ఈ ఫైనల్ మ్యాచ్ లో భారత ఆధిపత్యం కొనసాగింది. 28, 45వ నిమిషాల్లో దిల్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్ సాధించాడు. చివరకు 50 నిమిషంలో అమిత్ రోహిదాస్ చివరి గోల్ కొట్టి భారత్ కు గెలుపుతీరాలకు చేర్చాడు. ఈ మ్యాచ్ లో దక్షిణ కొరియా జట్టు డిఫెన్స్‌కు పరిమితమైంది. సౌత్ కొరియాకు మొదటి గోల్ 51వ నిమిషంలో లభించిన కార్నర్ ద్వారా వచ్చింది. సన్ దయాన్ బంతిని రిఫ్లెక్ట్ చేసి టీమిండియా డిఫెన్స్‌ను ఛేదించాడు. ఆ తర్వాత ఇరు జట్లు గోల్స్ చేయలేకపోయాయి. మ్యాచ్ 4-1తో భారత్‌కు అనుకూలంగా ముగిసింది. మొదటి 4 ఆసియా కప్‌ల ఫైనల్స్‌కు చేరిన భారత జట్టు తొలిసారి టైటిల్‌ను 2003లో గెలుచుకుంది. అంతకుముందు మొదటి 3 ఆసియా కప్‌ల ఫైనల్స్‌లో టీమిండియా పాకిస్తాన్ చేతిలో ఓటమి పాలైంది. అలాగే 1994లో దక్షిణ కొరియా చేతిలో ఓడిపోయింది. కొరియా 1999లో కూడా టైటిల్ గెలిచి పాకిస్తాన్‌ను ఓడించింది. 2003, 2007లో భారత్ వరుసగా 2 టైటిల్స్ గెలుచుకుంది. 2009, 2013లో కొరియా కూడా ఛాంపియన్‌గా నిలిచింది. 2017లో టీమిండియా గెలుచుకుంది. 2022లో సౌత్ కొరియా టైటిల్ సాధించింది. 2025లో టీమ్ ఇండియా నాలుగోసారి ఈ ట్రోఫీని సొంతం చేసుకుంది.

## ట్రంప్‌పై పెరిగిన వ్యతిరేకత

మొదటిపేజీ తరువాయి..

వ్యతిరేకిస్తూ శనివారం వేలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ చర్యను నిరంకుశత్వంగా అభివర్ణిస్తూ, వెంటనే నేషనల్ గార్డ్ దళాలను వెనక్కి పిలవాలని వారు డిమాండ్ చేశారు. నిరసనకారులు "ట్రంప్ తక్షణమే వెళ్లిపోవాలి", "డీసీకి స్వేచ్ఛ కల్పించాలి", "నిరంకుశత్వాన్ని ఎదిరించండి" వంటి నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. ఫెడరల్ ప్రభుత్వ జోక్యాన్ని ఖండిస్తూ, స్థానిక పరిపాలన హక్కులను గౌరవించాలని నినదించారు. ఈ ఆందోళనలతో రాజధాని వీధులు దద్దరిల్లాయి. గత నెలలో వాషింగ్టన్‌లో నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్న కారణంతో అధ్యక్షుడు ట్రంప్ ఫెడరల్ బలగాలను నగరానికి పంపారు. అంతేకాకుండా, స్థానిక మెట్రోపాలిటన్ పోలీస్ విభాగాన్ని కూడా నేరుగా ఫెడరల్ ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువచ్చారు. అయితే, ట్రంప్ చర్యలను ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఇది ఫెడరల్ ప్రభుత్వం తన హద్దులు మీరి వ్యవహరించడమేనని, స్థానిక స్వయంప్రతిపత్తిపై దాడి అని వారు విమర్శిస్తున్నారు. అధ్యక్షుడి నిర్ణయం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతోంది.

## రష్యాపై మరిన్ని ట్రంప్ ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి..

- అదనపు ఆంక్షలు, చమురు కొనుగోలు చేసే దేశాలపై రెండోసారి సుంకాలు విధించడం ద్వారా రష్యాను కట్టడి చేయాలని ట్రంప్ భావిస్తున్నారు. మరింత కఠినమైన చర్యలు, ఆంక్షలు విధించేందుకు సిద్ధంగా ఉన్నారా అని అడిగిన ప్రశ్నకు, "అవును, నేను సిద్ధంగా ఉన్నాను..." అని డొనాల్డ్ ట్రంప్ బదులిచ్చారు. అంతకుముందు, ఎన్‌బిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో బెస్సెంట్ మాట్లాడుతూ.. "ఉక్రేనియా సైన్యం ఎంతకాలం అని రష్యాను తట్టుకుంటుంది. రష్యా ఆర్థిక వ్యవస్థ ఎంతకాలం మనుగడ సాగిస్తుంది అనే దాని మధ్య పోటీ నెలకొంది. అమెరికా, యూరోపియన్ యూనియన్ రష్యా చమురును కొనుగోలు చేసే దేశాలపై మరిన్ని ఆంక్షలు, ద్వితీయ సుంకాలు విధించాలని భావిస్తుంది. తద్వారా రష్యా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలుతుంది. అది పుతిన్‌ను చర్చలకు వచ్చేలా చేస్తుంది" అని అన్నారు. రష్యా ముడి చమురును ఎక్కువగా దిగుమతి చేసుకునే దేశాలలో ఒకటి భారతదేశం. ట్రంప్ ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోడీతో సన్నిహితంగా మాట్లాడినప్పటికీ, టారిఫ్ మీద వెనక్కి తగ్గడం లేదు. వాషింగ్టన్ ఇప్పటికే మాస్కోతో ఉన్న ఇంధన సంబంధాల కారణంగా భారత్ మీద భారీ సుంకాలు విధించింది. సుంకాలు పెంచుతాం, రెండో దశ ఆంక్షలు విధిస్తే యూరోపియన్ యూనియన్ కలిసి రావాలని ట్రంప్ కోరారు. రష్యాతో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి



ఉక్రెయిన్ రాజధాని కీవ్ లో భారీ వైమానిక దాడి జరిగింది. ఉక్రెయిన్ వైమానిక దళం ప్రకారం, ఆదివారం రష్యా 810 డ్రోన్లు, మిసైళ్లను ప్రయోగించింది. అధికారులు 747 డ్రోన్లు, నాలుగు క్షిపణులను అడ్డుకున్నామని చెప్పారు. అయినప్పటికీ రష్యా దాడులు విధ్వంసానికి కారణమయ్యాయని అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. కీవ్‌లోని సెంట్రల్ కేబినెట్ ఆఫ్ మినిస్టర్స్ భవనంపై దాడి జరగడంతో దట్టమైన పొగలు వచ్చాయి అని %ూ్రా% నివేదించింది. ఫిబ్రవరి 2022 తర్వాత రాజధాని కీవ్ లోని ప్రభుత్వ భవనంపై నేరుగా దాడి చేయడం ఇదే మొదటిసారి. నలుగురు మరణించారని, 44 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ధృవీకరించారు. తాను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో దాడుల గురించి మాట్లాడానని తెలిపారు. "ఫ్రాన్స్‌తో కలిసి, మేం మా రక్షణను బలోపేతం చేసుకునేందుకు కొత్త చర్యలు తీసుకుంటున్నాం" అని జెలెన్స్కీ %ూ్రా% ద్వారా తెలిపారు. "విచక్షణారహితంగా దాడి చేస్తోంది" అని మాక్రాన్ రష్యా మీద మండిపడ్డారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ కూడా రష్యా దాడిని ఖండించారు. పుతిన్ శాంతి గురించి సీరియస్‌గా లేడు. ఇప్పుడు ఉక్రెయిన్, దాని సార్వభౌమత్వానికి మన మద్దతును కొనసాగించాలి అని స్టార్మర్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రోన్ల దాడిలో నగరంలోని నివాస భవనాలపై దాడి చేయడంతో ఒక తల్లి, ఆమె మూడు నెలల చిన్నారి మరణించారని కీవ్ అధికారులు నివేదించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967